# THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204580
UNIVERSAL LIBRARY

# GEERATHAMU.

(THIRD PART)

# VIGRAHARADHANAMU.

UNIVERSITY

BY

THE LATE [illegible] VENKATESWARA KAVULU.

1915.

Price Rs. 0-8-0.

Copyright Registered

Sree Bhyrava Press, Masulipatam

శ్రీమత్పరదేవతాయైనమః.

# విగ్రహారాధనము.

(గీరతత్తృతీయభాగము.)

ఇది

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులచే

రచియింపఁబడి,

శ్రీ వైగవముద్రాక్షరశాలయందు,

ముద్రింపఁబడెను


మొదటికూర్పు 1,000 ప్రతులు.

మచిలీబందరు.

దీనివెల రు 0-8-0.

కాపీరైటురిజిస్టర్డు.

1915.



తిరుపతి వేంకటేశ్వరులు,

శతావధానులు.

# ఉపోద్ఘాతము.

చదువరులారా!

("వివేకభ్రష్టానాం భవతి వినిపాతశ్శతవిధః")

అను భర్తృహరిసుభాషితమున కుదాహరణముగ నుండునట్లు మా "దైవవంచితులు" ప్రకటించిన "తిరుపతివేంకటేశ్వరార్థశతకమును" జదివియుందురు. చదివినమీలోఁ గొంద ఱెట్టిమేనమును బొందిరో ఆసందర్భమును దెల్పునుత్తరములు గొన్నిటిని 50 వ పుటలో నుదాహరించి యుంటిమి, లోకముచే నల్లు గర్హింపఁ బడుచున్నతప్పుకూఁతల కుత్తరము వ్రాయుట వ్యర్థమని మేమెఱిఁగియుఁ బ్రసక్తానుప్రసక్తముగాఁ గొన్ని లోకోపకారములగు సద్ధర్మముల నీవ్యాజమునఁ బ్రచురింపఁ దలఁచి యాతప్పుడుకూఁతలనే గౌరవించి 'విగ్రహారాధనము' అను పేరితో నీగీతతత్త్వతృతీయభాగము ముద్రింపించితిమి, ఇంతకు మున్నది గీతతత్త్వార్థభాగముగా ముద్రింపించెద మని ప్రచురించి యుంటిమి. కాని గుంటూరిసభలో దీనియందలిపద్యములుకొన్ని విన్నది మొదలి ద్దానికై నిత్యమును వచ్చునార్డర్లమితములుగా నంటంజేసి లోకాభిరామాయణముకన్న దీనినే ముందు ప్రకటింపవలసినవారమైతిమి. అనేకమహావిషయము లిందున్నవి. అవి చదువరులే గ్రహింపఁగలరు. అక్కడక్కడఁ గలవిశేషముల నేకత్ర చేర్చి సమన్వయించుకొనువారికి బోధపడినట్లిది యితరులకుబోధపడదు, కానఁ జదువరు లప్పట్టు జాగరూకులుగ నుండఁ గోరెదము, ఇది యిటులుండె, ఈయనర్థశతకమును జూచి లోకులెల్ల నిర్ఘ్రవనమాచరించుచుండఁగా నీమర్యాద చాలక కాఁబోలు 'రామకృష్ణమహాభారత' మనఁదగుభోగణితో "రామకృష్ణమహాభారత" మును నేతిబీరకాయ నుకదానిని మన దైవవంచితులు లేవఁదీసిరి. ఇది పడుచు, లేచుచు, తప్పుచు, పుట్టుచు, "చచ్చిచెడిచేయంగలవిన్నపములు" కావించుచున్నది. ఇప్పటికి 128 పద్యములు, 24 పుటలు 7పర్వములుగాఁ నెలచూపి రోదనసంఖ్యాపర్వ మసమాప్తిలో నుండఁగనే మకల నాఁగి పోయినది-- అప్రగల్భవృత్తవచఃపూరిత మగునియ్యది వెలువడినది మొదలు ప్రాజ్ఞలోక మిట్లు గౌరవించుచున్నది.

తిరిగి యీనడుమ 'కవిత' పత్రికలో నిదివఱకు "కృష్ణాపత్రిక యందుఁ బ్రచురించిన 'పరాస్తపాశుపతమును' బ్రచురించుచున్నారు. 'పాడిందే పాడరా పాచిపండ్లదాసరి' అనుసామెతకుఁదగియున్నది.మీ గీరతమునకు మరల 'భారతమును,వ్రాయుచున్న వారలు ప్రారంభపర్వముమాత్రము వ్రాసిరి, వ్రాసినను **మీరు** దయచేసి వానికిఖండనముగా గ్రంథములు వ్రాయక యేవియో కొన్ని వ్యాసములువ్రాసిన బాగుండును. కారణ మేమన? వారు వ్రాయుదానియందువిషయవిమర్శనముండదు కాఁబట్టి.

సికింద్రాబాదా (డక్కన్) చివుకుల అప్పయ్య. 24-9-13

---

19-5-14. సికింద్రాబాదు, సెకండుబజారు.

"గీరత" ద్వితీయభాగమందలిసంబుద్ధిపర్వాదులను జూచినరాము కృష్ణసత్కీర్త్యు లిఁక శాంతింతు రేమో యనుకొంటిని. మరలవారుతమచేటభారతమందు, కొంటెయవివేకప్రసారమును గ్రుమ్మరించుచున్నారు. పదరుకొననిండు ఈదేశమందు వారినిగూర్చి యేవపడనివివేకులు లేరు.

ముదిగొండ నాగవీరేశ్వరుఁడు.

---

1-9-13 గుంటూరు.

అబ్బో!, "శతపర్వభారతంబఁట! మతిమంతులు వ్రాసిరంట?" ఇత్యాద్యుక్తులు కొంతవట్టు గ్రాలుచున్నవి. స్థాణువు పల్లవశోభ నంద వచ్చును గాని మనవారు త్రోవకు వచ్చునట్లులేదే? ఇది కలిమాహాత్మ్యము కేవలము వారిలోపము గాదు.

మ॥ కలికాలంబ? భవన్మహత్త్వగిరిశృంగస్థానశృంగాటకో
చ్ఛలదత్యద్భుతచర్యపుణ్యజనవాచాకీచకస్వానని

స్థూలసత్యప్రతిబంధకల్పనకు సంశోధించి భక్తాగ్రగ
ణ్యులు మ్రొక్కుల్ పదివేలు మ్రొక్కెదరుమా మోపాయసంధానమా.

అని వ్రేడఁ దగియున్నది, "బ్రహ్మాఽపి నరం న రంజయతి" కోటిలోనికి వచ్చినది..." శి॥ హా॥

పైవారి దేమఱియొక యుత్తరము.

20-9-13 గుంటూరు.

"కవితఁ" జూచి యుందురు, అందు శ్రీ"వాం" భారతము బయల్పడినది. ప్రారంభపర్వము ముందు దారిని సూచించుచునేయున్నది. తత్త్వము లోక మెఱిఁగినపిమ్మటఁ గూడవీరి కీప్రయత్నములు శుభకరములు కా వనియే ప్రాజ్ఞసంఘము నుడువుచున్నది..." శి॥ హా॥

---

ఉ॥ "శిక్షయొనర్చి, యక్షరముఁ జెప్పి, ప్రయోజకుఁ జేయు నొజ్జనే। దక్షుఁడనైతి నంచుఁ, గడుఁ దానవమానమొనర్చుఁ గూళ" అని శ్రీసూక్తి. వసుప్రకాశిక, రామకృష్ణకవులు మున్నగువారే, పయి సంగతికి నాధారమవుదురు. వీరి శృంఖలగాని, బృహద్భారతముగాని, భవత్ప్రతిభా యశఃప్రసరణములకు, ప్రతిబంధకములు కాఁజాలవు, తాము మనుష్య మాత్రులుగా, నే ప్రాజ్ఞులచేతను దలఁపఁబడుటలేదు, మీ ప్రబంధరాజములను అందు మరియు మీ గీరతామ్నాయముఁ జదివిన విద్వత్కవులు, సాక్షాత్తుగ, మీరు తిరుపతి వెంకటేశ్వరులే యని, భావించుచుండిరి.

బాపట్ల తాలూకా జమ్ములమడక శ్రీరామకవి,
పెదనందిపాడు పోష్టు. కొండపాటూరు

---

అతివిస్తరమేల "పుష్పపుట్టినతోడనే పరిమళము"——"పుట్టినతోడనే కంపు" అనుసామెతకు మన సువిశేషుల భారతము ప్రథమోదాహరణము, అదియుం

తవలకుఁ గొంచెము తక్కువగా నేడుపర్వములు వెలువడిన దని వ్రాసియుంటిమి. ఏడుపర్వములలోఁ దుట్టతుదిపర్వము పేరు 'పునరుక్తిపర్వము' దీనిలోనియీపద్యముంబట్టి చూడ నయ్యల కప్పుడే నాడి వెనుకకు లాగుచున్నట్లు మూర్ఖులకుఁ గూడ సుగమమే.

గీ॥ చాటుపద్యములెద్దానిజాటితెలిపె, శృంగభంగముసందేద్దిచెప్పఁబడియె
సత్యసందేశమును దేనిసంప్రీతించె, నదియెవివరింపవలసె భంగ్యంతరమున

ఏడవపర్వమునకుఁ బెట్టిన పేరుం బట్టియేమి పైనుదాహరించినపద్యపువాలకముం బట్టియేమి యయ్యలభావిగతి సూచిత మగుచున్నది. చాటుపద్యములగతి నెఱుఁగనివా రెవరు? శృంగభంగసత్యసందేశముల దుర్గతి నెఱుఁగనివా రెవ్వరు? ఆప్రహ్లదములుతప్ప గతిలేనిదేవయ్య లంత పెద్దపేరితో వ్రాఁతకు దిగుటెందులకో? ఇప్పటికిని శృంగభంగసత్యసందేశములనుగూర్చి సత్యాన్వేషులు మరలమరలఁ బ్రయత్నించి నిజమరసి "తస్యప్రహారణములను" దగిలించుచునేయున్నారు. చూడుఁడు.

---

పినపాడు. 6-11-13.

"నేను ఈనెల, 2-11-13 తేదీని కాకరపర్తి దగ్గిర నున్న "వడలి" అనేగ్రామమునకు కార్యార్థినై వెళ్లియుంటిని. అక్కడికి కాకరపర్తి చాలా సమీప మని తెలిసినది, కాకరపర్తిగాధా విషయమై ఎవరి నైనను కనుక్కుందా మనేకుతూహలముతో నుండగా, 3-11-13 తేదీని సాయంత్రం, 7 ఘంటలకు కాకరపర్తినివాసు లగు బ్రి॥ శ్రీ॥ కూచిభొట్ల మహాదేవయ్య, అనేవారు తటస్థ మయిరి. వారిని మీగాథావిషయమయి నిజము ఎంతవరకు, అని ప్రశ్నించితిని, వారు యీక్రిందివిధముగా చెప్పిరి. మీరు కాకరపర్తిలో సభ చేసినప్పుడు తానుకూడ అక్కడ నున్నాననిన్నీ తమరు ప్రథమంలో గ్రంథము (గీరతము) చదువుచుండగా అందరికీ చాలా సంతోషంగా నుండె ననిన్నీ తరువాత అక్కడవారు ఎవరో రచించినపుస్తకమును మీకు చూపి

మీ అభిప్రాయమును కోరగా అది మీకు నచ్చదన్నట్టున్ను అక్కడనుంచి అక్కడనున్నవారందరు అనేకవిధములుగా మిమ్ము అవమానించ వలయు నని పట్టుపట్టినట్టున్ను అట్టివాండ్రలో తనకుమారుడు కూడా వుంటినట్టున్ను, దానిని వారు మందలించినట్టున్ను, చెప్పినారు. తనకు యెందుమాత్రం ఏమీ లోపము లేదనిన్ని, లోపము వాండ్రదే ననిన్ని మిమ్ములను ఎట్లాగైనా అవమానించాలని వాండ్రెంచరు అదివరకే అనుకొని వున్నట్టుగాకూడ వారు అభిప్రాయము కనుపరచినారు యింకను బ్రి॥ శ్రీ॥ రామకృష్ణకవులలో కృష్ణకవి అనేవారు తమదగ్గర శుశ్రూష చేసి అపధానరహస్యములున్ను ... మీవద్దనే తెలిదని గ్రహించుకొన్నట్లు సెలవిచ్చినారు, అంతేకాక మీకవిత్వముతో ఆవూరిలో ఎవరికవిత్వమున్ను సరితూగచాల దనిన్ని మిమ్ములను జయింపలేరనిన్ని బ్రి॥ శ్రీ॥ పెదసీతారామశాస్త్రులవారు పదిమందిలో చెప్పుతూ యుండగా తాను విన్నా ననిన్ని, చెప్పినారు. వారిసంభాషణవల్ల ముఖ్యపరిపోర్టు ఏమనగా, మోసము రామకృష్ణకవులదనిన్ని, ఆ వూరియందు యింకాకొంతమంది ననిన్ని, తేలినది, అప్పుడు నేను "లోపము ఎవరియందు వుంటే వారిని మీవూరిపండితులు మందలించరాదా" అని అంటిని అందుకు వారు రామకృష్ణకవులు అక్కడివారికి చాలా దగ్గరబంధువులు కావడమువల్ల ఏమీ అనుటకు వీలులేకున్నదనిన్ని, తిరుపతివేంకటకవులకీర్తి యితరులవల్ల పొయ్యేది కాదనిన్ని, మా వూరియందున్న పెద్దలు వూరకుండియున్నారు. అని సెలవు యిచ్చినారు, మీరు గిరతములో న్యాయముగా వెళ్ళినట్లు వారు చెప్పిన మాటలవల్ల నామనస్సుకు (తోచి) చాలా సంతోషించినాను..."

T. KOTAYYA.

ఈ, టి, కోటయ్యగారిగ్రామ మెక్కడదని గుంటూరు డి॥లోనిది, సత్యా

న్వేషణతత్పరత్వముతప్ప నీయన కీపరిశ్రమమేలని? సత్యజిజ్ఞాసువులు చేయుపరిశీలనమున కెన్నాళ్లు చావక యసత్యజీవనులవదరులు నిలువఁగలవు? అట్టిచో నా సాడుఁగూఁతలనేమరలమరలనేల వదరవలయునో? వైషయికమునుగూర్చిన దే మఱియొక యుత్తరము.

1-7-13 ఏలూరు

"నాలుగుదినములక్రిందట బ్ర॥ శ్రీ॥ చెర్ల రామశాస్త్రిలగారును, వారితో బ్ర॥ శ్రీ॥ ఆణివిళ్ల సీతారామశాస్త్రిగారును యీగ్రామము లౌక్యసం॥ కార్యముమీద విచ్చేసిరి. మమ్ములజూడ వచ్చిరి. పేరు వినుటతోడనే, బ్ర॥ శ్రీ॥ సీ॥ శా॥ గారిని "శృంగ భంగపు వ్రాతలనుగురించి ముచ్చటించితిని, అందు బాలురచేష్టలును. తామచటి కేగుట మొ॥ సంగతులు చెప్పిరి, తమయందు మంచి తాత్పర్యం కలదు".

మై॥ కృ॥

---

ఇట్లెండలచేతనో ప్రతిక్షణమున విమర్శింపఁబడుచు సిగ్గు తేల్పఁబడుచునే, యని కోయఁబడుచున్న తనకుకల్పనయం దింకను రామకృష్ణమ్మకు నాశాభంగము కలుగనే లేదు పైఁగా నా, శృంగభంగసత్యసందేశములలో రెండవదానిని మేము మాగిరతమునఁ గైకొననే లేఁదట? కైకొన్న "శృంగభంగము" వలనఁ దనకుఁ గలుగుచున్న మర్యాద చాలదా? పునరుక్తప్రాయ మగు దానింగూడ నేల కైకొనవలయునో? ఆద్వయమె యననేల? ప్రకృతవిషయమునఁ దానేవ్రాసినను నయ్యది యప్రగల్భస్మృతమయముగానే యుండెననుట యెవ్వరెఱుఁగనిది? శృంగభంగసత్యసందేశములకర్తృత్వ మెవనిసెత్తిని బులుమఁబడినదో యా చర్ల చలపతి వర్ణనముం బోలె నాయీప్రకటనములును వెలుఁగఁ గలవని తలఁపని ప్రాజ్ఞు లెవరు? చర్లచలపతి వర్ణనము కొంత గూఢముగా గురుదక్షిణలో 16వ పుటలో సూచింపఁ బడినది మఱికొంత తెలియఁగోరువారు మాశిష్యుఁడు వెంకటరామయ్య కొక్క వేలు విడిచిన పినతండ్రియగు బ్ర॥ శ్రీ॥ ఓలేటి నారాయణశాస్త్రులవారి సరికొత్తయుపాసద్ద్వంద్వమును బ్రశ్నింపఁ గోరెదము అట్టియుత్ర్యష్టునికి స్వాలకుఁడగుట కర్మవశము గాని అందులకు దఃఖింపక యవ్వానితో

క్షీరనీరన్యాయమున నుండి కుకల్పనలు ప్రకటించుట తత్తుల్యత్వ సంపాదకము కాక తీరదు కావుననే దూరగులు నైతము పరిత్యయము చాలక రామకృష్ణుని వ్రాతలు ప్రతిపదమును విమర్శించి తజ్ఞుల వలన గుట్టుమట్టులను గనిపెట్టి త్యజించుచున్నారనుసంశ మింతకు మునుపే సిద్ధాంతీకరింపఁబడినది దానినే బలపఱుచు నతనిస్వయంకృతాపరాధబోధకము లగునక్రమములు మఱికొన్ని చూపఁబడుచున్నవి.

(రా॥ కృ, భా, కథావతారపర్వమునుండి.)

చ॥ ఒకతఱి రామకృష్ణకవులొద్దకు వెంకటశాస్త్రి చూడను
త్సుకుఁడు బోలె వచ్చి "తగుచోట ననుంగొని మీగురుండుగాఁ
బ్రకటన సేయఁ గోరెద భవద్గుగుతాపదలబ్ధి నాకుఁ గొం
డొకయుపకార మామతి లెదుర్ భవదీయనృపాలసన్నిధిన్.

ఉ॥ వేసవికాల మేగుతును వెండియు నేమరుదెంతు మింతలో
మూసడి మీనృపాలుని సముఖమునం దుఁ బ్రసంగమార్గమున్
జేసి పఠింపుఁ డేను నృపశేఖరుదర్శన మబ్బ యత్నముల్
చేసెదనంచుఁ జెల్లి మెయిఁ జెప్పెను దత్సమయోచితంబుగన్.

ఉ॥ మంచిది "వేంకటేశ్వరుఁడు నాకు గురుం డని పల్క మీకు లా
భించెడి దున్న సల్లె కలిపించెద" నంచు వచించి యాతనిం
బంచిరి రామకృష్ణులటు ప్రాప్తమనోరథుఁడౌట నాతఁ డిం
చించుక సంతసంపడియు నీసును వీడఁడు లేశ మేనియున్.

ఇట్లు వెం॥ శా॥ తమ్ము నాశ్రయించినది నిక్కమే యగు నెడల నీయంశము "నవప్రసూతప్రశంసలలో వ్రాయమానుటకుం గతము పూజ్యము, వెం॥ శా॥ రాజదర్శనార్థియై యగుచో వీరి నాశ్రయింపవలె నేమిని? అసత్య మాడుపట్లఁ గూడఁ గొంత తెలివి యుండవలయును, అదియే యున్నచో నీయా "దైవవంచితు" లీయంశమునుగూడ స్వాప్నికపర్వములో నేనిఁ జేర్చికొనినఁ గొందఱు కాకున్నఁ గొందఱేని "పాపము వారికిట్లు స్వప్నము వచ్చియుండఁబోలునని యనుకొనుటయైన దటస్థించు నే మోసి

ఎట్లు తటస్థించెడిని? వాది ప్రతివాదులలో నొకఁడింకొకఁడు చెప్పినట్లు తన కనుకూలించు సంగతులను గిలికి "ఇట్లాతఁడెప్పుడు చెప్పె" ననుప్రశ్నము వచ్చినప్పుడు "స్వప్నమునం"దని యుత్తరమిచ్చుచో నమ్మ తీర్పరులెవ్వఁడునుండరు. కావున నీ స్వప్న ప్రసంగము కూడ మా "దైవవంచితులు" శ్రద్ధాసత్యములను వదరు నికృష్టులని లోకులకుఁ జెప్పక చెప్పట కేర్పడినదియే యని సుమిందు వేఱుగ వ్రాయనక్కఱ లేదు స్వప్నములో వెం॥ శా॥ చెప్పినట్లు లెన్నో సంగతులు కల్పింపఁబడినవి అందు రామకృష్ణమ్మకుఁ గల రిక్తమనూరథమును దెల్పఁదగును కొ యప్రగల్భపుఁ బద్దెమిట నుదాహరింపఁబడుచున్నది.

ఉ॥ పగ్గెకు మిమ్ము గెల్తు నని పల్కుచునుందును గాని కృష్ణులో
నెగ్గఁగ లేము తిర్పతియు నేనును నాతని పేరు విన్నచో
దిగ్గురనున్ మనం? బెపుడు గృష్ణమ్మ గాధపడింభమో యనన్
దిగ్గనఁ బైఁబడంగ నరుదెంచునో యంచు భయంబుఁ జెందుదున్

పాపము వీరికెంతకోరిక యున్నదో? అవును.

శ్లో॥ ఉత్పద్యంతే ప్రలీయంతే దరిద్రాణాం మనోరథాః
బాల్యవైధవ్య దగ్ధానాం కులస్త్రీణాం ... విన,,
"రిక్తునిమనసుకోరకలు పెద్ద"

అది యటులుండె, ఇట్లని వెం॥ శా॥ వెం॥ రా॥ లతోఁ బల్కిన దెవ్వరు? స్వప్నమునందు. స్వప్నఫలవేత్తలిట్టి వట్టి నర్థము మెట్లు చెప్పుదురు? "ఇట్టిమాట వెం॥ శా॥ వలన నీవెన్నఁడును విన నేరవు" అని చెప్పుదురు అట్లేల చెప్పవలెనందురా?, వేఱొకప్పుడు వెం॥ శా॥ యెదుటికి రాఁగానే నిలువునఁ దమ యొనుములెగిరి పోయినట్లు కల వచ్చెననుకొనుఁడు అయ్యది యట్లు జరుగవలసినదియే యగునూటు?

(దేవీభాగవత షష్ఠస్కంధమునుండి.)

శ్లో॥ నిద్రయా చాల్యతే చిత్తం భవన్తి స్వప్నసంభవాః
నానావిధ మనోభేదాః...

శ్లో॥ మృతం పితామహం స్వప్నే పశ్యతి స్వగృహాగతం...
భ్రమోఽయ మితి నిశ్చయః,,

దీని కిన్ని ప్రమాణము లెందులకు, నిజముగా స్వప్నము వచ్చియే, వెం॥ రా॥ లిట్లు వ్రాసినను నది వృథా, వీరలకట్టి స్వప్నమే రానిచోఁ నేఁ జెప్పవలసిన దేమి స్వప్నము గాదు గాని యిది యొక జాతి ప్రలాపసన్నిపాత ప్రయుక్త మగు వికార మైనఁ గావచ్చును ఈ వికల్పముల కేమి "రామకృష్ణమ్మకు, తి॥ వెం॥ కవులను జయింప వలయునను మనోరథ మున్నది అట్టి శక్తి భగవంతుఁ డియ్యలేదు అందుచే నిట్టి పాటులు పడవలసి వచ్చుచున్నది,, ఇది సారము, పై మనోరథ మెట్టి భయముతోఁ గలసి మెలసి వర్తించుచున్నదో, ఆ భయ మెట్టి తెల్వితక్కువ ప్రసంగమును జేయించుచున్నదో, యీ క్రిందిసాకులవలనఁ దెలిసికొన వచ్చును.

(రా॥ కృ॥ మ॥ భా॥ పునరుక్తిపర్వమునుండి)

"చ॥ ... తారు తుల్యపదభాగులె మే మెన రేఁగి తాఁకఁగన్.

క॥ సమశీలోద్యోగులకున్, సమవిజ్ఞానులకు సమసుచారిత్రులకున్
దమలో సఖ్యమును వివా, దము దగు నని వ్యాసభారతమ్మున లేదే.

ఇందుచేత తి॥ వెం॥ కవులు పిల్చినను వెం॥ రా॥ లు విద్యావివాదమునకు రారఁటి సత్యమే కావచ్చును, వేదుల రామకృష్ణమ్మకీ విషయమైన పట్టుదల పూర్తిగా నున్నట్లు బలవత్తరమైన సాక్ష్యమున్నది గానఁ బై సంగతి విశ్వసించి తీరవలయును ఇతఁడు చర్ల పలవతితో వివాదమునకుఁ గాకున్నను వివాహమునకును స్నేహమునకును నంగీకరించి యశ మార్జింప యత్నించుట లోకవిదితమే శీలాదులయం దితని కితఁడు సముఁడు "సర్వం సంపన్నం సుసంపన్నం, ఇఁకఁ బైపద్యమునకు నిజభూత మగు భారతశ్లోకము నాహరించి కొండొక చర్చింప వలసి యున్నది.

శ్లో॥ యయోరేవ సమం విత్తం యయోరేవ సమం శ్రుతం
తయో ర్వివాహ స్సఖ్యంచ నతు పుష్టవిపుష్టయోః

ఈ శ్లోకమునకును ఆపద్యమునకును విశేషభేద మున్నను, బ్రకృత మది యంత గణ్యము గాదు "పైవాక్య మెవరిది? ఎవరిని గూర్చినది? ఈ వక్తకుఁ దుట్టతుదకుఁ బ్రాప్తమైన గతియేమి" అనునది ప్రస్తుతము, పైవచనము రాజ్యము దాంఘుఁ డగు ద్రుపదునిది, ద్రోణు నుద్దేశించి పలుకఁ బడినది ద్రోణశిష్యుల చేఁ దుట్టతుదకు వక్త

కుఁ దటస్థించినదుర్గతి సర్వవిదితము కావున దానిననుకరించువాండ్రగతివిచారిం పనేల? ఔరా? దైవవంచితులప్రమాదములు

«నీదయా, నీదయా, నిద్రియా,,

ఇంత తెల్వితక్కువలో నున్నతమరట? $ఉన్నతస్థానమందున్నారట? తి॥ వెం॥ కవులట? అత్యుత్తమస్థానమున నున్నారట? వీరి కోడినను గెల్చినను లాభమేనట? తమకోడిన నష్టమట? కావున విద్యావివాదమునకు రారట? అంతియకాని సామర్థ్య మేమో చాల నున్నదట???, ఏమీ యున్నతస్థానస్థితి, సిగ్గుసిగ్గు.

«ఎన్నఁడు నెఱుఁగనివాని కేగానిదొరకితే యెందులోఁ బెట్టనే కందుల బుఱ్ఱా?,

అది యటులుండె, ఇప్పటి కిచ్చయినంతవఱకా వీరి నేతిబీఱకాయభారత మిట్టియప్రగల్భానృతోక్తులతో నిండి యున్నయది, అందింతవఱకుఁ దెల్పినకథాంశ మేమియును లేదు "కథావతారపర్వమని" ప్రారంభించి అందు మాశిష్యుఁడు చదివినగురువులను గొండొకపేర్కొనిరి, అందు వెం॥శాస్త్రిని మొట్టమొదటవదలిరిపద వడి జ్ఞప్తికి వచ్చి కాఁబోలు.

ఉ॥ .. చెళ్ పిళ వేంకటేశ్వరా,

ఖ్యాకునితో నెటో చదివెఁ గౌముది నిర్వదినాల్గుపత్రముల్,,

అని యొకచోఁ దప్పుడుఁగూఁత నొకదానిని గూసిరి, ఈకూఁతకర్థమే లేదు లేదన్నందులకు *అప్రస్తుత ప్రసంశలో వ్రాసిన 'స్త్రీప్రత్యయాంత మే' అనునదియే సాక్షి, స్త్రీప్రత్యయాంతము 24 పుటలలో నిమిడియున్నకౌముదీసంపుటములు కానరావు చదివినది స్త్రీప్రత్యయాంతమును గాదనుఁడీ? దానికిఁ గౌముదిలో నెన్నియక్షరములు వచ్చునో అవియన్నియు వెం॥ శాస్త్రిభిక్షయే యని పంచభూత

---

$ఉ॥ క్రిందుగనున్నవాఁడు... తెగియించు... ఉన్నతిం బొందినవాఁడు... సందియమందు..., (రా, కృ, భా, పునరుక్తిపర్వముచూ)

* "వెంకటశాస్త్రిగారివద్ద వెంకటరామశాస్త్రిగారు వ్యాకరణము ప్రారంభించి కొన్నిమాసములకుఁ గౌముదిలో స్త్రీప్రత్యయాంతమే—ఎంతైననేమి, చదివిరి.(అప్రస్తుతప్రశంసచూ.)

ములును సూర్యచంద్రులును దజ్ఞాలును నెఱుఁగుదురు కాన విస్తరింపఁ బని లేదు ఈయీపరస్పరవిరుద్ధాప్రగల్భానృతవాక్కులతోఁ గాగితములు చెఱచుమాదేవయ్యలకు జాగ్రత్తన్ని పాత మంతురించిన దని యనుమానింపఁ దగునంశములుకూడ నా నేతిబీఱకాయలోనే కలవు, అందొకటి వృథాగా వింజరగ్రామమును బట్టుకపడఁదిట్టుట దీనింగూర్చి యీగ్రంథము తుట్టతుదను గొండొక విమర్శింపఁ బడియున్నది 57వపుట మొదలుకొని చూడఁదగు మఱియు నాయాయీపర్వములలో మా'దైవవంచితులు, వ్రాసిన సంగతులు సంగ్రహముగాఁదెల్పుచున్నారము వెం॥ శా॥ గారికి శాస్త్రము రాదు,మాయకవిత్వము వచ్చును, శ్రీవణానంద, పాణిగృహీతా, నానా రాజసందర్శన, పాండవాశ్వమేధములు పనికిమాలిన చెత్తపుస్తకములు, గీరత మిన్నిటికన్నఁ బాడు, దీనింజదివిన వారికిఁ బాపము, వెం॥ శా॥ గారియాజ్ఞ మీఁదనే మే మీభారతము వ్రాయుచున్నారము. స్వప్నములో వచ్చి, వెం॥ శా॥ తాను దోషి నని యొప్పికొనియెను, వెం॥ శా॥ వ్యాసమూర్తిశాస్త్రులవారికి ను న్నెపుడో విందు చేసి విలువగల నూత్నవస్త్రములు కట్టఁ బెట్టెను. కావున వ్యాసమూర్తిశాస్త్రులవారు చాల గొప్పవారు,వీరి కతఁ డొనర్చిన విందు శబరి శ్రీరాములవారి కొనర్చినవిందువంటిది, ఇత్యాదులు వ్రాయఁబడినవి. ఇందులో నీ విందుమాటమాత్రము సత్యము, కాని శ్రీశాస్త్రులవారికి శబరివలె వెం॥శా॥ యెంగిలిపదార్థములను బెట్టెనని వ్యంగ్యమర్యాదచే స్ఫురించునట్లువ్రాయుట దండ్యమగుదోసము, మఱియు నీవిందు వ్యాసమూర్తిశాస్త్రులవారు పెద్దలు పండితులు బంధుసముద్రులు అనుగౌరవము వెం॥ శా॥ కిఁ గలదనుటకే బోధక మగును గాని వారికవిత్వ మన్న నతనికేవము లే దని తెల్పుటకుఁ బనికి రాదు, వారికవిత్వమునందు లోకుల కెంత గౌరవమో, వెం॥శా॥ కిని నంతియ యని విజ్ఞు లెఱుఁగుదురుగాక అదియటులుండె, ఇట్లే అనుపయుక్తము లగుమఱికొన్ని సంగతులువ్రాయఁబడియున్నవి, అనుసదిప్రకృతము, ఆవ్రాసిన సందర్భములలోఁ దక్కినవి విమర్శనకు నొఁగనియసత్యము లగుటయంత తప్పు గాదు గాని వింజరదూషణము పానత్రప్రయోగార్హ మని యననివారుండఁగూడదు, ఆభాగము ప్రచురించునెడల నంతవఱకు వచ్చుటయు, దానిపై నది కొన్నిమానము లాపి తుట్టతుద కొకసీసపద్యములో నాగ్రామస్థులలోఁ గొందఱను భూషించి "టెంకాయపిచ్చికొండ" చేయుటయుఁబలువు రెఱుఁగుదురు, మఱియు నాయీతప్పదుభారతములో వెం॥ శా॥ గారిమీసములనుగూర్చి తాము వెక్కిరింప లేదనియు, నేమో యనియుఁగొంత వ్రిల

పిలువఁబడినది, "రానురప్పింపఁబనిగాన రాదు మకు" అనుదానికిఁ దెలివితక్కు-వగా వ్యాఖ్యాన మొనర్పఁ బడినది, దానివలనఁ దేలుసారము "మీరు వచ్చునెడల మేము మిమ్ము రప్పింపము గాని మిమ్ము జయించుట కేప్రదేశమునకేని మేము వత్తుము, వచ్చుటమాత్రమే కాదు. విధిగా జయింతుము, అనునది, అగుచో నొకపరి బందరు పట్టణమునకే వచ్చుట యుక్తము, ఇందునుగూర్చి, గీరత 1 భాగము 36 వ పుటలోని "తే॥ గీ॥ బందరే వచ్చి" అనుపద్యము చూడఁదగు, ఎప్పుడు వత్తురో తెల్పునెడల సభ యేర్పఱిచి వారిరాకకై ప్రతీక్షింపఁ బడును. చెవయే యున్నచో (శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావు బహద్దరువారి షష్టిపూర్తి కాహ్వానింపఁ బడి 'వత్తు' మని యంగీకృతిం దెల్పి కూడఁ బలాయనమంత్రము స్వస్తి చెప్పటకుఁ గతమేమో యెఱుఁగనివా రెవ్వరు ?, "పిల్లి కనులు మూసికొని పాలు ద్రావిన నది దాఁగు నెట్లు, ఇందుఁగూర్చి యీపొత్తమున 61 వ పుట చూడఁదగు, ఆయీ సందర్భము లెల్లఁ బరికించువారికిది 'రామకృష్ణమ + హాభాగతము గాఁ గన్పట్టక యెట్లుమానెడిని, అది యటులుండె, గీరత నుత్తమగ్రంథమని తెల్పఁదగు నుత్తరము లెన్నో, 1, 2, భాగములలోఁ జూపబడినవి, దిఙ్మాత్రమీభాగమందును బ్రచురించితిమి, కాని యెన్నో యుత్తరము లింకను, నిల్వయున్నవి, కొన్ని యిటఁ జూపఁబడుచున్నవి.

ఉ॥ శ్రీపతివేంకటేశకవి సింహములార? శతావధానవి। ద్యాపరభాగభారిసకలాంధ్రధరాధరసత్ప్రభాప్రభా । దీపకకీర్త్యుదంచితవిధిప్రవణాత్మకులార? సత్కృతి । స్థాపకులార? నేఁ దమపదంబులకుంబ్రణతుల్ ఘటించెదన్॥ చ॥ చరితములందు గీరతము చాలరసాకరమయ్యెనీతి । విస్ఫురణముగాంచనయ్యె, గురుసూరులమన్నన హెచ్చునయ్యెనేఁ । డనుడుగ.నీమ'యున్ చరితమూర్త్యులు తాము రచించినట్లు నే। నెఱిఁగి లిఖింతు నొక్కప్రతినీయెడకుందయసేయ వీ, పి, గాన్. క॥ అద్భుతనోభయకవులం । దుద్యత్కీర్తిప్రతాపయుక్తులకిలనన్ । హృద్యలగుతమకునేసన । పద్యప్రణతిం బొనర్చి ప్రమదము గాంతున్.

6-3-13 గుంటూరు, మిషన్ కాలేజి, పెరవలి, పార్వతీశ్వరశాస్త్రి

పైవారిదేమతియొకటి. 16-11-13.

తాము ప్రచురించిన 'గురుదక్షిణను'జూచితిని, ఇంతకు ముందటి ప్రథమ భాగముం జదివియుంటిని. ఇక్కాలమున శిష్యహితోపదేశముచేయ నింతటిస్మృతిగ్రంథమును రచియించి, లోకోపకృతింబొనర్చుచున్నతమ్మును సహాస్రధాకొనియాడుచు నొక్క గురుదక్షిణను వీ, పి, గా దయచేయఁ బ్రార్థించుచున్నాఁడను.

ఏ, ఈ, ఎల్, ఎమ్, కాలేజ్, సహాయాంధ్రోపాధ్యాయుఁడు;

పెరవలి, పార్వతీశశాస్త్రి, గుంటూరు.

---

పెద్దింటి హయగ్రీవస్వామి అనేక ప్రణామములు॥సా॥ ఆర్యవటం- గొల్లపాలెంపోష్టు, కాకినాడతాలూకా, గోదావరిడిస్ట్రిక్టు" తాము చెప్పిన గీరతము నాకు వక ప్రతి వెంటనే వీ, పీ. గాదయచేయించుటకు ప్రార్థించుచున్నాను. చదువరుల కపరిమితానన్దదాయకమని మన ప్రసిడెన్సీ యంతయు కీర్తి విస్తరించెను. గాన సదరు గ్రంథము చదువనెంతో వేడుక కలిగి ఈవిజ్ఞాపనపత్రిక వ్రాసినాను.

ది 16-11-13 స॥

---

తమ రిదివర్కు రచించిన గ్రంథములు కొన్ని మాత్రము నావద్దనున్నవి. అందు, సర్వజనోపయుక్తంబై, కల్పభూరుహంబువలె సకలార్థదానశాలియై, కాలమేఘంబుచందంబున గంభీరధ్వని విరాజితంబై, భారతకథావిధంబున, నానావర్ణ సమస్తపదభూయిష్ఠంబై, యొప్పారుచున్న గీరతప్రథమభాగమునుజూడ నాడెందం బమందానందతుందిలంబయ్యె. మల్లాది వెంకటసుబ్బయ్య, గుంటూరు 14-3-1913.

---

19-1-13.

తమ గీరతము నామూలాగ్రముగఁ జదివితిని. మిక్కిలి గొప్పను దెలుపుచు నానంద మొసఁగూర్చుచున్నది.

పురాణం, రామచంద్రశాస్త్రి. ముక్త్యాల (సంస్థానము) కృష్ణాడి॥

---

సీ॥ సరవిఁ గృతఘ్నుల జక్కాడి జయమొంది పరిభవిల్లుమీ పాశుపతముగంటి...భారతప్రతిభ మ్రోఁ బండితకోటిని దన్నెడు మీగీరతమ్ము గంటి..." దార్వేముల, వెంకటశేషశాస్త్రి. 22-3-14

గోపువారిపాలెం, పిపూరుపోస్టు, వినుకొండతా॥ గుంటూరుడి॥

---

ఇక్లైందఱో నిర్వ్యాజముగా నుతించుపాత్రమును వెం॥ రా॥ లెట్లు తిట్టిన నేమి ప్రయోజనము, అదిగాక వారేని స్వస్థచిత్తులై వ్రాయువ్రాఁతలో నిందించుచున్నారా? పాపము! గీరతమును జదివి అవసరంబుం బట్టి ఖండింపనెంచి వీలులేక చేయు "హాఃభారతము"లోఁగదా తిట్టుచున్నారు, దుఃఖసముద్రములో మునిఁగినవారేమన్నను నది విజ్ఞులు పాటింపఁ దగదు అదియటులుండె, చూచినంతలో వీరి "హాఃభారతము" సత్యమునకుఁ జాలదూరముగ నగపడుచున్నది. కాని యతిప్రాసాదు లనుకూలముగ నున్నవని చెప్పుటకు సందియము లేదు, అందిక్రింది పద్యమును. వెం॥ రా॥ లెందుకో వ్రాసికొనియుండిరి.

క॥ ఒకపండితుఁ డొకపామరుఁ, డొకలోకంబైననేమి నోయన పద్మున్
సకలమ్ముం దముఁదెగడిన,స్వకీయదోషమును దెలియఁజాలరుకుకవుల్.

లోకులు వీరిప్రవృత్తినిగుఱించి యేవనదుటనుగూర్చి గీరతమెల్లెడఁబలుప్రమాణము లిచ్చి యుంటిమి. అవి చదివి యీపద్యమును జదివికొన్నవారి కిందులకుదాహరణమును వేఱుగ వెదకవలసి యుండదు గదా? ఇఁక నసత్యవర్తనులప్రతిజ్ఞ లెట్లుండునో తెలిసికొనఁ దగునొకయుదాహరణనుమాత్రము వెం॥ రా॥ల "హాఃభారతము"నుండి చూపుచున్నారము.

తే॥ గీ॥ అనృతవిషయమ్ములెల్ల సత్యములుగాఁగఁ
జెప్పి మెప్పులు గొనుట మాచేతఁ గాదు

ఉన్న దున్నట్లు వ్రాసెద మొప్పం దప్పం
జెప్ప రారయ్య పండితశ్రేష్ఠులార.

పండితశ్రేష్ఠులు రావలయునంటని, పాపి కెంతధైర్యమున్నదిరా, అస్తు ఇందలివ్యంగ్యమువలన గిరతమును లోకమెల్ల మెచ్చె ననుటకుం బ్రతిపక్షులుం గూడ నొప్పికొనక తప్పక వచ్చి నది యని విస్పష్ట మగుచున్నది. అందనృతవిషయమే యున్నదో సూనృతమే యున్నదో తెల్పవలసినయావశ్యకత లేదు, ఈయంశమును సాధింపందగులోకాభిప్రాయము లుదాహరించి యుదాహరించి వినిపితిమి, కాక, "ముంజేతికంకణమున కద్దమెందులకు" జగమెఱింగినబ్రాహ్మణునకు జందె మెందులకు" "నీరుపల్లమెఱుంగు, నిజము దేవుఁడెఱుంగు,, కొన్నిటియందలినిజమును గనిపెట్టుటకు దేవునివఱకుం బోవలయును గాని "పట్టపగటిదొంగతనపు" వ్రాంతలయందలిసత్యమును గనిపెట్టుట కెవ్వరేనియుం జాలుదురు. అట్టివ్రాంతలను వ్రాయుచు మా వెం॥ రా॥ లు లోకమును విశ్వసింపం జేయ వలయు నని విశ్వప్రయత్నము చేయుచున్నారు, వా రెన్ని యొట్లు, సత్యములు, కావించి సంగతిసందర్భములు ప్రకటించుచున్నను నయ్యవి గని లోకు లేవగించుకొనుచునే యున్నారు. అట్టిస్థితిలో వా రొనర్పం దగిన దేమి, పాపము స్వయంకృతాపరాధమువలనిఫల మనుభవింప వలసినదే, ఒకయసత్యమునకై తొంబదితొమ్మిది యసత్యములను లిఖించి వానివలన లోకులచే గర్హితు లగుటకన్న దుర్దశ నొండొండెదేనికి నుండదు.

శ్లో॥ అత్యుత్కటైః పుణ్యపాపై రిహైవ ఫల ముచ్యతే॥

అనుట కింతకన్న దృష్టాంత మేమి కావలయును, ముందు గురుత్వమును దాంచి "పిపక్షిప్రత్యయాంతములు" కనిబొంకి పదపడి 24పుటలు గాత్రమే యని "నావాంటికిం దీసిపెట్టు నాగంభట్టు" గాం బొల్లు పలుకుచున్న మా వెం॥ రా॥ ల కష్టమును భగవంతుండె పాలింప వలయును, స్త్రీప్రత్యయాంత, మన్నప్పుడు సుమారు సగమును, ఇప్పుడు మరల నాసగములో సగమును లోపింపఁ జేసిరి, దీనివలన వెం॥ శా॥ గురుత్వ మేమో క్షీణించు నని తలంచుచుండిరి గాని యున్నది "యాదవకులపుముసలము" వలె నెంత యఱుగం దీసిన నంత విస్తరించి చేయందగుపనిని చేసినమే తీరు నని మాత్రము గుఱితింపం జాలకున్నారు, "స్త్రీప్రత్యయాంతము" కొన్నిప్రతులలో 63 పుటలు, కొన్నిటిలో 56 పుటలు, కొన్నటిలో 49 పుటలుగను

గానవచ్చెడిని ఇందుఁ దక్కువసంఖ్యను గైకొన్నచో 24 దానిలో సగభాగముగఁ బరిణమించెడిని ఇంతలో నజంతస్త్రీలింగములు ప్రారంభ మగును, తక్కిన సంగతు లెటు లున్నను వెంకటరామయ్యకుఁ గౌముదిలో శబ్దాధికారము గూడఁ దుదముట్ట లే దని పైవ్రాఁతలవలనఁ దేలును. అగుచో నితఁడు "శాబ్దికజీవుఁ" డెట్లగునో? ఈ"శాబ్దికజీవ"త్వమునకై వ్యాఖ్యానాదులవఱకుఁ బోకున్నను గౌముదిలో మఱికొంతయేని చదువ వలయును గాన నాభాగమునకు గురువులను వెదకవలయును, చర్లనారాయణశాస్త్రిగారి నే పేర్కొందమన్నచో నాయనయొద్ద లఘుకౌముదిమాత్రమే చదివినట్లు వ్రాసినవ్రాఁత బాధించును. (చర్లనారాయణబుధేంద్రసాకేతమునఁ। గావ్యనాటకాదులు లఘుకౌముదియును (రా, కృ, మ, భా. కథావతార పర్వము చూ.) ఇఁక ——

క॥ "గణుతిగలవ్యాసముఖబుధ, మణులపై" (రా, కృ, మ, భా, క, ప, చూ)

నన్యాయముగా నీభారము మోపవలెను, గాని యిందులకు వారును సంగీకరింపరు పైఁగా——

("తటస్థించినపుడు...క్షణశః క్షణశః. (రా, కృ, మ, భా, క, ప, చూ)

అను "గోడమీఁదిపిల్లి, వ్రాఁత" యంతభారమును మోపుటకుఁ దోడ్పడదు ఇఁక నెవ్వరియం దీభారమును మోపవలెనో చదువరులే విచారింపవలయును. వెంకటరామయ్య కౌముదిలో 24 పుటలుమాత్రమే కాని స్త్రీప్రత్యయాంతముమాత్రమే కాని చదివెననునది సత్యదూరము, అంతకన్నఁ జాల నధికమే చదివెను గురువునుమాత్రము వెదక వలెను, ఎంతవఱకుఁ జదివెనో లోకాభిరామాయణపీఠికలో వివరింతుము, ప్రకృత మీయిసుకపాఁతఱపనిమండి యింతతో విరమింతుము, వీరియసత్యములను జూపుటకింతవఱకుఁ బెంచవలసి వచ్చినది గాని ప్రస్తుత మగువిగ్రహారాధనమునకును దీనికిని బొత్తిగా సంబంధమే లే దని మేమెఱుఁగుదుము.

ఇట్లు,

తిరుపతి వేంకటేశ్వరులు.

## ఆవశ్యకమైన సవరణలు.

కలికి, బోత్రవ, వేంకటేశ్వరు, పొల్లు, సాంగ, దొరకొంటి, ఎఱుగ, చుక్రోడ, పరుడు, సాకు, దిర్పవేం, ఆయాచోట్లం, గలస్వల్పవ్యత్యాసములును, అక్షరము లుండియు నంటని మఱికొన్నిచోటులును, యథోచితముగా సవరించుకొని, నీహిమ. సితకేశన్యాజ, అర్జునస్తను, క్రియలన్, పద్యపా, ఆకొండు, అపశస్సు, బోదల, పరులగుచే, అనుసితొద్ధిచోటులును క్రమముగా, నీమహిమ. సితకేశన్యాజ, అర్జునస్తున, క్రియన్, పద్యపాద, ఆడికొండ్రు, అపయశస్సు బోలదు, పరులగుటచే, అని, దిద్దుకొని, ఉపోద్ఘాతమునందలి 'పలుకులు' ప్రదర్శింప, లోనగు స్వల్ప వ్యత్యయముల నెఱంగి గ్రంథభాగమునం దుదాహరించిన శ్రుతిస్మృతిపురాణాదులు గాక గ్రంథవిస్తరభీతిచే వదలిన మఱికొన్ని ప్రమాణములను డజ్జీలవలనఁ దెలిసికొని నాస్తికమతఖండనప్రధానమును, ఇహపరలోకసాధనమ్మును, సకలశ్రేయోనిదానమ్మును నగునిందలిసారము నరయఁగోరుచున్నారము, మఱియు నిక్రింద నుదాహరింపఁబడు శశిలేఖలోని యంశములను పీఠికలోని 12వ పుట లోని 8, 9, 10, 11, పంక్తులకును గ్రంథములోని 61వ పుటలోని ౧౬౭, ౧౬౮, ౧౬౯ సంఖ్యలుగల పద్యములకును సంబంధింపఁజేసికొనఁ గోరుచున్నారము.

---

(1914 సం॥ నవంబరునెల 17వ తేదీ మంగళవారం శశిలేఖనుండి.)

### షష్టిపూర్తి, అవధానములు

ఈనెల 9- తేది సోమవారంనాడు చెల్లాయమ్మా రావు బహద్దరు వారి షష్టిపూర్తి మహోత్సవము జరిగినది... వెంకటరామకృష్ణకవులను, తిరుపతివెంకటకవులను అవధానములకు శ్రీ చెల్లాయమ్మారావువారు పిలిపించగా మొదట సమ్మతించిరి. అంత కార్యక్రమపట్టికలు అచ్చొత్తించిరి. ఏకారణము చేతనో రామకృష్ణకవులు వచ్చుటకు వీలులేనట్లు సూచనమాపింప నాకార్యక్రమపట్టికలు వదలి, తిరిగి కార్యక్రమపట్టికలు ముద్రింపించి;... 10- తేది తిరుపతి వెంకటకవుల శిష్యులలో నొకరగు బ్రహ్మశ్రీ, వేలూరి శివరామశాస్త్రిగారిచేతను అష్టావధానము చాల బాగుగా జరిగినది. రు 116లు బహుమాన మొసగిరి...అవధానులకు రెండు నూటపదార్లు బహుమాన మిచ్చిరి తిరుపతి వెంకటకవులకు వెంకటరామకృష్ణకవులకు సమావేశము కలుగుచున్నది. యెద్దియో వైచిత్ర్యముండునని అనేకయూళ్ళనుండి చాలమంది జనము వచ్చి... శ్రీ రాజా చెల్లాయమ్మా రావువారి వంటివారే పిఠాపురం ఆస్థానమునకు సంబంధించిన వారు పిలిపించినప్పుడు సభకురాని వెంకటరామకృష్ణకవులను, మరి యేరాజులు వీరికి తిరుపతి వెంకటకవులకును సమావేశముచూపించి సభ చేయింపగలరు. ఇంక యిట్టి వ్యూహ యెద్దియయిన ఎవరికి యిన నున్నయెడల అద్దిమానుకుందురుగాక. ఇట్లు,

తులశి, విశ్వనాథము,

శ్రీమత్పరదేవతాయైనమః.

# గీరతము, విగ్రహారాధనము.

"శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం, న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య శ్శుభ మస్తు నిత్యం, లోకా స్సమస్తా స్సుఖినో భవన్తు. ౧

శ్లో॥ కాలే వర్షతు పర్జన్యః, పృథివీ సస్యశాలినీ
దేశోఽయం క్షోభరహితో, బ్రాహ్మణా స్సన్తు నిర్భయాః. ౨

శ్లో॥ అపుత్రాః పుత్రిణ స్సన్తు, పుత్రిణ స్సన్తు పౌత్రిణః
అధనా స్సధనా స్సన్తు, జీవన్తు శరదాం శతమ్. ౩

శ్లో॥ మఙ్గళం భగవన్ విష్ణో, మఙ్గళం మధుసూదన
మఙ్గళం పుణ్డరీకాక్ష, మఙ్గళం గరుడధ్వజ. ౪

శ్లో॥ నీలాచలనివాసాయ, నిత్యాయ పరమాత్మనే
సుభద్రాప్రాణనాథాయ, జగన్నాథాయ మఙ్గళమ్. ౫

శ్లో॥ ఉపనయతు మఙ్గళం వః, స్సకలజగన్మఙ్గళాలయ శ్శ్రీమాన్
దినకరకిరణనిబోధిత, నవనళినదళేక్షణో రామః". శాం. శాం. శాం. ౬

## గ్రంథప్రారంభము.

ఉ॥ కర్ణమలప్రభూతమధుకైటభఘాతుకదుష్కృతఘ్నతా
దుర్ణయహారి శౌరిఁ దలఁతున్ మధుసూదను వేంకటేశ్వరా
ఖ్యార్ణసమాప్తవిద్యు రచితాగసు వేంకటరాము దుర్వచః
పూర్ణముఖాంతరున్ వినయపుంజసమంజసుఁ గా నొనర్పఁగన్ ౧

మ॥ సరియా నుత్తర మొందు లేమి ననురాచారుండవై వేంకటే
శ్వరునిం దిట్టఁ దలంచి స్వాంతగతవిశ్వాసమ్ముఁ బోఁ ద్రుంచి యీ
శ్వరదూరం బగుదుర్మతం బొకఁడు సంపాదించి యౌరౌర ? ము
ష్కరవాక్యమ్ములు వెళ్ళఁ గ్రక్కెదె కృతఘ్నగ్రామచూడామణీ. ౨

మ॥ అనృత మ్మన్న గుడమ్ము నీకు, గురుదేవామ్నాయనిందాప్తి జీ
వనమే నీకుఁ, గుమార్గవర్తన మనన్ స్వారాజ్యమే నీకు, ని
న్నన నేమున్నది ? జన్మకాల మటు సవ్యాసవ్యభేదమ్ములన్
గనఁగా నీక కలంచుచుండె నెటు శక్యం బట్టిచో నర్భకా. ౩

ఉ॥ వెంకనఁ దిట్టి పోయ నలవెంకనతోడ నభేద మొందు నీ
కంకెను రామకృష్ణులను నట్టులభేదము చేసి తిట్ట నే
జంకఁగ నేల ? కైత యది సాగదొ ? లేఖిని వ్రాయదో ? వృథా
పంకమునందు బ్రుంగుటకుఁ బ్రాజ్ఞుఁ డెవండు కడంగు నర్భకా. ౪

ఉ॥ ఏఁబది చెప్పి యుంటి “విఁక నేఁబది సెప్పఁగ నుంటి”నంటి వీఁ
డేఁబదు లెన్ని చెప్పఁగలఁ డిట్టియభేదము పట్టెనేని రా
శాబక ? యుద్ధరంగమున శాతకృపాణిక పాణి నూని దు
ర్ధీబహుశారికంఠములు ద్రెంచును ? త్రెంచుకొనం దలంచునో. ౫

శా॥ తిట్టన్ రాదని కాని యట్టి దొకసందేహమ్ము లేకున్నచో
నెట్టో చెప్పుము రామకృష్ణులకు నిశ్రేయత్వఁసిద్ధి; తి
ర్గుట్టన్ బొల్చెడి వేంకటేశ్వరున కేరున్ దోసమున్ హీనమున్
గట్టంగా వినఁ బోము కృష్ణున కటుల్ గాఁదెంచువా రున్నచో ౬

సీ॥ జారుం డనఁగ వచ్చుఁ జోరుం డనఁగ వచ్చు మానినమగఁడంచుఁబలుకవచ్చు
స్త్రీఘ్నుండనఁగవచ్చుగోఘ్నుండనఁగవచ్చుఁబసులకాపరియంచుఁబలుకవచ్చు
కల్లరీఁ డనఁగవచ్చుఁ గొల్లఱేఁ డనవచ్చుఁ బల్లెవాఁ డని చుల్కఁ బల్కవచ్చు
ఉత్తముం డనవచ్చు సత్తముం డనవచ్చుఁ బాలుఁబోతని నుల్క పలుకవచ్చు
గీ॥ చాకివాఁ డని యనవచ్చు నన్న "బొంగు", పెదవిఁ జేర్చిడివాఁడనివదరవచ్చు
ఏమనిన నేమి భక్తి యొకింతగల్గి, యేమనక యేమి యది లేని హీనజనుఁడు.

సీ॥ చెడుకంపు గొట్టెడిచేఁప నాఁ జెల్లదొ? తాబేలని వచింపఁ దప్పు గలదొ?
పంకానఁ బొరలాడుపంది నాఁ జెల్లదొ? అరమానిసి యటన్న నతుకదొక్కొ?
బలి నాశ్రయించిన పాఱువాఁ డన రాదొ? మాతృఘాతుకుఁ డన్న మాట తగదొ?
తండ్రిపో పొమ్మన్న ధన్యుండనఁగ రాదొ? త్రాగుఁబోతను మాట తగనిదగునొ?
గీ॥ తిండిపో తన్నఁ జెల్లదొ? మొండిజగ్గఁ, డన్న నరిగాదొ? కలికిగా నాడరాదొ?
అతని పూర్వోత్తరమ్ములనరసి భక్తి, గల్గియేమన్న దానఁగొంచుఁగలుగఁబోదు.

సీ॥ విధవవాజియటన్న బుధులొప్పరొ? విషాశ్రయుఁ డన్న నత్కవీశ్వరులు వినరొ?
ధీరహితుం డన్న సూరులొప్పరొ? యశోదా దారకుం డంచు వేదులనరొ?
నరకాభిగామి యన్న మహాత్ములొప్పరొ? స్థిరగతుం డనవిపశ్చితులు కనరొ?
హతశిశుపాలకుం డనరొకో విజ్ఞులు? గోత్రోద్ధరణుఁ డనుకొనరొ కవులు?
గీ॥ ఎందుఁ గురుకుల విద్వేషి యాతఁ డనఁగ, వచ్చు నీశునక మ్మనవచ్చు నిచ్చ
భక్తియొకింత యేనియుఁ బూనుకొన్న, వాఁడితరుఁ డే? యన్నను వమ్మునమ్ము

గీ॥ తల్లికి మగండు *లంజకుధవుఁడు నోట; మన్నుగొట్టుకొనినవాఁడు మామగారి
కొంప గూల్చినవాఁ డత్తఁ గొనరువాఁడు, లోనగు పదంబు లెన్నియు నేని గలవు

తే॥గీ॥ అన్నిపదములు భగవంతునందుఁ జెల్లు, నన్ని శ్లేషలు వానికి నన్యథా న
మంజసార్థప్రదము లయి మలయు వాని, పేరు ధరియించుచోటఁ జేకూఱు నెట్లు

తే॥ గీ॥ మంచిగంధపుచెక్కలనంచి రాన, భంబు లెటులట్లు యాభగవంతునాము
మందటును బేర్మి ధరియింతు రంతమాత్రఁ, దత్తదుచితంబులుగొ నాలుదవులఁబోవు

---

* లంజా, లక్ష్మీః, (ఏప్పి, నిఘంటువు చూ.)

క॥ తిరుపతి వెంకనయనఁగాఁ, దిరుపతివెంకనయె యనుచుఁ *దెగఁబొగడిరి కొం
దఱు; నీవో తెగఁదిట్టితి, విరుమతముల దేవతాత్వమే న న్నెనసెన్. ౧౩

ఆ॥ వె॥ హితుల సుతుల కే మహితుఁడవయ్యును నీవు, నన్ను దేవుఁ జేసినావుగాన
నతనియంశ మేదొ యధిక మందఱికన్న, నన్నుఁ జెందినట్టు లెన్న వలయు.

ఉ॥ తిట్టిన నేమి నీసుడువు తిట్లు మహాత్ముకు సాక్ష్య మిచ్చె నా
"రొట్టియ నేతిలోఁబడియె" రోసముతోఁ బని లేదు గాని నీ
పట్టినపట్టు తప్పు, పలుపావము లక్రౄతనం బొనర్చుచు
న్నట్టులు నాకుఁ దోఁచు నద యద్వైత శక్తికొలంది నందుచే. ౧౪

ఉ॥ ఏదియొ హేతు వుండవలె నించుక తిర్పతివేంకటేశు మ
ర్యాదకు దీఁడు పాల్పడుట యన్నది యూరక యెట్టులబ్బు? వీఁ
డేదె నవాఁడు? తిర్పతి మహేదెనవాఁ? డెటు లిర్వు రేకమై
రో? దురిత ప్రచారులకు నూరక గోచర మేల కావలెన్. ౧౫

ఉ॥ అందుకె కాదు పూర్వకృత మన్నది యొందులకేని తప్ప దే
వందయొ తక్రౄ నీసుడికి బద్ధుఁడు గాని విసేకి లేఁడ యిం
తెందుకు? నీవు దేవగురుహేళన సల్పుటకేని యేదియో
కందు పురాకృతం బొకటి కల్గియ తీరవలెన్ గుమారకా. ౧౬

ఉ॥ కర్మవశంబ కాక యిటుగాఁ దెగియింతువె? బుద్ధి యెప్పుడుం
గర్మము నంటి పోవు నది కార్యముచే ననుమేయ మయ్యె నీ
కర్మము త్రిప్ప నాతరము గాదని కొంత యెఱింగి యుండియున్
ధర్మము గామిఁ గొండొక వృథా ప్రలపింతు భవద్ధితార్థినై. ౧౭

---

* తిరుపతి వెంకటేశ్వర నామము తమకు సార్థకమేయగుచున్నది...ఇ
మ్మహాకలియందు దేవరవారు నామమాత్రముననే గాక...యు... ము...మూ...
మును... విచారించిన శ్రీ తిరుపతి వెంకటేశ్వరుని భాతిఁ జెలంగిరన్న నెంత
యు నొప్పిదమే యగుచున్నది..."

వేలూరి సుబ్రహ్మణ్యం, అమరవరం, భద్రాచలంపోష్టు; 4-8-13.

పరా:—ఈవిషయమున కెన్నేని యుత్తరములున్నను విస్తరభీ
తిచే నొకటి మాత్రమే యుదాహరించి యున్నకుంటిమి.

ఉ॥ కాన సమస్తమానవులు గర్మపుదాసులు, నిక్క మింత; య
ద్దానికిఁ దాననే యెటులొ దక్కెను దిర్పతివేంకటేశునా
మానఁ బ్రసిద్ధి చెందఁ గలమాన్యత నా, కిఁక నీకొకి దక్కె న
ద్దానను వేంకటేశగురుదైవతవైరకృతాపచారముల్. ౧౯

గీ॥ ఒకఁడు వేంకటరాముఁడింకొకఁడు రామ,కృష్ణుఁడీరీఁటిలోఁ గొంతగలుపుఁ జేసి
ప్రాఁకినారెట్లొ వేంకటరామకృష్ణ, పదవికీపాట్లుమాకుఁ జూపడవుత యా. ౨౦

ఉ॥ వేంకటనేతఁ దిట్టినను "వేంకట" నామము మోము ద్రొక్క నీ
వంక మడంచుచున్నయది బాలకి "వేంకటఁ" దీసికొన్న న
ర్థాంకము రామకృష్ణునిదె యా నొక "రామ" పదమ్ములోన మీ
రింక నడంగఁగా వలయు నిర్వురు భావుకు లెంత కష్టమో. ౨౧

ఉ॥ "వేంకటరామ"లోనఁ గల వేంకట శబ్దముఁ దీసి "రామకృ
ష్ణాంకములోని "రామ"పద మట్టులె యూడఁగఁ బీఁకి రామకృ
ష్ణాంకము దాల్చినన్ గురునియాకృతిఁ బేరునఁ దోఁపకుండు మీ
రింక నటుల్ పొనర్పఁ జను హేయపు "వేంకట" నామ మేటికిన్. ౨౨

ఉ॥ ఏయవి వేకిమో యొకరుఁ డెట్టులొ *"మీనములు సగిల్చి "పి
న్నాయన" యంచు బిల్చెనఁట నాయన చెల్లెలి, నట్లె వెంకనన్
బాయఁగఁ ద్రోచి నీవు గురుపట్టపుఁబీఠమునందుఁ జర్లనా
రాయణు నిల్పుటానికయుఁ బ్రజ్ఞలవింగను పట్టు నర్భకా. ౨౩

ఉ॥ ఏ యొక లేశమో నుతుపులే నిజ, మంతన నీకుఁ జర్లనా
రాయణుఁ డొజ్జయై యొకఁడు రాయియుటప్పయు నయ్యెనేమి? నన్
డాయఁగ వచ్చినప్పుడొకటన్ నను గాఁకరపర్తిఁ జర్లనా
రాయణుఁడే వచించెఁ జుమి యర్భకి తద్గురుతాల్పతాగతిన్. ౨౪

క॥ ఏకాంతగవరి దాత్మత, చేకొనియుఁ గురుని గాఁగఁ జెప్పికొనఁగ నా
నాకిది యక్కజమితని, నేకతనన్ ద్రోయఁగల్గి తెలిఁగిఁచ వనా. ౨౫

ఉ॥ వేంకటశైలదేవుసయి వేరము పట్టుటఁ జేసి వానిపా
వాంకము దాల్చు వెంకనయి నట్టిఁడ యయ్యెను కి బాగు బాగహో!

---

* "సీ॥ మేనత్తమొంటకి మీనమ్ములంటి చి పిన్నాయనాయని పిల్చినట్లు".

"వేంకట" యన్పద మ్మరిది, వీడుము దాని*నరిప్రతిష్ఠితం
కంకము పెట్టుకోఁదగని" యందురు పెద్ద లెఱుంగు మర్భకా. ౧౬

గీ॥ "కాలు పట్టుక పడలాఁగఁగాఁగడంగఁ, జూరుపట్టుక ప్రేలాడుతీరుదోఁచె
"బొంగదిబుజానఁ బెట్టుక పొమ్మ"టన్నఁ, "బోక పెంకన నీపేర దేఁకుఁగంటె.

ఉ॥ పేరది మార్చికొమ్మ పయి వేంకటనేతభయంబు నీకు దు
ర్వారము గాకయుండుఁ గులపద్ధతి మున్నుగఁ గొన్ని మార్పుకోఁ
గూరిన నీకుఁ బేరొకటి కొండొక మార్చిన నేమి పోవు? ని
స్సారపుఁ ద్రోవ ద్రొక్కెడవె? చాలు నిఁకన్ విడు మిదురంతముల్. ౧౮

ఉ॥ ఎట్టికులమ్మునన్ బొడమి తెట్టియపాత్రపుఁద్రోవఁ బావపుం
గు ట్టెగఁ బ్రాఁకుచుంటి విది కూడదు సూ! కసి గల్గెనేని నన్
దిట్టుము మిన్నకుండెదను దేవునిఁ దిట్టకు పెల్లలోకముల్
దిట్టి శపించు ని, న్వెంకట దేఁకుడు నందనుకొకు మర్భకా. ౧౯

ఉ॥ ఎందులకేని యొగపలె నెక్కడకేనియు "వీఁడె వీఁడె యా
నిందకుఁ, డంచు వ్రేలికొన నిన్ గనిపించుచు నొండొరుల్ పొరిన్
ముందర వెన్క నాడుకొన ముచ్చముడుంగుట యెంత కష్ట? మీ
నిందను సైఁచినన్ ద్రిభువనీపతి నిందను సైఁప రెవ్వరున్. ౨౦

ప రా:—చదువరులారా! ఈపైని, వెం॥ రా॥ ల॥ తిరుపతి వేంకటేశ్వరార్థ శతకమునుండి గొన్నిపద్యములనెత్తి చూపుచు వానికి సంబంధించిన మాసిద్ధాంతములను దెల్పుపద్యములు నెలకొల్పుదుము, వెం॥ రా॥ ల॥ యయుక్త ప్రసంగము సర్వమును జూడఁగోరువారు, వారియర్థ శతకము పూర్తిగాఁ జూడఁగోరుచున్నారము. తి॥ వెం॥

---

*"ఘోషవదాద్య స్త్వరన్స్థం...(అనరిప్రతిష్ఠితం)...నామకుర్యాదితి నామకరణ సంప్రదాయవిదో యాజ్ఞికాః.

(...సకలాంధ్ర జగమ్మున కీవ వేల్పువై వెలయఁగ లేదుగా...)

శా॥ నాకున్ దేవుఁడె నీకు దేవుఁడె సుమీ నాయన్న! వెంకన్న, యే
లోకుల్ వాసిని సన్నుతింతు రఘవల్లుల్ ద్రెంపఁగా; నాంధ్రభూ
లోకంబం దొకకొంత గాదు పదునాల్గున్ లోకముల్ గూడ న
య్యాకారాకారుని గొల్తు రేరొ విమతుల్ హీనుల్ జడాత్ముల్ వినా. ౩౧

(...ఏ రాజమహేంద్రి మందిరవరమ్మున నీకుఁ బ్రతిష్ఠ గల్గె...)

ఉ॥ రాజమహేంద్రమందిరవరానఁ బ్రతిష్ఠయె లేదుగాని మహా
రాజనతాంఘ్రి వేంకటపరాత్పరమూర్తికిఁ; *బీఠికాపురీ
రాజమహేంద్రమందిరవరంబునఁ గల్గిన పూజ కూడ నీ
కో జడబుద్ధి! సుంతయు నూహకు రా దది యేమికర్మమో. ౩౨

---

*(1910 సం॥ 1-2- సంచికలు ఆర్యమతబోధినినుండి )

## శ్రీతిరుపతి వేంకటేశ్వర మాహాత్మ్యము.

“శ్లో॥ స్రగ్భూషాంబరహేతీనాం సుషమావహమూర్తయే, సర్వార్తిశమనాయాఽస్తు వేంకటేశాయమంగళం.” (వేంకటేశ్వరస్తోత్రం)

ఈకలియుగములో వేంకటేశ్వరుఁడు ప్రత్యక్షదైవమై యున్నాఁడు. కావుననే పెద్దలు “కలౌ వేంకటనాయకః” అని నుడివియున్నారు. వేంకటేశ్వరుఁడార్తత్రాణపరాయణుఁడు. ఈతఁడు నతజనుల బాధలుమాన్ప, తిరుపతిలో వేంకటాద్రియందు వేంచేసియున్నాఁడు. నిక్కమైనభక్తితో నీదైవమునుగొలిచిన డింగరీంద్రు సర్వవిధములగు బాధలనుండియుఁ దొలఁగి సుఖపడుదురు. కావునఁ బ్రతివత్సరమును వేలకొలఁది భక్తులు తిరుపతివేంకటేశ్వరుల దర్శనమునకుఁ బోయి యార్తిరహితులై గతకిల్బిషులై తమతమ నిలయంబులకుఁ జనుచుందురు. ఇయ్యది యాస్తికులగు హిందువులకెల్ల బాగుగాఁ దెలిసిన విషయమేయైనను నిప్పుడు మనహిందువులలోనే కొందఱు క్రీస్తుమతవికారమగు బ్రాహ్మమతమును గల్పించుకొని యీప్రత్యక్షదైవతముయొక్క మహిమనుగూర్చి సందేహించుచున్నారు. సందేహించుటయే కాదు. భక్తిచే వేంకటేశ్వరుని సేవించు సాధుజనులఁ బరిపరివిధముల నిందించుచున్నారు. ఇట్టి వారికిఁ గూడఁ దన మహిమ బోధపడి వారు

(పామరులైన దానవులు బ్రహ్మరథమ్మును బట్టి దేవతాగ్రామణి వివె యుంచును ముఖస్తుతి సేయుచుందురు.)

ఉ॥ "పామరులైన దానవులు పట్టిరి బ్రహ్మరథం" బటంచు వా
నామము నెట్లు వ్రాసితి వనాథజనంబులు పట్టినప్పుడీ

---

కూడఁ దనభక్తులై తరింపవలెనను వత్సలత్వముచేఁ గాబోలు గాఢముగా నీబ్రాహ్మ్యమతప్రభ ప్రకాశించుచున్న బ్రాహ్మ్యసామాజిక శిబిరములలోనే తనదివ్య మహిమను శ్రీవేంకటేశ్వరులు చూపుచున్నారు. ఈనడుమనే యీక్రింది మహాద్భుతము జరిగినది.

పిఠాపురపు సంస్థానాధీశులై శ్రీవేంకటేశ్వర పాదభక్తులై యాస్తికశిఖామణులై కీర్తిశేషులయిన శ్రీరాజా రావు గంగాధర రామారావు బహదరువారి భార్యలలో శ్రీరాజా భావయమ్మారావుబహదరుగారనువారొకరు పిఠాపురపు సంస్థానాధిపతులయింటనే యున్నారు. వీరొక సంవత్సరమునుండి యజీర్ణవ్యాధిచే మిక్కిలి బాధపడుచుండిరి. ఏమితినినను ఇముడుటలేదు. మంచినీళ్ళు పుచ్చుకొనినను తత్క్షణమే వెళ్ళిపోయెడివి. దాన దేహము చాల శుష్కీభూతమై పోయినది. ఇప్పటి సంస్థానాధిపతులు తమ కామెయందుగల భక్తిచే ననేకవిధములైన వైద్యులచే వైద్యము చేయించిరి అలోపథీ, హోమియోపథీ, మున్నగు పథములెల్ల నయినవి. ఆయుర్వైద్యశిఖామణులగు పండిత, గోపాలాచారిగారిని చెన్నపురినుండి రప్పించి వారిచే వైద్యము చేయించినారు. కాని యేమియుఁ గార్యము లేకపోయినది. మానవప్రయత్నమంతయు నీవిధముగా నిష్ఫలము కాఁగా నప్పుడాసాధ్వీమణి తనకు దైవమే శరణమని నిక్కముగా నమ్మి తమయిలువేల్పగు వేంకటేశ్వరుని "అన్యథాశరణంనాస్తిత్వమేవశరణంమమ" యని యంతరంగమునఁ బ్రార్థింప మొదలుపెట్టినది. భక్తవత్సలుఁడగు వేంకటేశ్వరుఁడు తన్నే నమ్మిన యీభక్తురాలిపైఁ గరుణకలవాఁడై యొకనాఁడామెయందావేశమై "నాకొండకువచ్చి నన్నుదర్శించినయెడల నీరుగ్ణత నివారితమగు" ననిపలికినాఁడు. అప్పటికి వ్యాధి మిక్కిలి హెచ్చుగానున్నది. కొండకువచ్చెద నని మ్రొక్కికొనినది మొదలు వ్యాధినివారించు నని వేంకటేశ్వరులు వచించిరి, ఈవార్తను పిఠాపురపు సంస్థా

వేమఱితోఁ గొఁకి బ్రహ్మరథ మెవ్వరు పట్టిన సార్థకంబొ వా
రే మఱి పట్టి రూరకరు లేడ్చి కృశించిన నేమగున్ సుతా. 33

చ॥ ధనికడ దాస్య మూనుసుక దానరి వేంకటనాథుపాదపం
దనమున దాస్యమల్ నలుపుదాసులు పామరు లంచు దూఱుటల్

---

నాధిపతిగారికిఁ దెలిపిరి. వారు బాధనివారణమగు నెడలఁ దప్పక యట్లు మ్రొక్కుఁ
గొనవలసిన దేయని మిక్కిలి సరసముగాఁ బలికిరి ఆమెయందుఁగలభక్తిచే వా
రా మ్రొక్కును జెల్లించుట కంగీకరించిరి. వారిమాటపై యాసతి యట్లు మ్రొక్కుఁ
గొనినది. అదియేమియద్భుతమో! ఆ వేంకటేశ్వరుని ప్రభావమెట్టిదో! గాని మ్రొ
క్కుఁగొనిన దాదిగా నారోగమంతయు మటుమాయమై పోయినది. తినిన పదార్థ
ములెల్ల వెళ్ళిపోకుండ నిముడఁ జొచ్చెను. ఈశుభవర్తమానము సంస్థానాధిపతిగా
రికిఁ దెలుపఁగా వారాశ్చర్య నిమగ్నులై రఁట! ఆమె భుజించువేళఁ దామచ్చట
నుండి భుజించినపిమ్మట గంటవఱకును 'నచ్చటనే యుండి తినినపదార్థమిముడుట
ను గని యామెను వెంటనే మ్రొక్కుకొనినప్రకారముగాఁ దిరుపతి పంపించిరి.
ఆమె తిరుపతివెళ్లి స్వామిని దర్శించివచ్చెను. ఇప్పుడారోగ్యస్థితియందుండినది.
ఇక్కడ నామెభక్తి, శ్రీవేంకటేశ్వరుల మహిమ, శ్రీపిఠాపురపురాజుగారి సర
సతయు, చాల వర్ణనీయముగా నున్నవి. నిక్కమగు భక్తి యెన్నఁటికిని వృథా
గాఁబోదు. "సర్వార్తిశమనాయాస్తు వేంకటేశాయ మంగళం"

---

(1911 సం॥ 1, 2 సంచికలు, ఆర్యమతబోధినినుండి)

(వేంకటనాయకుని మహిమ.)

కలికాల దైవతమగు వేంకటనాయకుఁడు తన మహిమనంతనునిప్పుడుపిఠా
పురపు కోటలోఁ జూపుచున్నాఁడు. కీర్తిశేషులగు వెనుకటి పిఠాపురపురాజు
గారి రాణులలో నొకరు బహుకాలము తీఱనివ్యాధిచే బాధపడి తుదకు వేంక
టేశ్వరుని దయచే నారోగ్యస్థితి నందెనని వ్రాసియుంటిమి. ఈసాధ్వి కీనడుమమ
రల రుగ్మత కలిగినదఁట. అంతదానికిఁ గారణము నారయఁబోఁగా మరలనామె
యందు వేంకటేశ్వరుఁడావేశమై యిప్పటి రాజుగారికిఁ బుత్రలాభము కలిగినప్పుడు
తనకు 1116 రూపాయలముడుపు చెల్లింతుమని వాగ్దానము చేసియును జెల్లింపనందు

కనిన వివేకి నైఁబడు వికావికనవ్వు "నహో! ధనంబు* దం
ధన మని తిట్టుఁ బామరులు దరిద్ర్యపుదాసు లౌరుల్ వివేకులే. ౩౪

ఉ॥ మూఁతున కత్తు పేరిడి రగుల్కొనుకోపముకల్మిఁ గుంపటన్
బాఁతినరీతి నెందులకొ పాడునుడుల్ జగదీశుఁ బల్కెనీ
వాతివివేక మే మనఁగ వచ్చుఁ గుమారి విభుండు నిన్నెటో
నీతికిఁ ద్రిప్పి దోసము గణింపక నాకయి ప్రోచుఁగావుతన్ ౩౫

మ॥ "గురులన్ దూఱుటతప్పటంచు సుజనుల్ గొండాడ" లెక్కేమి? దే
వర నే దూఱెద నే" నటంచుఁ గవితన్ బాలించునీతెల్వి కె
వ్వరు శోకింపరె? నీకు శ్రీయ మెటులో ప్రాపించుతన్ వేంకటే
శ్వరుఁడే నా కయిప్రేమఁ జూపుచు భవద్వాచాలతల్ సైఁపుచున్. ౩౬

సీ॥ వేంకటేశ్వరుఁడు నీవెకలితనం బోర్చి రక్షించుఁగాక మాపక్ష ముండి
యతనిదేవేరి మహాలక్ష్మి పతికోప ముపశమింపించి నిన్నోముఁగాక

---

న నీరోగము మరల నంకురించెనని నుడివెనంట. ఆపలుకుల నిప్పటి రాజుగారాలించి జరిమానాసహితముగా 1116రూపాయలను వేంకటేశ్వరులగుడికిఁ బంపఁగానీస తీమణి రుగ్మత్త్వయంతయుఁ దృటిలోనివారితమయ్యెనంట! ఆహా! వేంకటేశ్వరుని మహిమ చాలవర్ణనీయముకదా. నిక్కముగ భక్తికలచోట దైవమహిమ కానిపింపక పోదు. (శ్రీవేదాంతదేశికస్వామివారిశ్లోకములు)

*శ్లో॥ శరీరపతనావధిప్రభునిషేవణాపాదనా,
దబింధనధనంజయప్రశమదం ధనం దంధనం
ధనంజయవివర్ధనం ధన ముదూఢగోవర్ధనం
సుసాధన మబాధనం సుమనసాం సమారాధనం. ౧

శ్లో॥ కాచాయ నీచం కమనీయవాచా, మోచాఫలస్వాదముచా న యాచే
స్థితేఽ కుచేలే శ్రితమాకుచేలే, దయాకుచేలే ధనదకుచేలే. ౨

శ్లో॥ శిలం కి మనలం భవే దనల మౌదరం బాధితుం
పయఃప్రసృతిపూరకం కిము న ధారకం సారసం
అయత్న మలమల్లకం పథి పటచ్చరం కచ్చరం
భజన్తి విబుధా ముధా హ్యహహ కుక్షితః కుక్షితః. 3

ఆ దేవు రెండవపైదలి భూదేవి క్షమ నిన్నుఁ జూచి శ్రియ మిడుఁగాక
యతనిప్రేముడిచాన యాత్మజ బుద్ధి నీపై నుంచి నీల కాపాడుఁగాక
తే॥ గీ॥ అతని కావాన మగు వేంకటాచలంబు
నీదొసంగు లడంచి మన్నించి "వేంక
టతి" యనెడుమాట సార్థకగతి నెసంగ
సదృశముఁ బొందుటకు నిన్ను సాఁకుఁగాక. ౩౭

("దేవురుగొట్టువై బయలుదేఱుదు తిర్పతివేం...")

ఉ॥ "దేవురుగొ" ట్టటంచు నలదేవుని దిట్టెడినీదునాలుకన్
శ్రీశుఁ డల్గకుండుత న్నసేవ యొనర్చెడి నాకునై నదా
నీ నెటు ప్రేలినన్ నయిచి నీకు శుభం బొడఁ గూర్చి నన్ను సం
భావన సేయుతన్ జగతిఁ బండితమండలి మెచ్చునట్లుగన్. ౩౮

మ॥ "పగనైనన్ వగనైనఁ బ్రాణభయమున్ బాపించియైనన్ సదా
భగవన్నామ మెదం దలఁచుటయపోని భాగ్యంబు; ముక్తుండు వాఁ
డగు" నంచున్ వచియించు గ్రంథములు; నీ వద్దేవు నిందిట్టియే
నిగడింపం గల వమ్మహాత్మ్యపదము న్నిక్కమ్ము సుమ్మర్భకా. ౩౯

మ॥ "చిరకాలమ్మునఁగాని భక్తిమెయి వాసిం గొల్చి పొందంగ నే
రరు తద్దేవునిపాదదర్శనము; వైరం బూనుచో శీఘ్రమే
యగయం జాలుదు," రంచు విరిదు మది తథ్యమ్మెన్నచో నీకగున్
ద్వరలోఁ దిర్పతివేంకటేశపదపద్మప్రాప్తి యాత్రారతిన్. ౪౦

(నీ।వదివఱకీశ్వరుండవఁట?...నీకొకయయ్య.. వైష్ణవంబిడిసవాఁడఁట)

మ॥ హరుఁడే కాని యలవేంకటేశ్వరుఁడు ము, న్నట్లయగుంగాక నో
రయుగన్ దిట్టితి రుష్టుఁ డయ్యె నతఁ; డీయత్యాహితం బాఁగ నీ
గురుముఖ్యుండె గలండు దేశికుని కగ్గున్ గట్టి గుప్తత్వమున్
బొరయన్ జేసెద వేది దిక్కు? * శివుఁడున్ బూనండ యిప్పట్టునన్. ౪౧

మ॥ హరుఁడే దేశికునడ్డఁ జాలఁ డనుచో నన్యామరశ్రేణికిం
దరమే? వాగలయంశ మింత గలధన్యమ్మన్యసంసారు లె

---

శ్లో॥ * శివక్రోధాద్గురుస్త్రాతా, గురుక్రోధాచ్ఛివో న చ। (గురుగీత)

వ్వరి కేనిం బరమేశ! శరణ్య మందిరా వార్ధుత్తు నీవేంకటే
శ్వరుఁడే సూరియలవేంకటేశుఁడును గావన్ లేఁడ యెప్పట్టునన్. ౪౨

ఉ॥ "దేవుఁడె లేనిమానిసికి దేశికుఁ డెక్కడినుండివచ్చు",నం
చీవల నింత కాలమున కించుక బోధకు వచ్చె మేలు! నీ
చేవ, నెబాసు! నీపదను, నీ! వహవా! భవదాస్తికత్వ, మీ
త్రోవను బోవుసాహసికి ద్రోహము చేయఁగ రాని దుండునే. ౪౩

ఆ॥ వె॥ "అమ్మ చెవులు ద్రెంచు నమలాత్ములకు నెందుఁ
బిన్న తల్లి చెవులు బీఱపూలుఁ
గావు" దేవుఁ డిట్టుగదు సుమానిసి కుపా
ధ్యాయుఁ డిట్టు లెంత తప్పిదంబు. ౪౪

(రాతికి అప్పుకు మ్రొక్కఁ జెల్లునే)

చ॥ తొలి నతఁ డీశ్వరుం డగుచుఁ దోఁచియు వేంకటనప్రశక్తిఁ జె
న్నలరెను వెంకటేశుఁడుగ; నజ్ఞులగజ్జుల కేమి సోమయా
జులు మును గొల్చువేల్పువలెఁ జూ మ్మతఁడో హరియంచ్ హరుండు; మూ
ర్ఖుల కతఁ డొక్కఁడాయియు నసున్ దలదిమ్మ వదల్చుపట్టునన్. ౪౫

ఉ॥ రాతిని దిట్టి తా "నొకయరాతిని దిట్టితి"నంచు నెంచు నే
నీతనయుండు; వాఁ డొకట వేరను భారము గాఁగ నెత్తితో
రాతిని బిట్టు మట్టియు "న రాతిని మట్టితి"నంచు నెంచుఁ జూ
మ్మో తనయా! వివేక మిటు లూరుచు నున్నది నాఁడు నాఁటికిన్. ౪౬

ఉ॥ రాతి కరాతి వైతి వలరాతిని దేవుఁడె యున్న చోఁ బురా
రాతి కరాతి వైతివి భరం బది హైమయిఁ బోవ దమ్మ రా
రాతి కరాతి వైతివి పురాతనవిజ్ఞులు రోసినట్టి దీ
భూతిమతంబు; దీనఁ బరభూతియు వక్త్రవిభూతియున్ జెడున్. ౪౭

చ॥ తిలకము లేని మోము పితృదేవత లాదటఁ జూచి "యక్కటా!
తిల+కము మాకు నున్న" యని తిట్టి శపింతు" రటం చెఱుంగ రే
యలఁతులు; వారి త్రోవఁబడి యర్భకి! చక్కనియన్వయంబు తి
ప్పల కెరఁ జేసి తంచు వగవన్ వలసెన్ దెలిసెన్ భవద్గతుల్. ౪౮

---

తిల×కము, తిలోదకము,

(దేవుఁడవౌదువేని... వేంకటేశ్వరా)

ఉ॥ "దేవుఁడ డౌదువేని" యని దిట్టతనాన నెదో వచించి తా
దేవుని కింతమాత్రమునఁ దీవ్రత పుట్టదు ముందు ముక్కిడీ
ల్మావెనుకన్ నిరాదరణ కగ్గము గమ్మవు డేమి యౌనొకో యా
దేవునిదేవతాగరిమ తెల్ల మగు న్నిముసమ్ములోపలన్. ౪౯

శా॥ నేనే యించుక చర్చ చేసితిని నీనేరంబు వారింప; నీ
వేనూరో యెర వొందు తెచ్చికొని యెంతేఁ బ్రేలు మావేంకటే
శానుం డీయుఱుఫుల్ గణింపఁడు శిలాసౌజన్యమే చూపు నీ
పై; నేమందువొ?* "యాదృశీ" యనెడివిద్వద్వాణి దుర్వాణియే. ౫౦

(మహమ్మదు విగ్రహపూజ గాదనెన్)

ఉ॥ స్వచ్ఛపువంశమున్ గణన సేయవు పెద్దలమాట లెక్కఁ లే
దిచ్ఛకు వచ్చినట్టులుగ నేదియొ గ్రల్లదము ల్లిఖించి యే
మ్లేచ్ఛమతంబొ పట్టి పయిమిక్కిలి దేవునిఁగూడఁ దిట్టి నం
వచ్ఛకలంబుకోన మిటు పాటువడం దగునే కుమారకా. ౫౧

(విగ్రహారాధన సేయరెవ్వరు)

ఉ॥ విగ్రహమున్ ద్యజించి గురువిగ్రహమున్ దల కెత్తికొంటి నీ
కాగ్రహచార మెట్లయిన నావలకున్ జనదయ్యె నిన్ను నే
దో గ్రహ మెండు చెడ్డదయి యోగ్యతకుం గడు దవ్వొనర్చె నీ
వాగ్రహతృప్తి కీమతము నందితి వంతయు నే నెఱుంగుదున్. ౫౨

(శంకరపాదుఁ డర్చకోపాసన నీసడించెను)

ఉ॥ కావలె భార్య, పుత్రులును గావలె, ద్రవ్యము గావలెన్, మఱిం
గావలె సౌఖ్యముల్; మఱియుఁ గావలెసర్వము, విగ్రహమ్ము పోఁ
గావలెనే కుమార? సరిగా విను "విగ్రహపూజనమ్ము మూ
ర్ఖావళి" కందు వేని యెటు లార్యులు శంకరముఖ్యు లొప్పిరో. ౫౩

* శ్లో॥ యాదృశీభావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ.

(వ్యాసమతంబు... నేను క్రొత్తగాఁ జేసినదాని గాదిది)

ఉ॥ వ్యాసులవారు సూత్రముల బ్రహ్మముఁ దెల్పి పురాణమందుఁ ద
ద్భాసురచిద్విలాసములభంగులు దెల్పినవారు; సూత్రవి
న్యాసము చూపి తర్కగలసంగతులన్ దృజియించువారు స
న్న్యాసులు, భ్రష్టులౌదురు గృహస్థులటుల్ చరియింపఁ బూనినన్. ౫౪

ఉ॥ అన్నిటికేక వాక్యతగ నారసి చూచిన విగ్రహంబు సం
పన్నగృహస్థుకోసమనుభావము దేలెడి నిర్గుణాత్ము నై
క్లైన్నఁగ నేర్చు! వీఁడు గుణమే కడుముఖ్యముగాఁ జెలంగు నీ
సన్న్య యెఱుంగ రూరకయ జందెము ద్రెంపెడిగేస్తు లర్భకా. ౫౫

ఉ॥ వ్యాసులు బ్రహ్మముం దలఁచి యాతని విగ్రహరూప మెంచెదో
రోసముఁ బూని తిట్టు మనిరో! విని రోయుదు రిట్టిత్రోవ జి
జ్ఞాసువు లర్భకా! యిటులు కానరకూనరబోధ సేయుఁ డా
వ్యాసుఁడు దీని నింక నొకవ్యాసు నుపాసితుఁ జేసి నేర్చితే ౫౬

ఉ॥ వ్యాసమతమ్ముఁ బట్టి యలబ్రహ్మముఁ గొల్తువుగాక యేడ దీ
మాసుమతంబు? దేవగురుకోపమహాపదవాప్తసర్వస
న్న్యాసకృతంబు; నీపలుకు లర్థములేని వపార్థపర్గనా
ఖ్యాసపువ్యాసముల్ గిలుకువారలకాఱులసారముల్ సుమీ. ౫౭

శా॥ వ్యాసుం డీమత మొప్పెనే? కటకటా! వ్యాసాశయం బెల్గునే? స
న్న్యాసుల్ వోవుపథంబు గేస్తులకుఁ గా వ్యాసుండు శాసించునే?
దాసీదాసకళత్రపుత్రవితతిన్ దౌదవ్వులం దోల కే
లా? సంసారికిఁ గర్మబంధ మది వాలాయమ్ము డీ లయ్యెడిన్. ౫౮

ఉ॥ శంకరు లొప్పినారు మతషట్కము; విగ్రహపూజయందు ని
శ్శంకమె షట్కముల్; జడులసంగతి నివ్వటియట్టి పాపపుం
బంకముగా జగంబు నిలుపన్ గమకించినయాచార్యుఁ డాతఁ డీ
శంకరుఁ బోఁడు వ్యాసమతసర్వరహస్యవిదుండు గాఁడొకో. ౫౯

క॥ శంకరమతమ్ము గా దిది, సంకరమత మైన నగును శంకరుఁ డెట్లా
శాంకరిని బీరమున ని, శ్శంకమ్మగ నుంచి పూజ సల్పెఁ గుమారా. ౬౦

మ॥ తల బోడిం బొనరించి జందెములు తద్దం ద్రెంచి "సన్న్యాసిపో
కలు గాఁ బోదు" మటంచు రెవ్వరలవా రక్కంజాత్ములకే వీడరే
తలఁపుల్ మానరు "దేవళం" బనిన నిందల్ సేతు రీచొప్పుపో
కలు నీ కేగతి నబ్బెఁ జెట్టుతుదకున్ గార్హస్థ్యసంచారికిన్. ౬౧

శా॥ ఏకర్మమ్మును వారు మానరుసుమీ! యాకర్మమే తక్కఁ; నీ
వీకర్మం బన నేమిగాఁ దలఁచెదో? యేకర్మ మార్యుల్ బుధ
శ్లోకుల్ శ్రీకరు లప్పదీక్షితముఖుల్ శోధించిరో వేదవి
ద్యాకంజాతభవావతారు; లది యేతచ్ఛబ్దబోధ్యమో. ౬౨

శా॥ జ్ఞానప్రాప్తి కనేకమార్గములు విజ్ఞానుల్ ప్రసంగించఁ
యా జ్ఞానంబాత్మని కిన్ని మార్గములు తుల్యంబుల్ సుమీ! విగ్రహా
ధీనుల్ గొంటె యీ గల్గుమాత్రమున నే దేశంబు గోసెత్తెనే?
జ్ఞానం బారక కల్గునే? యదియు నంగ ల్గమ్ము క్రయ్యమ్మొకో ౬౩

మ॥ ఎచటన్ డో నొకక్కని కబ్బఁగాక శ్రమ లేకే జ్ఞానసంపత్తి; యిం
కవనిన్ డక్కిన వారలెల్లరును నష్టౌవారె? యవ్వారికై
శివవిష్ణ్వాద్యుమముల్ చెలంగుచు మొటల్ శిష్యుండు నీ కొప్పనీ
యవివేకంపు మతంబు; దేవగురు సంధానంద సంధాయియై. ౬౪

ఉ॥ వేదములందు లేదనుచు విగ్రహపూజన మొప్పరంటి? యా
వాదులు గొంద; రయ్యదియ వాస్తవమందము మూఁడుపూటలున్
సాదము మెక్కి - తుల్కఁ డని సారెకు వేదము లేదచ్చుచున్నవే?
లేదట భుక్తికిన్ విధి; లెక్కనుగా దది మానరాదొకో. ౬౫

శా॥ ఏమీ? వేదము నంతమున్ దోసియే యీమెట్ట వేదాంతపుం
బూమె ల్వ్రాసెనె? దీనికిన్ ఫల మెందో పోనిమ్ము; కొంజింత మా
ర్యామోదంబది తప్పిపోవుట, యుపాధ్యాయాగ్రహోపాదగ్రసం
గాగ్రహగ్రంథము నెత్తిపై బడుటయుం గాకన్యమిం గల్గునే? ౬౬

చ॥ తిరుపతివేంకటేశ్వరుని దిట్టితివే యను మట్టితిట్లమున్
దురకలు దూదెకుల్ మఱియుఁ దొల్లిటి పెద్దలపాద్దు లెట్టిపో

యెఱుఁగని మోటుకుల్ గద సహింతురు వీరలమెచ్చ నక్కట-వీ
శ్వరులకు వారిశిష్యుల కనర్హ మెఱుంగుఁడువో యెఱుంగవో. ౬౭

చ॥ ఇతరకులస్థుఁ డేమతము నేని గ్రహించిన నంత నష్టి లే
దతులము బ్రాహ్మణాన్వయమునం దుదయించి పితామహాదులున్
బితరులు వోవుమార్గములు విప్పిగ నెంచి స్వతంత్రులై శ్రుతి
స్మృతిధృతిదూరమైన గతిఁ జెందిన వారియవస్థ శోచ్యమౌ. ౬౮

క॥ రామానుజాదు లందఱు, నీమాత్రము తెల్వి లేకయే శ్రీగహాళ్వా
జామంత్రము లొప్పిరిగాని, యేమీ సాహసము తుదకు నిందు దిగితివే. ౬౯

(సలాముఁ జేసి గుడిదూరెదు తిర్పతివేంకటేశ్వరా!)

చ॥ లలి మన వెంకటేశుఁడు "సలామిడు" నంటి "సలాం" పదమ్ముచేఁ
దెలియఁగ నయ్యె 'మల్కా' కని; దేవుఁడు వానికి నల్గఁడే చుమీ?
"మలక పదమ్ము సాచి తను మట్టుడు నర్భకుఁ గొట్టె దేవి" యన్
పలుకు లెఱుంగవే తనయ? భక్తులతోఁ బనియేమి సామికిన్. ౭౦

(తలఁకుచు...దండము పెట్టఁగవచ్చువారినే తలగొట్టిగించి...చెప్పుతో ...గొట్టెదవు)

చ॥ తలఁకెడివారికే విభునిదండన, "కీనుఁగుఁ జూచి భీతిమైఁ
దలకెడిమానవుండె యొకతప్పన ముప్పన కగ్గమౌనుఁగా
కలగజరాజుమార్గమున నట్టె చలింపక యుండుతాటియా
కులచెడుచెత్తముక్కలకుఁ గుంజరరాడ్భయ మేడ దర్భకా. ౭౧

చ॥ అపురపి విచిత్ర, మెంతటియనార్యమొకో కలి, బ్రహ్మశక్త నం
భవులకునంటివి మల్కా*యపాత్రపుఁగూఁతలు గీతలంటివి హా
శివశివ! రామరామ! హరి! శిష్టవిగర్హిత మైనమార్గ మిం
దవిలిన శిష్యునిన్ మనిచి ధర్మ్యపథమ్మునఁ బెట్టబోవరే. ౭౨

---

(*రద్దేహిందూనుండి.)

సీ॥ కోతిరూతంబైన బోతుహనుమంతునూ వేపార్లు దైవమని వేడుకొనిరి,...
అడ్డబొట్లందరూ "హరాహరా, బల్కి-రి సుద్దబొట్లంత హరి పెద్దయనిరి,...కొం

శా॥ సారాచారవిచారదక్ష మగువంశమ్మందు జన్మించి ని
స్సారుల్ మల్కులు వోవుమార్గముల నిచ్చల్ సంచునీచైదిచే
ధీరుల్ దూఱక యుందురే కటకటా? "దీన్ మహమ్మదు" వారికిన్.
వీరల్ దాసులు, వారిబాగ తుద కబ్బెన్ వీరి కంచున్ సుతా?. ౨౩

(లభించినమాయకీర్తికిన్ భంగమువచ్చె నీహిమ పాడ్వాడె)

చ॥ తిరుపతివేంకటేశ్వరుని దేవళ మూడినమీఁదఁ గాని యీ
తిరుపతివేంకటేశునిప్రతిష్ఠకు భంగము శేమి తేలె నెం
దఱు మలకల్ పరిత్యప్తపడి తర్విన్విన పిమ్మటఁగూడ దేవళా
లూగుగక నిల్చియున్నయవికాలా విని యుండవు గాక యర్భకా. ౨౪

(ముంగలవారు...దైవ మటంచు నిన్ గొనియాడువార లవి నేఁ
టికి బూటక మయ్యె)

చ॥ ఎఱిఁగియు సూర్వ లేసజడు లేవిడె ప్రమోఁగినయంతమాత్రనే
"తిరుపతివేంకటేశ్వరుప్రతిష్ఠకు భంగము గల్గె" నంచు నీ

---

టెలందరుగూడి కృష్ణు డనిరి...॥ ౮॥ సీ॥...పంచితము పేడలే బహుశుద్ధి అనుకొని యిల్లువాకిళ్ళెల్ల చల్లుకొనిరి,...భగవతాభక్తులు బారుగా చూనుకొని విగ్రహపూజలే యిష్టమనిరి, మలమూత్రసేవ దోషములు తీర్చవనుకొని పేడవుండలు పంచితాలు తినిరి...శిలలు బొమ్మలు మిమ్ము రక్షించగలవా ... ౧౦॥ సీ॥ పార్వతీదేవిపై భస్మాసురుడు మోహించి దాని మొగునిని చంప తరిమినాడు, ... యింతనుండల బోతును యీశ్వరుడనక, కొల్వవలెనయ్య అల్లాను క్రమముగాను। ౧౬॥...సీ॥... గీ॥ ఖిడియపడరయ్య దైవము కు ర్కుయగయ్య. ముద్దిపూజలు యిఖనైన మానివేశి, ...౧౯॥ సీ॥...భాగవతమును బట్టి పలుగ కృష్ణుని చరిత నిజముగ వాసితినయ్య సుజనులార,...౩౦॥ సీ॥ రామాయణమురంకు భారతంబేబొంకు గొల్లభాగవతంబు పొల్లు గనుచు,... తే॥ ఇహములో నొక ఖురఆను హెచ్చయనుచూ, సత్యపురుషులు చెప్పిరీజగతియందు ...॥ ౩౧॥ సీ॥... మొహమ్మదు.. దేవతులనైననూ...రాళ్ళనైనా, పూజించకూడదని బోధించి చెప్పినామాన లేదు,...॥ ౩౨॥ సీ॥ కుడిమరా గ్రంథమే ఖురఆను ఘనముయా యితరగ్రంథములన్ని యెడమనుంచి,...॥ ౩౬॥

వఱచె దుపాంగమై "జలధి యంతయుఁ గల్లనుకోకు మయ్యని ద
క్క్రిగతినేమి యడ్డు భుకప్రకర ప్రకటారవార్భటుల్ ౭౫

శా॥ అబ్బాయీని నిను వంటివాఁడొకఁడు మర్యాదల్ దిగం ద్రావి యే
కబ్బంబో యొకఁడల్లినంత నది నిక్క్రంబై జగజ్జాలముల్
తబ్బిబ్బైనను బోనికీర్తి గలభూధ్రిస్వామి కెగ్గౌనని యే
మబ్బాని సూర్యుని బుగ్గిచేనడఁచు దేవయ్యల్ ధరన్ గల్గిరే. ౭౬

ఆ॥వె॥అర్థశతకమ్ము తుదకు ననర్థశతక, మగును సంపూర్తిఁ జెందినయట్టికతన
నప్పుడును గూడ నీజోలి కతఁడు రాఁడు,భయపడకతక్కసగ మెట్లొ పాడుమబ్బ

ఉ॥ "తీతువుపిట్ట యభ్రిము క్షితిం బడకుండఁగ నాఁగునంటని విం
టేని తనయాని యటుల్ సుమి నగేశుయశం బది వోక యుంటకై
కైతయొకింత దాఁతు ననుగర్వపుఁ బ్రిల్లవముల్ యథార్థమా
ఖ్యాతియ యేని దుర్భగులకాలు లుదాని నడంప నేర్చునే. ౭౭

(నీకుఁ గలట్టిపాృధిమం బందఱులోన మెచ్చు కొనునట్టియకా
లము సంభవించె)

ఉ॥ ముందఱమెచ్చు మెప్పు లవి ముప్పలుగా నెఱుఁగం దగున్ యశం
బందఱు లోన మెచ్చుకొనినప్పుడ యా నెటువంటిపందను
న్ముందఱ మేల్ బళీని యనియు మో మటుత్రిప్పి" యపాత్రుఁ డీతనిన్
గందుమయేని పాతకము గల్గు" నటందురుగాదె పుత్రికా. ౭౯

ఉ॥ చిందులు ద్రొక్కి "నేను గురుశేఖరుఁ దిట్టుట కిట్లు దేవతా
నిందకుఁ బూనుకొంటి" నన నీకడనే "సరిగా" దటండ్రు పోని
కొందఱు, కొందఱోని మొగము కొండొక ద్రిప్పినమీఁద నేమిగా
నందురొ నీ వెఱింగినరహస్యమె నే వచియింప నేటికిన్. ౮౦

ఉ॥ మానసమే ప్రధాన మగు మానిసి; కందలిభక్తి భక్తి, యం
దూనినపూజ పూజ, యది యొప్పినమె చ్చది మెచ్చు, దాని కిం

---

సీ॥...గోమాంసములుమాకు గోమయం బేమీకు పాలుమాకును పంచితాలుమీకు॥...
ర.అ॥సీ॥...గీ॥శంకరాచారి చేసె మీసంకరంబు,...ర॥...॥(ముక్తికిముక్తినకలు)

మైనది యింపు. దీనికి సమస్తజగమ్ములను సమ్మతించు, నీ
మానసమేని మొప్ప నది మాత్రము బ్రహ్మ సృజింపకుండె నే. ౮౧

మ॥ మునుకొన్నాళ్లు త్రిశుద్ధిగా సతత మమ్మూర్తిన్ బ్రశంసించి నేఁ
డనిశమ్మున్ మది నెంచుచున్ బయికి నన్యాయమ్ములన్ గిన్క యీ
యనయ మ్మూరికొ కట్టి పెట్టెదవె? నీయాంతర్య మట్లైనఁగా
కనఘుల్ తక్కిన వారి కట్లగుట కేమాశ్చర్యమెంతం బర్భకా. ౮౨

(నవ్యులు నీవు ద్వైవత మన న్నగువారలు)

క॥ నవ్యుండు గాఁడె శిష్టా, కవ్యగ్రణి హనుమదాఖ్య గలబుధుఁ డెటు సం
స్తవ్యుని గవేంకటేశ్వరు, నవ్యయు నుతియించెఁ జెప్ప మర్భక? వాకున్. ౮౩

---

(1914 సం॥ ఫిబ్రవరి అభినవసరస్వతినుండి)

# తిరుపతి వేంకటేశ్వర తత్త్వము.

చ॥ "తిరుపతి వేంకటేశ్వరుఁడు దేవుఁడు కాఁ"డని తిట్టుచున్న యా
పురుషులపై తముఁ నుడువుమాటలు కట్టినటుల్ పొనర్చి నీ
గిరికరు దేర బుద్ధిగొని గించి పదంపడి చెప్పదెబ్బ లే
ద్దెటు నరాధశిక్షగ విధించెదవు తిర్పతి వేంకటేశ్వరా. ౧

ఉ॥ నీమహిమం బెఱుంగని వినీతులు కొందఱు నిన్నుఁ దూఱు నా
సామము చేతనో! భయరసంబున నో! మరలించి వారికిం
గామిత మీఁగ డంగెదవ కాని నిజంబుగ నీవయుల్లినన్
భూమిపులైన భస్మమయిపోరె? కొ? తిర్పతి వేంకటేశ్వరా. ౨

చ॥ శ్రవణములొనర్చి రేని తులువల్ పొనరించెడు దుష్టచేష్టలం
గణన మొనర్పఁ బోకుమి, మొకానొకఁ డట్టులొనర్పకున్న న
ద్గుణరహితున్ సహింపకుమి. కోవిదులేగును దాన నిన్ను దు
ర్గుణుఁ డనఁబోవ, రీ పథ మెఱుంగుము॥ తిర్ప. ౩

ఉ॥ భక్తులయందు నీకుఁ గలపారము లేనికృపారసంబు సం
రక్తియుఁ జూపుపొంటె నపరాధుల నేరము వారి నోట సా

మోక్తులచేత ముందు వినకున్న ఖరోక్తులచేతఁ బిమ్మటన్
వ్యక్తముఁజేసి మ్రొక్కఁబడులందెదు॥ తిర్ప. ౪

చ॥ అవమతినీకుఁజేసెదు దురాత్ములగర్వ మడంప నెల్లమా
నవులును బూనియుండఁ తరుణమ్మునఁ దదభ్భర మేల నీకు? వా
స్తవమిది సేనగల్గునృపసత్తముఁ డెవ్వఁడయేని తాన శా
త్రవుల నదల్చుపూనికను దాల్చునె॥ తిర్ప. ౫

ఉ॥ దైవమవైననీయెడలఁ "దప్పులు గల్గు"నటంచుఁ బల్కఁబ
బాఁవలులైన వారిపయిఁ గారుణికత్వముఁ జూపఁబోకు మ
య్యా! విధిగానఁ జెప్పితిని నాగ్రిమా మొందకుమయ్య? నేతకున్
సేవకులైన వారలు వచింపరె॥ తిర్ప. ౬

చ॥ ఎఱుఁగక నీప్రతాపము, సహింపక నీఘనగౌరవంబు, కా
ర్లఱచుచుఁ బ్రతికావళులనంపియు నీదు సుదర్శనస్ఫుర
త్తరళగవీవరంపరకుఁదాళక చొచ్చిరి సూర్యమండలో
పరిపథమందు దైత్యకవిపక్షులు॥ తిర్ప. ౭

ఉ॥ దేవుని నిన్నుఁదిట్టు దురదృష్టులులేరొకో! మున్న, దానిచే
నీవహితగ్గనే? యిపు డనేకులు తావకదివ్యజంఘికా
పీవరకేశలేశమును బీఁకఁగలారె? భవత్ప్రతిష్ఠయుం
బోవుట యీజగంబు నరిపోవుట॥ తిర్ప. ౮

ఉ॥ భావమునందుఁ జంచలతఁ బాయఁగ దేవుని రాతియందు
సంభావన చేసినారు మును ప్రాజ్ఞులు, కాని నవీను లట్టి సం
భావన సేయఁజాలరఁట??? భార్యయుఁ దల్లియు నంచు భేదసం
భావన యెట్లు చేసెదరొ వారలు॥ తిర్ప. ౯

చ॥ "గురువును దైవమున్ మనకుఁగూడ" దటంచు వచించువారికిం
దిరుపతివేంకటేశ్వరుఁడు దేవుఁడు కాఁడు యథార్థవస్తుత
త్త్వరులగువారికిన్ గలఁడు దైవము తిర్పతివేంకటేశ్వరుం
డరమరలేక నీ వరయుమా యిది॥ తిర్ప. ౧౦

ఉ॥ దేశికుఁడంచు నిన్ను వినుతించెడివారిపయిం గృపారసా
వేశముఁ జూపుమయ్య, యొకవెంబడగొట్టు నుతింపఁ డేని నీ

వా శరునికిన్ సహించిన మహాత్ములునవ్వరు రట్లుగాన నో
యీశుఁడ! తగ్గశిక్ష విధియింపుము॥ తిర్చ. ౧౧

చ॥ తెలియకనీవ్రతాళము, మదిందలపోయక నీమహత్త్వముం
బలువలు తిట్టి నాపదలు వచ్చినవేళల నీపదాబ్జముల్
గొలిచెదమన్నట్లుచేసి కడకుకిన్ దరిఁజేరఁగఁదీసి వారలం
దలఁగొతిగించి కొట్టు మిరుదొడలఁ॥ తిర్చ. ౧౨

చ॥ యశముపహించుఁ దప్తవిధి నబ్బిన నీ ఘనముద్రదాల్చుటం
బశువులుగూడ గోపతినమాఖ్యవహించి చరించెదుకిన్ నిరం
కుశగతినంచరించునలగోపులఁ గావున నేరు నీకృపా
వశులు మహత్త్వముం గననివారలు॥ తిర్చ. ౧౩

ఉ॥ నీయభిధానముద్ర గమనించెదుగోపతి కెవ్వఁడో సురా
పాయిను జారుఁడో తులువ పాపి శఠాత్ముఁడు శుంఠ ముకుర్దా
డో వ్వయఁ దలంచుఁగాక యటువోయఁగశక్యమె శక్యమే నిలం
జేయఁల వారి నీవు నిరసింపవె,, తిర్చ. ౧౪

ఉ॥ పేరునునూరులేని పెటవేల్పులనామము నుగ్గడించినన్
జేరెఁదుముష్టియుం దొరకఁ జెల్లదు గాని భవద్భటుండు నీ
పేరుపఠించుచున్ బయలువెల్లిన భుక్తికి లోటులేదు నీ
పేరుమహత్త్వమెంత వినిపింతునురి॥ తిర్చ. ౧౫

ఉ॥ ముంగలివారు నీచరణపూజనొనర్పకయున్నఁ దావకాం
శంగొను రామకృష్ణులను నైతము పూజనొనర్పఁబోవువా
రుం గలుఁగగంగఁబోరుగద? రోయక వారిఁగూడనీవు నీ
బొంగు బుజానఁ బెట్టికొనిపొమ్మిఁక॥ తిర్చ. ౧౬

ఉ॥ నీపదముల్ భజించు నవినీతులనేకులు దెల్వివచ్చి వా
రావని మానిరంట? యిదియంతయునిక్రమమయ్యెనె పాప మా
పూపలు రామకృష్ణులకు బొంగుబుజంబునఁబెట్టి తోఁవయుం
జూపుచుఁ బొమ్ము నీవరుగుచోటికిఁ॥ తిర్చ. ౧౭

చ॥ "వరమును మీర లందఱు నుపాసన సేయుఁ,,డటంచుఁ జెప్పి "య
వ్వరమవు నీవ,,యంచనిన వ్యాసునిపై నిఁకఁగోపమేల "నే

వరమును నీవుకా''వనుచు వాకొనువారల నెంచఁగా నిరం
తరముగుదీక్ష నెల్లపుడుఁ దాల్చుము॥ తిర్వ. ౧౮

ఉ॥ జ్ఞానవిహీనగోతి, యదినైతము నీకథ వ్రాసె నింక వి
జ్ఞానముగల్గుపూరుషులు మానుదురే? మఱి గోతికన్ననుం
జ్ఞానములేనిమర్త్యుఁడు రసాస్థలమం దెవఁడేనియున్న చో
వీనికిఁగూడ గాథ వినిపింతును॥ దిర్వ. ౧౯

ఉ॥ "వ్యాసుఁడు కొలబేరుఁ"డని వాకొనుటెట్టిదొ "రామకృష్ణుల
భ్యాసము చేసినారు సురపానము జారత"యంట యేమువ
న్యాసమొ "గంగిరె"ద్దని మహాత్ములు నిన్నను టట్టిదే విప
ర్యాసముగాఁ దలంత్రు జడు లయ్యది॥ తిర్వ. ౨౦

చ॥ "కలవు రసప్రవాహము లఖండఘనాగమశృంగకోరకం
బులుఁ గల వద్భుతాధికవిపోషణ జాతమహాఫలంబులుం
గల"వని యెంచి నీకలిమిగల్పిరి తిర్వతితోడ; దాని మూ
ర్ఖు లెఱుఁగలేక గుట్ట యనుకొందురు॥ తిర్వ. ౨౧

ఉ॥ కనఁబడుఁ జిత్రధాతువులు గన్పడు సిద్ధపదంబులుక్ సుదృ
గ్జనగణనీయవస్తువులుఁ గన్పడు దృశ్యములెల్లఁ దిర్వతిం
గనఁబడు బుద్ధిగల్గి సరిగా గుఱిగా గురుపాదసేవ సే
సిన యనఘాత్ములందఱికిఁ జిత్రము॥ తిర్వ. ౨౨

చ॥ "తిరుపతిఁబట్టి నీకుఁగల తేజ"మటంచును "నిన్నుఁబట్టియే
తిరుపతి"కంచు మూర్ఖులు వదింబదఁ దంత్రము లెన్నియేని యే
ర్పఱచినఁగాని మీర లవి పాటియొనర్పరు బ్రహ్మచేత కె
వ్వరు ప్రతిసేయఁగాఁ గలుగువారలు?॥ తిర్వ. ౨౩

ఉ॥ "బొయియు బప్పు"యంచు నిను బవ్వయొనర్చుచు "నీకుఁ దేజముం
బోయె"నటంచుఁ జెప్పె నెఱమూర్ఖులు తిర్వతి గ్రామసింహముం
జేయఁగ నీకు గొప్ప మహనీయత గూర్చు రెఱుంగరేమొ యీ
న్యాయము "రాత్రిభార్య వవ" లన్నని॥ తిర్వ. ౨౪

ఉ॥ ఏగిరియందు నీవు వసియింతువొ లీలలు చూపుచుందువో
యాగిరి వల్లెయైన జను లందఱు తిర్వతియంచు, దానితో

రోగమె కాని యేటికి వియోగము నీకు ఘటించు, "వీడినన్
భోగము లేదు నీ,, కనుట మూర్ఖత తిర్పతి వేంకటేశ్వరా॥ . ౨౪

చ॥ గురు వగు నిన్నుఁ గావనచుఁ గూయటయే యొక తప్పు, దానిపై
గురువును బల్కరాని పలుకుల్ పలికించుటఁ కొక్కటి తప్పు, దు
స్తర మగుపాప మివ్విగిది సారెకుఁ జేసెడివారికోన మే
నరకము క్రొత్త దేర్పఱచినాఁడవొ॥ తిర్ప ౨౫

చ॥ ఎవఁడు దశావతారముల నెత్తెను వాఁడవు నీవ, తత్కళా
భవు లని కాదె వ్యాసుఁడు ప్రబంధములం దల రామకృష్ణులం
గవుల నుతించు, టీవు నొకకంటను గన్గొనుచుంటఁ బీఠికా
భవనమునం బ్రతిష్ఠ కనఁబట్టుట'' తిర్ప. ౨౬

ఉ॥ "దేవుఁడ'' వంచు నీకు వినతిం బ్రణతిం బచరించువారె పో
కోవిదు, లట్టికోవిదులకోసమె నీవిభవంబు సర్వమున్
గావలె నంచుఁ గోరుదువు కాని కటా! తెగనాడఁ బూతువే
కావలునైన వారలది గానరు॥ తిర్ప. ౨౭

ఉ॥ రాజితరాజరాజనగరంబు లనేకములందుఁ జెంది తే
జోజమెయిం బ్రతిష్ఠ, యది యుండఁగ నిమ్మటు మున్న పొంది తే
రాజమహేంద్రమందిరవరమ్ముల మిన్నగు పీఠికాపురీ
రాజమహేంద్రమందిరవరంబునఁ॥ దిర్ప. ౨౮

ఉ॥ ఎల్లరు "నీవ యాదిపతి వీత్రిజగంబుల,, కంచు నిన్ను వే
నోళ్ల నుతింపుచుండఁగ జనుల్ మఱికొందఱు 'నీకు స్తోత్రమే
చెల్ల"దటంచు నిన్ను నిరసింపఁగ సాగిరి స్వామి! యేమి యీ
యల్లరి, పెట్టవీవు చెవినైనను॥ దిర్ప. ౨౯

ఉ॥ కర్ణమునందుఁ బెట్టవని కాదు సుమీ వచియించుటింత గాఁ
బూర్ణము గాఁగ నించితివి ము; న్నదిచాలక యిప్డు తిగ్గి వ్యా
కీర్ణత నొందుచుండిరి నికృష్టులు వారలు తృప్తిలేక; వి
ద్యార్ణవ! తృప్తి సేయఁదగదా యిఁకఁ॥ దిర్ప. ౩౦

ఉ॥ నేమము గోరి తిర్పతి వసించి ప్రసన్నతఁ దాల్చి సేవక
స్తోమసురద్రుమంబ వగుచున్ విలసిల్లెడి నిన్ను రామరా

మా! మహిఁ నేరొ దూఱుదురఁ టంతటిమాత్రన నీదుపిక్కపై
రోమముగూడఁ బోదని యెఱుంగుము॥ తిర్ప. 3౨

ఉ॥ కింకరులై భవత్స్వవ మొగిం బచరించెడి భక్తకోటి కే
కొంకునుజంకు లేని కఱకుంవన మొక్కఁడొసంగి వైరితా
టంకవతీమనోహర నిటాలతటాలక కుంకుమప్రభా
వంకముఁ బావుశక్తి నిడువాఁడవు॥ తిర్ప. 33

ఉ॥ “వంబిన వేడ్క నిన్ గొలుచు పార్థివు లజ్ఞు”లటంచు, “నీకు న
ర్థంబు లొసంగువార” లపథంబునఁ బోమెడివార” లంచు నై
చ్యంబు ఘటింత్రు పాలకునియందునఁ గొందఱు “తిన్నయింటి వా
సంబులు లెక్క పెట్టు” సరసం బిది తిర్పతి వేంకటేశ్వరా॥ 3౪

ఉ॥ ఆదట గల్గి నిన్ను భవదంశసముద్భవులైన తామక్రి
ష్ణాదుల కెందునైన జగమందున ముందు సపర్య చేసి యా
మీఁదను “నీవులే”వనఁగ మేకొనుదుర్మతు లుండ రున్న చో
మోఁదరె రోగ్యులెల్లఁ బనివుట్టునఁ॥ దిర్పతి

ఉ॥ వందలు వేలుపద్యము లవారిగ నిం బడఁదిట్టుచుం గటా!
క్రిందనుమీఁదు గానక లిఖింతురు పత్రికలందుఁ గొంద ఱీ
చందముఁజూడ “వారిది దొసం”గని తోఁచదు వారికట్టిశ
క్తిం దయసేసినట్టి తమదే యది॥ తిర్ప. 3౬

ఉ॥ “దాసులు సేసినట్టి పలుతప్పులనైన సహింతు”వంచుఁ “జే
ర్మసిన వాఁడవీ”వనుచు మోఱకులేగతి నిన్నుదూఱిన న్
రోసముఁ జెందకుండుట “విరుద్ధమటం” చెవరేనియన్న నీ
చేసెడు కార్య మేమఱఁగఁ జెల్లఁగు॥ దిర్ప. 3౭

చ॥ శరణము నీమనోహరయశస్సరసీరుహవైరిమూర్తికిన్
శరణము నీమనోహరకనచ్ఛవిదంతురమూర్తికిన్ నమ
స్కరణము నీపదాంబుజయుగంబునకుం గయిమోడ్చుచుం బుర
స్కరణము నీదుభక్తుల కొసంగెదఁ॥ దిర్ప. 3౮

ఉ॥ మంగళమయ్య నీదుమహిమంబున కాయలమేలుమంగకున్
మంగళమయ్య నీకు కడుమాన్యత గూర్చిన యెమ్మెలాఁడికిన్

మంగళమయ్య నీగుడికి మంగళమయ్య భవద్భటాళికిన్
మంగళమయ్య నీ కొకనమస్కృతి॥ తిర్ప. ౩౯

ఉ॥ సేమము నీకు నీయనుఁగుశిష్యులకుం గుశలంబు నీదువి
ద్యామహనీయపద్ధతి కనామయ మార్జితసర్వదిక్తట
స్తోమనిరంకుశప్రబలసుందరకీర్తిలతానతాంగికిన్
సేమము నీదుభక్తులకు సేమము॥ తిర్ప. ౪౦

ఉ॥ పాలకుఁ డాత్మకూరునరపాలుఁడు గ్రంథము వ్రాయఁజేసి యే
వేళను నీదునామము జపించుచు నిన్నుసదా భజించుచున్
గాలము వెళ్ళఁబుచ్చుచు సుఖంబుగ భోగములందుచుండె ని
న్నోలి భజింప లోప మొక టుండునె॥ తిర్ప. ౪౧

ఉ॥ "ఈ వొక రాతిబొమ్మ" యని యెంతురుకాని నిజంబుగా మదిన్
భావన సేయుచో బయట వత్తువు దివ్యదఖండవైభవ
శ్రీవిజయస్వరూపమును జేకొని; మున్నొకపండితుండు నిన్
§దీవరపెట్టఁగాఁ దలుపు దీయవె॥ తిర్ప. ౪౨

ఉ॥ నీప్రతిబింబచిత్రము లనేకము లుండనియింట లేవు నీ
సుప్రథితప్రబంధములు చూడనిరోగ్యులు లేరు వేల్పులన్
బ్రిప్రథనంబు నీచరణపద్ధతికిం దల యూనివారు లే
రప్రతిమప్రభావ! జగమందునఁ॥ దిర్ప. ౪౩

ఉ॥ పూచినమావిగున్న గతిఁబొల్పెడినీఘనవజ్రకంచుక
శ్రీ చెలువారువిగ్రహము చెల్వ గనుం గొనలేక నోటికిన్
దోఁచినయట్లు ప్రేలుదురు ధూర్తులు వారలపాపసేమొ సం
కోచములేక చెప్ప వినఁగోరెద॥ దిర్పతి ౪౪

ఉ॥ చిత్రమునందు శిల్పులరచించినబొమ్మలు తల్లిదండ్రులున్
బుత్రులు మిత్రు లంచుఁ దలపోసెదరిప్పటివారు దివ్యచా

---

§శ్లో॥ ఐశ్వర్యమదమత్తోఽసి మాం నజానాసి దుర్మతే
పరైః పరిభవే ప్రాప్తే మదధీనా తవ స్థితిః॥

రితుప్రని దేవు విగ్రహమురీతిగ భావన సేయలేరఁటీ
చిత్రము వింటివే మిగులఁ జిత్రము॥ తిర్పతి ౪౫

ఉ॥ రాజుల విగ్రహంబు గజరాజులపై నిడి యుత్సవంబులున్
బూజలు సేయు నిప్పటిజనుల్ గుడిలోఁగల వేల్పు బొమ్మకున్
బూజనొనర్ప రాదనుట పోలదు గావున నెప్పుడేనియున్
బూజలు విగ్రహంబులకుఁ బోలును॥ దిర్పతి ౪౬

ఉ॥ తిట్టెడినోటికేని నిను "దేవుఁడ దేవుఁడ!" యన్న తిట్టెగ
న్పట్టునుగాని వేఱుగనుపట్టదు మార్గము కాన నూరకే
వట్టిప్రలాపముల్ పలుకువారగల తిట్లఫలంబు వారినే
కొట్టెదు కాల మీవు కనుఁగొందువు॥ తిర్పతి ౪౭

ఉ॥ ఎప్పటినుండియో భువి వహించుచునుంటివి కీర్తి, నెందఱో
కప్పము నిచ్చువా రలధికంబుగఁ దావక నామధారులై
యొప్పెడివారలెందఱో, యహో! యెటువంటివి నీయశఃప్రభల్
'పెప్పెపెహొమ్మ్రహాలుని పెకలింతురె॥ తిర్పతి ౪౮

ఉ॥ ఈవు నిజంబు దేవుఁడవయేని భవన్మహిమంబు సర్వభూ
మీవలయాలయంబులను మేటితనంబువహించె నేని దు
ర్ధివశు లౌచు నిన్నుఁ జెడఁ దిట్టినవారలమీఁదఁ జూపు మా
దేవర! తీవరంబు వెనుదీయక తిర్పతివెంకటేశ్వరా॥ ౪౯

ఇట్లు. శిష్ట్లాహానుమచ్ఛాస్త్రి.

---

చ॥ తిరుపతివేంకటేశ్వరుఁడు దేవుఁడుకాఁడని నీవు "కాదు దే
వర యని నేను" లేదు పలుబండలలో నొకబండ" యంచు నీ
వురక యిదేటిపోఁత? మును పాకృట నాస్తికునోరు నొక్కె శం
కరుఁ డది *"నాస్తిచే" త్తనెడి కారిక దానిఁ బఠింపు మర్భకా. ౮౩

(*శ్లో॥ నాఽస్తిచే న్నాఽస్తినోహాని, రస్తిచే న్నాఽస్తికో హతః.)

(త్వత్కథార్థముల్ శ్రావ్యములై విపశ్చితులసంతసపెట్టవు)

ఉ॥ *ఏమన నేర్తు నేమనిన నేమగుదాకొకొ? నృసింహభారతీ
స్వామి విపశ్చిదగ్రణియొ? జంతుసమానుఁడొ? యమ్మహాత్ముఁ డెం
తే మునివంద్య నీగుణఖనిన్ వినుతించె విపత్పరంపరా
గాములోకోని "విపశ్చి" దధికారులు కాఱు లివేల పుత్రకా. ౮౪

(*శ్లో॥ శ్రీశేషశైలసునికేతన దివ్యమూర్తే, నారాయణాఽచ్యుత హరే నళి
నాయతాక్ష, లీలాకటాక్ష పరిరక్షితసర్వలోక, శ్రీవేంకటేశమమదేహి
కరావలంబమ్......శ్లో॥ తాపత్రయం హర విభో రభసాన్మురారే, సం
రక్ష మాం కరుణయా సరసీరుహాక్ష, మచ్ఛిష్య మప్యనుదినం పరిరక్ష
విష్ణో శ్రీవేం॥......శ్లో॥ శ్రీవేంకటేశ పదపంకజ షట్పదేన, శ్రీమన్నృ
సింహయతినా రచితం జగత్యాం, ఏతత్పఠంతిమనుజాః పురుషోత్త
మస్య, తే ప్రాప్నువంతి పరమాం పదవీం మురారేః.)

(ప్రాజ్ఞులు నుతింపరు)

శా॥ ‡భారద్వాజుఁడు మెచ్చెఁ గౌతముఁడు సంభావించె నాకశ్యపుం
డారాధించె యజించె నత్రియును విశ్వామిత్రుఁ డర్చించె మో
కారించెన్ జమదగ్ని, తక్క ఋషియున్ వినుతించె జోహారు; వం
దారుల్ సప్తఋషుల్ ప్రసన్నజనమందారుం డితం డర్భకా. ౮౫

(వేంకటేశ్వరశరణాగతిస్తోత్రమునుచూడుడి.)

(‡శ్లో॥ శేషాచలం సమాసాద్య కశ్యపాద్యా మహర్షయః, వేంకటేశంరమానా
థం శరణం ప్రాపు రంజసా, కలిసంతారకం ముఖ్యం స్తోత్ర మేత
జ్జపే న్నరః, సప్తర్షి వాక్ప్రసాదేన విష్ణు స్తస్మై ప్రసీదతి. కశ్యప
ఉవాచ॥ శ్లో॥ కాదిహ్రీమంతవిద్యాయాః ప్రాప్యైవ పరదేవతా, కలౌ
శ్రీవేంకటేశాఖ్యా తా మహం శరణం భజే. అత్రిరువాచ॥ శ్లో॥ అ
కారాదిక్షకారాంత వర్ణైర్యః ప్రతిపాద్యతే, కలౌ సవేంకటేశాఖ్య శ్శ
రణం మే ఉమాపతిః. భరద్వాజ ఉవాచ॥ శ్లో॥ భగవాన్ భార్గవీ
కాంతో భక్తాభీప్సితదాయకః, భక్తస్య వేంకటేశాఖ్యో భరద్వాజస్య

వే గతిః. విశ్వామిత్ర ఉవాచ॥ శ్లో॥ విరాడ్విష్ణు ర్విధాతాచ విశ్వ విజ్ఞాన విగ్రహః, విశ్వామిత్రస్య శరణం వేంకటేశో విభుస్సదా. గౌతమ ఉవాచ॥ శ్లో॥ గౌరీశప్రియో నిత్యం, గోవిందో గోపతి ర్విభుః, శరణం గౌతమస్యాఽస్తు, వేంకటాద్రిశిరోమణిః. జమదగ్ని రువాచ॥ శ్లో॥ జగత్కర్తా జగద్భర్తా జగద్ధర్తా జగన్మయః, జమదగ్నేః ప్రపన్నస్య జీవేశో వేంకటేశ్వరః. వసిష్ఠ ఉవాచ॥ శ్లో॥ వస్తువిజ్ఞానమాత్రం య, న్నిర్విశేషం సుఖంచ సత్, తద్బ్రహ్మైవాఽహమస్మీతి, వేంకటేశం భజే సదా. శ్లో॥ సప్తర్షి రచితం స్తోత్రం సర్వదా యః పఠేన్నరః, సోఽభయంప్రాప్నుయా త్సత్యం, సర్వత్ర విజయీ భవేత్। ఇతి శ్రీమత్సప్తర్షికృత వేంకటేశ్వరశరణాగతిస్తోత్రం.)

శా॥ *మార్కండేయు నెఱుంగు దే మునిమణిన్; మారారిలింగార్చనో
దర్కుం డాతఁడు విగ్రహార్చకుఁడు కాలాభీల పాశావళీ
కార్కశ్యంబు తృణీకరించె నలనత్కర్మిష్ఠుఁ డాపుణ్యసం
పర్కున్ వేంకటనేతఁ గొల్చె నలఁతుల్ వాపోవ నేమయ్యెడున్. ౮౬

శ్రీ వేంకటేశ్వర వజ్రకవచస్తోత్రము, మార్కండేయఉవాచ:

(*శ్లో॥ నారాయణం పరబ్రహ్మ సర్వకారణకారణం, ప్రపద్యే వేంకటేశాఖ్యం తదేవ కవచం మమ, సహస్ర శీర్షా పురుషో వేంకటేశ శ్శిరోఽవతు, ప్రాణేశః ప్రాణనిలయః ప్రాణం రక్షతు మే హరిః, ఆకాశరాట్సురానాథ ఆత్మానం మే సదాఽవతు, దేవదేవోత్తమః పాయాద్దేహం మే వేంకటేశ్వరః, సర్వత్రసర్వకాలేషు మంగాంబాజాని రీశ్వరః, పాలయె న్మామ కం కర్మ సాఫల్యంనః ప్రయచ్ఛతు, య ఏ తద్వజ్ర కవచ మభేద్యం వేంకటేశితుః, సాయంప్రాతః పఠేన్నిత్యం మృత్యుం తరతి నిర్భయః॥ ఇతి మార్కండేయ కృతవజ్రకవచం సంపూర్ణం

ఉ॥ ఉత్కలయందు సింగ మొకఁ డుద్భవ మందుట నమ్మిదేని "ఆ యెక్కడ దేవుఁడెక్కడ" డనునెగ్గులు బొగ్గు లగుం గుమారి లే దొక్కటికూడ దేవునకు నుండఁగ రానిప్రదేశ మందులో నొక్కొకచోటు ముఖ్యమను నుక్తికి $గీతలె సమ్మతించెడిన్. ౮౭

(భగవద్గీతా దశమాధ్యాయము నుండి.)

*శ్లో॥ హంత తే కథయిష్యామి, దివ్యాహ్యాత్మ విభూతయః, ప్రాధాన్యతః కురు
శ్రేష్ఠ నాఽస్త్యంతో విస్తరస్యమే, అహమాత్మా గుడాకేశ సర్వభూ
తాశయస్థితః, అహమాదిశ్చ మధ్యంచ భూతానామన్త ఏవచ, ఆదిత్యా
నామహం విష్ణు ర్జ్యోతిషాం రవి రంశుమాన్,... మేరుశ్శిఖరిణా మ
హం,... సరసామస్మి సాగరః, ...స్థావరాణాం హిమాచలః, అశ్వత్థ
స్సర్వవృక్షాణామ్... ఆయుధానామహం వజ్రం... స్రోతసామస్మి
జాహ్నవీ... మాసానాం మార్గశీర్షోఽస్మి ఋతూనాం కుసుమాక
రః,..." (ఇత్యాది ద్రష్టవ్యం)

ఉ॥ ఉక్కునసుండి నక్కలయుక్తులనుండి జలమ్మునుండి నల్
దిక్కులనుండి పావనుల దేహమునుండి స్వతఃప్రభూతముల్
ఋక్కులనుండి దేవుఁడు దరీపులనై యవతార మెత్తు ద
ర్వాక్కులె కాకయుండినఁ బురాణము లాగమముండు కాణముల్, ౬౬

క॥ గతిలేక తుదకుఁ "జీవ,న్మృతయుత మొకఁ డాశ్రయించి మితిమీఱి దురా
గత మొడిగట్టిన నినుఁగని, క్షితి వగవని యోగ్యు నొకనిఁ జెప్పంగలవే. ౬౭

($శ్లో॥ య స్స్వధర్మాత్పరిభ్రష్టో వృథా దైవైర్బహిష్కృతః, స జీవ న్నేవ
లోకేఽస్మిన్ మృత ఇత్యభిధీయతే॥ (విష్ణుపురాణవ్యాఖ్య చూ.)

(తిర్పతి గ్రామసింహము)

చ॥ తిరుపతి "గ్రామసింహ" మని తెల్లము సెల్లరకున్; దుకారమున్
దురుసుతనానఁ జేర్చి కవి సూరది పూర్తిగ *మూఁత వెట్టిన
శ్రీర;మఁగాక యేమి చెడుఁ గారుణికత్వము కల్గి వేంకటే
శ్వరగురుపాదరక్ష యది సాఁగఁగఁజేయుత నూరొ్పరింబొరిన్. ౬౮

(* వకారస్య దన్త్యోష్ఠం, పాల్కురాపధ్మనీయా నామోష్ఠౌ)(కౌముది చూ)

ఉ॥ ఎందుకుఁ బ్రేలెదు రోరి కిఁక నేనియు నోటికి బుద్ధిఁ జెప్పికొ
ష్మందులు నీమొగమ్ము గనినప్పుడు చేసెః చేఁత యేమొ నే
నిందు లిఖింపనేల? యది యింతకుఁ బూర్వమె నీకు స్వానుభూ
తిం దెలియంగ వచ్చు గురుదేవనిసిందకు నైఁప రెవ్వరున్. ౯౦

(వేఱురీతి నెపు డీశతకార్థము)

చ॥ తనకపవాదలం బలికి తాండవ మాడుదుగాక యల్గఁ డా
యన; నగుచుండు "వీఁడెవఁడురా?" యని మున్నిటులాడి* తత్పద
ర్శనమున కగ్గమై శిరము సర్వము ముండితమైన మీఁద మ్రొ
క్కినజడు లెందఱన్ గనఁ డకించనులకె మన వెంకఁ డర్భకా. ౯౧

(వేంకటాచలమాహాత్మ్యము 2, 3 ఆశ్వాసములనుండి.)

*(సీ॥ ..., నన్నెవ్వరేమియన్నను సహియింతు భక్తజనమ్మునన్న నేఁదాళ
లేను"...క॥ వరభక్తుల నిందించిన, నరులను గురుదూషకులను, న
మ్మినవారిఁ. జెఱచిన పాపాత్మకులను, నరకంబునఁ దోఁతుఁగాని
నావదమీయన్"...వ॥...దేవతలు చక్రరాజుశీర్షంబునఁ గుసుమవ
ర్షమ్ములు గురియించి...వినుతించియిట్లనిరి" సీ॥ చక్రరాజోత్తమ? స
కల పాపాత్ములసమయించి యిచ్చటిసాధువులను రక్షించితివి"...
సీ॥ వినుతించివలికిరో విమలాత్మ? యీదేశమందు ధర్మాత్ముఁడైనట్టి రా
జు, గలుగనికతన దుష్కర్ములై చోరులు బాధించుచుండిరి బ్రాహ్మ
ణులను, నీవుమాపాలిటిదేవుఁడవై వచ్చి సకలపాపాత్ములసంహరిం
చి, మమ్ము రక్షించి తిమ్మహిని బాలింపఁగాఁ దగినట్టి రాజుసద్ధరను
నిల్పు. తే॥ గీ॥ మనుచువారెల్లఁ బ్రార్థింపన పుడుచక్ర, రాజుతద్ధారు
ణికిఁ దగురాజునొకని, నిల్పి..."(విస్తరమందే చూడఁదగు)

(వందన మాచరించెదము)

ఉ॥ వందన మాచరించెదరె? బాగది మంచియుపాయమే విభుం
డందిరొనందు వందనము లట్టివి కాని యెఱుంగరేమి? యే
చందపుశీర్షమున్ మొగిచి సామి కెరంగుట యొప్పునో యటుల్
సందరిసించి వందనముః నల్పుఁ డఘుం బిదియెల్లఁ బొల్లగుజె. ౯౨

(భక్తితో వెండ్రుకలే నొసంగఁ గృప వెంచెదవు)

ఉ॥ ఎవ్వని* రెండు వెండ్రుకలు కృష్ణుఁడు రాముఁడుగూడ నయ్యె న
వ్వవిల్లుకానితండ్రికి "నమో" యనువట్టున నెత్తినున్నయ
క్రొక్క వ్వుఁగావలెఁ గనుకఁ గొందురు ముండనమండనంబు; నీ
విచ్చవరం బెఱుంగమి నెటే వదరం దొరకొంటి వర్భకా. ౯3

(దేవీభాగవత చతుర్థస్కంధ ద్వావింశాధ్యాయమునుండి.)

(* శ్లో॥ యదా బ్రహ్మాదయో దేవాః ప్రార్థనార్థం హరింగతాః, హరిణాచ తదా దత్తౌ కేశౌ ఖలు సితాఽసితౌ, శ్యామవర్ణస్తతః కృష్ణ శ్శ్వేతస్సంకర్షణస్తథా'' (అత్ర వ్యాఖ్యా.) సితాఽసితావితి, తథాచ కృష్ణః పూర్వోక్తరీత్యా నారాయణస్యాఽసితకేశస్యాఽవతారః, బలరామస్తు శేషస్య సితకేశస్యచాఽవతారః, అర్జునస్తు నరస్యైవ', (అపిచ విష్ణుపురాణే)'' శ్లో॥ ఏవం సంస్తూయమానస్తు భగవాన్ పరమేశ్వరః, ఉజ్జహారాత్మనః కేశౌ సితకృష్ణౌ మహామునే, ఉవాచ చ సురానేతౌ మత్కేశౌ వసుధాతలే, అవతీర్య .. '(అత్ర శ్రీధరీయ వ్యాఖ్యాయాం'') మత్కేశౌ వసుధాతలే అవతీర్యేత్యాది ద్రష్టవ్యం, నహి శ్రీధర వ్యాఖ్యా దేవీభాగవత వ్యాఖ్యాతో భిద్యతే, కింతు (విశిష్టాద్వైతిః రవిష్ణుచిత్తీయ వ్యాఖ్యానే,) కేశౌ, తేజసీ, క ఆత్మా తస్మిన్ శేత ఇతి కేశః, ఇతిక్లిష్టం వ్యాకరోత్, తత్ర ప్రమాణాంతరంచ దత్తం, తథాఽపీదం 'అత్ర పూర్వమ్మహాదేవ, మిత్యత్ర, అత్రపూరు, అమ్మహాదేవ మితివన్నహ్యాదయంగమం మన్యామహే, అపిచ మూలశ్లోకస్థస్య, ఉత్పాటనార్థకస్య, ఉజ్జహారేత్యస్యాఽస్మిన్ పక్షే నైవ సామంజస్యమితి సర్వథా నిరస్యం, యదివా తథాఽపిస్వీక్రియేత, తత్రాపి 'సర్వపథీనాః కవయః. ఇతి కృత్వా వయమక్లిష్టమేవ వ్యాఖ్యానమాశ్రయామ ఇత్యలం విస్తరేణ.)

(బోధములేనికాల మది పోయెను)

ఉ॥ "బోధము లేని కాల మది పోయె" నటంటి వెవండు నమ్మెనీ న
ర్వాధమమైన యిక్కలికి నక్కట నీ బోధము గూడ నేడనీ యే

గాథలయందు నీతనికిఁ గణ్యత సున్న భవాదృశుల్ మహా
సాధువు లిక్కలిస్థితికి సర్వధనంబుచుమీ కుమారకా. ౯౪

(విష్ణుపురాణషష్ఠాంశమునుండి.)

(శ్లో॥ వర్ణాఽఽశ్రమాచారవతీ ప్రవృత్తిర్న కలౌనృణాం,... వివాహానక
లౌధర్మ్యాన శిష్యగురుసంస్థితిః,... యోవైదదాతిబహుళంస్వంసస్వామీ
సదానృణాం, స్వామిత్వహేతుసంబంధో నచాఽభిజనతాతథా, ...
యదాయదాహి ధర్మస్యహానిర్మైత్రేయలక్ష్యతే, తదాతదాకలేర్వృ
ద్ధిరనుమేయావిచక్షణైః, యదాయదాసతాంహాని ర్వేదమార్గాఽనుసా
రిణాం, తదాతదాకలేర్వృద్ధిరనుమేయావిచక్షణైః, ప్రారంభాశ్చావ
సీదంతి యదాధర్మభృతాం నృణాం, తదాఽనుమేయంప్రాధాన్యంక
లేర్మైత్రేయ పండితైః,...నప్రీతిర్వేదవాదేషు పాషండేషుయదారతిః,క
లేర్వృద్ధిస్తదాప్రాజ్ఞైరనుమేయావిచక్షణైః,...కిందేవైఃకింద్విజైర్వేదైః
కింశౌచేనామ్బుజన్మనా,ఇత్యేవంవిప్రవక్ష్యన్తిపాషండోపహతాజనాః)

మ॥ కృతగుర్వంఘ్రిద్విషకు లుజ్ఝితశుద్ధిక్రియుల్ ఋతశ్లోకు లా
దృతసర్వాగమవాకు లుప్తపితృమాతృప్రీతిసంస్థాకు లూ
ర్జితసత్యవ్రతిభాకు లాచరితసుక్షేత్రైకయాత్రాకు లి
ష్పతితుం డౌకలికిన్ విరోధులుసుమీ భ్రష్టుల్ కదున్ బందుగుల్. ౯౫

శా॥ ఏ కాలమ్మున బావకార్యములనే యీతండు ప్రేరేచు న
ర్లోక మ్మన్నను జన్న మన్నను దదారూఢిఁ బ్రవర్తించు వే
దైకదృష్టులు శిష్టు లన్న నితఁ డత్యంతమ్ము ద్వేషించు దు
ష్పాకుం డీకలి వీనియాకృతియఁ *బాపప్రాయమో యర్భకా. ౯౬

(శ్రీనాథనైషధసప్తమాశ్వాసమునుండి.)

*ఆ॥ గగనమండలమునఁ గాలాయసపుఁదేర । మాలకాకివడగ దూలియాడ......వ
చ్చువానినీలవర్ణదేహు॥ సీ॥..... బండికండెనతోడఁ బ్రతివచ్చునైచా
యసీలివచ్ఛడముతో మేలవింప...... తే॥ గీ॥ కోఁతిమీసాలు మిడిగ్రుడ్లు
కుఱుచపొడవు, డొప్పచెవులును గొగ్గిపండులునుగలిగి। యన్నమద్రిగ్గ
ఁడైవచ్చుచున్నవానిఁ। గలిమహారాజుఁ గనిరిదిక్పాలవరులు॥ క॥ హే

లాబ్ధ్యందారకుఁడగు । నాలవయుగరాజుఁ గాంచినయనాంబుజముల్ ।
ద్రావిచిరినిర్జరేంద్రులు, మాలనిగనుగొన్నయుత్తమద్విజాలక్రియలన్॥)

ఉ॥ ఆకృతిఁబట్టియే గుణము లబ్బెడి నందురు పెద్ద; లిట్టిభ్రి
ష్టాకృతి కెట్లు మంచిగుణ మబ్బెడి ద్వాపర మేగె నంత దు
ష్పాకుఁడు వీఁడు వచ్చెఁ బనిపాత్రియ మెటో చనె బాల్య మేగు ని
ష్టీకలి కెట్లు బోధ మది యీతనికాలమునన్ జనించెడిన్. ౯౭

ఉ॥ భారతమందుఁ బేర్కొనెడిపాతకులన్ బ్రిథముండు దుర్గుణ
శ్రీరమణుండు కౌరవకుశేశయశీతకరుండు దుర్యశ
శ్చారి $సుయోధనుం డితనిసారమె యేమనుకొంటివో! యెటుల్
గూరు సుబోధ మిక్కలికిఁ గొండొకవృద్ధి ఘటిల్లు నియ్యెడన్. ౯౮

($శ్లో॥ దుర్యోధనః కలేరంశః) (దేవీభా ర సక్రం, ౨౨ అ, చూ)

చ॥ కలికలుషం బెఱుంగనియకాలపువెల్లు లబోధముల్ మదిం
దలఁతురు బోధ మంచు; విబుధప్రవరుల్ జడబుద్ధులైనయ
య్యలఁతులఁ జూచి 'యకటకటా? కలిగానికి లోఁగి వీరు త
ప్పల కెర యైరిగా? యనుచుఁ బొక్కుదు రేమియుఁ జేయనేరమిన్. ౯౯

ఉ॥ వీనియనంతరమ్మునఁ బ్రవేశముగున్ *యుగరాజు వానిలోఁ
దానెగడున్ సుబోధము; కృతజ్ఞు లెఱుంగుదు రీరహస్య, మా
శ్రీనిధి మున్ను మిన్నయుఁ బ్రసిద్ధుఁడునయ్యె నుకంటని ప్ప డే
మేనియుఁగాక యుక్తనయమేత్రుణ తత్పగతన్ వసించెడిన్. ౧౦౧

(* అనంతరంచాఽశేషకలేరవసానే నిశావసానే విబుద్ధానామివతే
షామేవ జనపదానాం, అమలస్ఫటికదళశుద్ధా మతయోభవిష్యంతి
అత్రోచ్యతే॥ శ్లో॥ యథాచంద్రశ్చసూర్యశ్చతథాతిష్యో బృహస్పతిః,
ఏకరాశౌ సమేష్యంతి తదా భవతివై కృతం, (విష్ణుపురాణ చతు
ర్థాంశముచూ)

చ॥ కనుకఁ గలిన్ బ్రిబోధ మది కల్గమి నిక్కవ మీవు పూర్వపు
న్మనులమతంబు రోసితివి మూఢుఁడ వైతి వటంచుఁ దేలె ము

ఘ్నుని నొనరింపరాని దొక క్రూరత యుండునె? యమ్మఁ దిట్టు దే
వుఁ జెడఁదిట్టు దేశికునిఁ బూర్తిగఁ దిట్టెడిఁ దిట్టుఁ దండ్రినిన్. ౧౦౧

మ॥ కలిదోషం బిది దైవసృష్టి నతఁ డొక్కం డాతఁడేనిన్ జడా
త్మలయం దాడెమనల్లు బండితులయుండుం దాండవం బాడఁ డీ
యలఁతిన్ వారలు లెక్కసేయరు మహార్యాచారపారంపరీ
స్థలదాచారులు వానిదాసులయి చక్కన్ బోదు రాచక్కికిన్. ౧౦౨

మ॥ కలి సంపూర్తిగ నైదువేలరిగె సాంకర్య మ్మెటుల్ దప్పది
వ్విలయమ్మందును *నిశ్చలాత్ములకు దుర్విజ్ఞానముల్ పుట్ట వి
ప్పులు కావ్యాసమహర్షి దేసుమి? వృథా ప్రాగల్భ్యధౌరంధగీ
కులకో? సర్వయుగమ్ము లొక్కటియె సంకోచమ్ము లే దర్భకా. ౧౦౩

(దేవీభాగవత షష్ఠస్కంధమునుండి.)

(*శ్లో॥ తస్మాత్కలిరనత్కర్తా, తస్మింస్తు తాదృశప్రజా, కదాచిద్దైవయోగా
త్తు ప్రాణినాం వ్యత్యయో భవేత్, కలౌ యే సాధవః కేచి ద్ద్వాపరే
సమ్భవన్తి తే, తథా త్రేతాయుగే కేచి త్కేచి త్సత్యయుగే తథా'' దు
ష్టా స్సత్యయుగే యేతు తే భవన్తి కలావపి'' (పూర్వోక్త వచనపర్యా
లోచనయా కృతత్రేతాదిపుణ్యయుగేషు హిరణ్యాక్ష రావణాదిదుష్టవ
త్త్వావప్రచురేఽపి కలియుగే కేచిత్పుణ్యప్రకృతికాః క్వచిదపి వర్తం
త ఇతిచ, తేతావ న్నిశ్చలాత్మానో విద్వాంసఏవ భవితు మర్హన్తీ
త్యపిచ సిద్ధం భవతీతి ధ్యేయం.)

సీ॥ అకులీనుఁడగువారి నాశ్రయింపంగ విద్వజ్జనంబెపు డపత్రప వహించు
హద్దు మీఱినతనయానుజాదులవృద్ధ కెపుడుశిష్టకులమ్ము లిచ్చ రోయు
స్త్రీపునఃపరిణయవ్యాపార మెపుడు నీచాతినీచమ్ముగా నరయుజగము
ఎపుడు కృతఘ్నుని మోము వీక్షించి విజ్ఞులంబూకృతిప్రవణతాముఖులౌదు.

తే॥ కీ॥ రది సుమీకుజ్ఞ? బోధము న్నట్టికాల, మది గతించియె న్నేనేడులయ్యె నెటుక
చాలనిభవాదృశులకు నికాలమకటని, బోధముగలట్టికాలమై పొలుపుమీఱె.

ఉ॥ బోధములేనికాల మది పోవుట చేత నెసూని? వితంతుబిం
బాధరలన్ వరించు సుగుణాఢ్యులు వారల మన్చు పేరకుల్

శ్రీధురతుల్ గుణారతులు శిష్టజనేతరు లెందు విగ్రహా
రాధకదూషకుల్ ధరఁ బరంగిరి మున్నిటు లుండ నేర్చిరే. ౧౦౫

సీ॥ తొలి ధనాఢ్యులకెల్లఁ దలలోనినాలుకలై యెందునాస్తికులు పెంపొంది రెలమి
మును ధనం బిచువారు ధనదాతలెల్లఁ ''గళ్యాణంబు విధవానుయాయి, కన్న
బ్రహ్మవిద్వేషసంబంధమాత్రమున ముక్తజనులెల్ల మొక్కిరి రెవ్వనికి నేని
అంత్యజాచార్యమతావలంబనమును వెనుకటివారు గైకొనిరి తలఁచు

గీ॥ ఇప్పుడును నట్టియుత్సాహ మెల్లయెడల
వ్యాప్తిఁ జెందెఁ జెందుచునుండె వ్యాప్తిఁ జెందఁ
గలదు సరిపెట్టుకొందమ మిక్కలుష మిట్లు
కాకశోకించి చేసెడికార్య మేమి. ౧౦౬

(వేఱురీతి...నీదుభోగముల్ ...నమ్రిత...నహింపఁగ)

చ॥ తిరుపతి భోగి, యగ్గిరిస దీప్తి నెసంగెడిసామి భోగి, నీ
వరయక భోగముల్ గినిసి యాడఁ దొడంగితి "వేఱురీతి" నీ
*దురిత మడంగు శంకరునితో యుజనేత్ర స్మరింపు మాపె పా
దరజము శ్రీగిరి జితము ధన్యులఁ జేసినఁ జేయు నిన్నుఁ గన్. ౧౦౭

(దేవీభాగవత షష్ఠస్కంధమునుండి.)

* (జనమేజయః.) శ్లో॥ కలౌ వర్షబహుత్వే న రాణాంకా గతి ర్భవేత్,
...(వ్యాసః) ఏక ఏవ మహారాజ తత్రోపాయోఽస్తి నాఽపరః; స
ర్వదోషనిరాసార్థం ధ్యాయేద్దేవీపదాంబుజం,.. ప్రాయశ్చిత్తంలు పా
పానాం శ్రీదేవీనామసంస్మృతిః'')

ఉ॥ బ్రహ్మమతంబు నిప్పటికిఁ బట్టితి నాఁడ మునన్నయప్పుడ
య్యమ్మప్రసాదమే గతి యథార్థము సెప్పుమని యాపెయాలయ
మ్మిమ్ముగ నుండి మాత్రజప మేగతిఁ జేసితి భిట్టినీపుని గో
త్రమ్మున నిన్నుఁ భోలెడికృతఘ్నులు లేరు సుమీ జగమ్మునన్, ౧౦౮

ఉ॥ భోగము, భోగి, భోగివలు, వాల్మీడి శంకరునర్థమూర్తి, యా
భాగిని మందభాగి నిను భక్తులిగాఁ దలపోసి నత్కలా

భోగిని గాన జ్ఞానలవభోగినిగా నొనరించె నిప్పు డే
లాగున దూష్యమయ్యెను శిలాప్రతిమార్చన మోకుమారకా. ౧౦౯

మ॥ భవితవ్యంబు నెఱుంగ నేరవు భవత్పాపోదయం బిట్లు వం
డవలెం గావున వేంకటేశగురుఁ డన్నా? *భోగినీరాగివై
భువి నెందున్ వినుతింపఁగాఁ బడెడిఁ దప్పంగూఁతలం గూయుకా
కవి కీలాటిమహారహస్యము లెఱుంగన్ శక్యమె ట్లయ్యెడిన్. ౧౧౦

(వేంకటాచలమాహాత్మ్యము, ౧ఆ, నుండి.)

*ఉ॥ కావున వేశ్యచందమును గైకొను మీవు హొయల్ చెలంగఁగా, నే
విటకానికై వడిని నిక్కుచు సొక్కుచు వచ్చి యచ్చటన్, బావకకుండ
మందు వప భక్తిని బ్రాహ్మణు లుంచినప్పుడే, యావవ నారగించెద బు
ధావళి మెచ్చఁగ నీవు చూడఁగన్"...సీ॥ ...తే॥ గీ॥ మురిసి విటవే
షధరుఁ డైనహరి హొయలుగఁ, జెలఁగి విటకత్తెవలె నుండుఁ సిరిని
గూడి, పాదుకలు వెట్టికొనుచు నాప్రబలయజ్ఞ, వాటమును జూచువే
డ్కతో వచ్చుచుండె" (విస్తరమందే చూ)

మ॥ దురితం బీ వాడిఁ గట్టినప్పుడు భవద్ద్రోహమ్ము సర్వమ్ము నే
నెఱుఁగం జాలినయంతవట్టు నొడువన్ హేయమ్ముగాఁ జూడ రె
వ్వరు నట్లైనఁ గృతఘ్నతాఘ మొకఁడే వాక్రుత్తు నన్యాఘమో?
§పరకీయాంగన నేయ మూరక వృథా భారమ్ము నాకేటికిన్. ౧౧౧

§ శా॥ చెల్లారెడ్డికిఁ దీసికట్టయిగతిమాచీ? మాట లింకేటికిన్ (ఈపద్యపా
మెవరికవిత్వమో, దీనిప్రసక్తికిం గలసంగతిసందర్భము లెట్టివో మా
శిష్యులు వెం॥ రా॥ లే చెప్పవలయును గాన వలయువారు వారివల
న నెఱుఁగఁదగు.)

చ॥ *గురుపితృమాతృదేవులతగుల్ వివరింపఁగ రాగు, భోగముల్
తిరుపతివేంకటేశ్వరుఁడు తేలనివాఁ డని కాదు, దాన నీ
గురుతకు భంగమేమి? యిది కొంటెతనంపుఁబ్రసంగ "మేలకొ
బ్బరితరు వెక్కె "దన్నఁ" దృణభారముకోన,, మటందువే సుతా. ౧౧౨

(*శ్లో॥ భవానీశంకరాదీనాం పిత్రోర్వా కేళివర్ణనమ్, (ఇత్యాదినిషేధ స్తా
వదలంకార శేఖరాద్యాలంకారికగ్రన్థేషు ద్రష్టవ్యః.)

చ॥ తిరుపతివెంకటేశగురుదేవుఁడు 'భోగి' యటన్నఁ దప్పా "చి
త్తర మలవాఁడు దేవయ కృతఘ్నుఁ" డటన్నది తప్పా? "సుంత నీ
వరయఁగ లేక పోతి" వని యాఁడుదు రీకవనమ్ము చూచి త
త్తఱపడినాఁడ వెయ్యదియు దారి గనంబడ కోయమాయికా. ౧౧౩

(నీపదములేభజియించెడివారు గూడ... మున్నటివలె నిన్నుఁగొల్వరు)

చ॥ "తిరుపతివేంకటేశ్వరుఁడు దేవుఁడు మున్నిపు డట్లు కాఁడు కొ
ల్వరు పలుమంది" యన్నదియె లాఘవమో? "కృతమున్ దలంపఁ డ
మ్మొఱ" కన లాఘవంబొ? కనఁ బోఁ జితఁ డందురు లోకు" లెంత త
త్తఱపడినాఁడ వెయ్యదియు దారి గనంబడ కోయమాయికా. ౧౧౪

క॥ "దురితము లెన్ని కృతఘ్నత, సరివచ్చెడి? దానిఁ బెంచ సాఁగెనితఁడు వేఁ
దఱువాఁ" డంగురుసుమి త, త్తఱపడితివి దారి నొఁడు దగులక పుత్రా.

క॥ తిరుపతివెంకటభోగము, లెఱిఁగించితి యశము సురిఁగెనే? యింతట, నె
వ్వరో తకరుఁ గిర్తిపరులం దొరకెరె తాదృశులు నిబుధపూర్వపులెందున్.

చ॥ ఇది కదె? నీవు ప్రల్లదము లెన్ని పరించినఁ దేలు సాగ మీ
చదువునఁ గ్రొత్తగాఁ జెడు యశమ్మది లేశము లేద చాఁకఁగయి
చదరయి నిల్చి యిప్పటికిఁ జాల దినమ్ములు పోవుదెంచె ని
య్యది గని పూర్వ లెనిజము లంతయు నుండిన నెంతనేడ్తురో. ౧౧౫

ఉ॥ కావున నున్నకీర్తికె కావలె బోలెఁగుచోటు నీవు నిం
దేవిధి నేనిఁ గొంత గొను మింగల దాతఁడు నీకొసంగఁగా
నావల నిల్చినట్టిదియె యాత్మకికిన్ సరి పోవు "మానియే
పోవు నుపోవనీ? యశము పోని? కనుఁగాఁగియ హేలు పర్భకా.

(*శ్లో॥ భాగ్యవన్తం ప్రసూయేథా, మాశూరం మాచ పణ్డితం, శూరాశ్చ కృ
తవిద్యాశ్చ వనపుత్రావసంగతాః" (ఇతి ద్రౌపదీం ప్రతికుంత్యాశీః)

క॥ తలఁగు నిఁకఁ గీర్తి యనుకొని, పొరిఁ బొరి లిఖియించితీవు బూతులు దానం
బెరిఁగెడినని భయపడు నతఁ, డకసితివే? హేతు వర్భకా? యిప్పట్లన్. ౧౧౬

చ॥ నను హరిశాస్త్రిగారి నొక మోటకు నీ వలవేంకటేశ్వరున్
గనలి యవాచ్యముల్ గిలుకుకైవడి నేవినొ వ్రేల దాని గా
యన" జగమింత యుండ నను నాయలఘుం డటు దూఱు టే సుమీ?
ఘనతను నొప్పికొంట"యని కైకొనె మోదము నాఁగవింటివే. ౧౧౯

సీ॥ భోగిపీఠలుఁడయ్యు భోగిపీఠలుఁడయ్యు భోగిపీఠలుఁడె యప్పణ్యమూర్తి
విభ్రమద్గతిఁ యయ్యు విభ్రమద్గతియయ్యు విభ్రమద్గతియె యవ్విశ్వమూర్తి
అచలానుగలుఁడయ్యు నచలానుగలుఁడయ్యు నచలానుగలుఁడెయయ్యనలమూర్తి
శృఙ్గసఙ్గలుఁడయ్యు శృఙ్గసఙ్గతుఁడయ్యు శృఙ్గసఙ్గలుఁడె యాఁజ్ఞమూర్తి
తే॥ గీ॥ సానుగలుఁడయ్యు నతఁడు దా సానుగలుఁడె
వేశవరుఁడయ్యు నాతఁడు దా వేశవరుఁడె
క్షీరహితుఁడయ్యు నతఁడు దాక్షీరహితుఁడె
ఏమొ యూఁగు దీనఁ గలదాన నొడ్డెజమఁడు. ౧౨౦

(మాసె భవత్ప్రతిష్ఠ యిదెమాకు నసునన్నది మానిపోవు)

చ॥ అతిమతి నేవిదో గికి యుంతన "దేవళనుండఁ బో దిఁటె
దిరుపతి" నంచు నెంచు భవదీయవివేకము "వార్ధి దోయిటన్
బురపురఁ దోడి లోఁగె," నని పొంగె నాసిద్ధము వెల్ప సం
బరపడు పేల నీముదము పల్చన సేయవలెన్ గుమారకా. ౧౨౧

ఉ॥ మాయను సూర్యుఁడున్ శశియు మాయఁజరాచరజంతుజాలముల్
మాయను భూమియున్ దివియు మాయను సప్తకులాచలమ్ములున్
మాయనివస్తువేది? నినుమాయదె, తిర్పతి వేంకటేశ్వర
శ్రీయుఁ బ్రతిష్ఠయున్ మిగులఁ జేవఁడదావయి పొల్చు నెప్పుడున్. ౧౨౨

గీ॥ జగమఖిలమాశ్రితపాపవశమునమునుఁగ, నయ్యవనఁగూడ నచలస్థాయలగు శేష
*శయ్యపైఁ బొల్చు వేంకటేశ్వరుప్రతిష్ఠ, దానిమాయించునొకరికిఁ దరమె పుత్ర.

(దేవీభాగవతే 3వ స్కంధమునుండి.)

(బ్రహ్మ*శ్లో॥ ఏకార్ణవేపు రాజాతే నష్టే స్థావరజఙ్గమే,... నాఽశశ్యాంతర
ణి సోమం నవృక్షాన్నచపర్వతాన్,...ఉత్తరన్ సలిలే తత్రనూవవ్వ
క్షసహస్రకమ్,... తతోఽహం నాళమాలంబ్యవారిమధ్యమవాతరమ్

తదా తత్ర మయాదృష్టః పురుషః పరమాద్భుతః, మేఘశ్యామశరీరస్తు పీతవాసాశ్చతుర్భుజః, శేషశాయీ జగన్నాథో వనమాలావిభూషితః,... తమదాద్రాక్షం మహావిష్ణుం శేషపర్యంకశాయినమ్- యోగనిద్రా సమాసక్త మవిస్పందిన మచ్యుతమ్, శయానంతం సమాలోక్య భోగిభోగోపరిస్థితమ్, చింతామవాప్య మహతీం జాతాకింకర్తవ్యతా నారద.)

(ఊరక లేనిపోనికా ర్యంబు) భవద్గుణం బెఱుఁగ [illegible])

ఉ॥ "కొందఱు తద్గుణం బెఱుఁక కూరక యూరక లేనిపోనికా
ర్గంబు" గతం బెఱుఁ[illegible] యంతయు నింతయు గాక పూర్తిగా
నెంచుచు సర్వముం దెలిసి యేవపుఁ గావలము [illegible] గో
సం[illegible] నీప్రచారముల్. ౨౮

([illegible] సెపింపు వంచు)

[illegible] "[illegible]" నంచు [illegible] దట్టు [illegible] పూని [illegible]
[illegible] నేమనుచుఁ [illegible] సూ [illegible]
యుతనిదయా [illegible] చెప్ప [illegible]
[illegible] ఘట [illegible]

మ॥ [illegible] ద్వేషము తో [illegible]
[illegible]
[illegible] చేసి [illegible]
[illegible]

([illegible])

మ॥ [illegible] నీ
[illegible]
[illegible]
[illegible]

ఉ॥ తా [illegible] చుసట్లన
జ్ఞాని [illegible] పలుకు [illegible]

జ్ఞానియుఁ గర్మమున్ దలఁచి కష్టము నెట్టులొ సైఁచి వచ్చుజ
న్మానముఁ గూడఁ బెట్టుకొనఁగా గమకించు సుకర్మపుంజముల్. ౧౨౮

(ముష్టిచెంబుంగొని...బొంగుబుజాన వేసికొనిపోదుము)

ఉ॥ "బొంగు బుజాన వైచికొని పోయినఁ" బోదురుగాక "ముష్టిచెం
బుం గొనిపెట్టు" మంచపుగఁ బోయినఁ బోదురుగాక గంగిరె
ద్దుం గొని "దేవుఁ" డంచుఁ బలుత్రోవలఁ బోదురుగాక దేవనిం
దం గురునింద సేయుగదా యిలవారల కేల యగ్గదో. ౧౨౯

ఉ॥ శక్తుఁడవేని దేవగురుసంస్మరణం దిగఁ ద్రావి పై నికృ
ష్టోక్తులు ప్రేలుదుర్మదులయుల్లములం బగులింపు, ధర్మశా
స్త్రోక్తులు సమ్మతించు నిది; యూరక తీరికకల్మి నేటియ
వ్యక్తతఁ బక్కదానరుల కగ్గదు నీసరులేమి కైసరా. ౧౩౦

(*శ్లో॥ గురునిందాకరం దృష్ట్వా, ధావయేదథ వాసయేత్, స్థానం వా తత్పరిత్యాజ్యం, జిహ్వాచ్ఛేదః, క్షమో౽పియః, (ఇత్యాదికం, స్కాందోత్తరఖండే ద్రష్టవ్యం, అపిచ మన్వాదిస్మృతయో౽ప్యేవమేవ బోధయంతీతి సర్వవిదిత మిత్యలం విస్తరేణ)

(బొంగుబుజాన వైచుకొని పొమ్మిఁకఁ దిర్పతివేంకటేశ్వరా)

ఉ॥ "బొంగు బుజాన వైచుకొని పోఁడు" వరాంగముమీఁద నెక్కి మా
ర్దంగిక రావ ముప్పతిల "దద్ద దదిందక దద్దదోం దదోం,
దొంగిణతక్క - తక్క,, యనుతొల్లిటికాళియమర్దనంబు జ్ఞ
ప్తిం గొలుపుంజుమీ తుదకు వేంకటనేతపదారవిందముల్. ౧౩౧

(మాసినమూవపేరుగళనముండనము...నీవేసము సూడ నెవ్వరికి వేడుక)

ఉ॥ వాసునివాసికిన్ సరిగ దైవము తత్తదుపాధిరూపముల్
భాసిలఁ జేయు నీకు నగపట్టెను దేవునిగ్రీవ నక్కటా!
"మాసినమూవపేరు" కనుమాయనివ్రజఘుజోడు గల్గు శ్రీ
వాసుఁడు నీకుఁ గన్పడఁడు వాస్తవరూపముతోడఁ బుత్రికా. ౧౩౨

ఉ॥ స్వామి ధరించు*వజ్రకవచమ్ము నెఱుంగుదె? యెన్నికోటు లా
నో? మహిపాలుఁ డెవ్వఁ డిడెనో? యటువంటివివేకులెల్లరున్
బామరులా? దురద్యములపద్ధతుల న్నెగడింప సొమ్ము వ
జ్రమ్మరియాద కొప్పెడిధరాధిపతుల్ సువివేకులా సుతా? ౧౩౩

(వేంకటాచలమాహాత్త్మ్యము ౫ ఆ, నుండి)

* వ॥...నృపాలుండు( ఆకాశరాజు)హరికి...జీవరత్నకలితశతభారకిరీటంబును, ...మూడుబంగారుకంటెలును, అనర్ఘ్యరత్నఖచితపతకహారంబు లాఱున్నొకటియు, ...ఒక్కదివ్యమౌక్తికహారంబును నింబఫలప్రమాణంబులైనముత్యాలపోగులు రెండుజోళ్లును, వెలలేనిభుజకీర్తులును, నాగాభరణంబులును, అఱువదినాలు గపరంజినందిటితాయెతులును వజ్రపద్మరాగకాంతులనొప్పిన ద్వాత్రింశద్భారకంకణంబులును, వీరముద్రాద్యంగుళ్యాభరణంబులును, పంచాశద్భారకనకకటిసూత్రంబును, కంఠాదిపాదపర్యంతం బావరించిన యేకాదశశతభారవజ్రకవచంబును, అష్టాదశభారకనకమయపాదుకాయుగ్మంబును,... శ్రీనివాసున కలంకారమ్ముఁ జేసి ఋషులు మంగళాష్టకంబులు పదువఁగా ...కనకరత్నాభరణభూషిత యైనకన్యకను హరికి ధారాదత్తంబు చేసి..., (విస్తరమందేమా)

(శౌర్యము లేనివాఁడుగద శంకరుఁడు.)

ఉ॥ ఈశునకమ్ము కృష్ణుఁడయి యీశుఁడు పుస్త్రితయం బటుల్ పొరి
న్నాశము సేసినాఁ డనట నస్మాడిచో నెటు "శౌర్యహీనుఁ"డన్
రాశికి రానిమాట జనరంజకమా మదిలోన నర్ధనా
రీశుని బెట్టి వ్రాసితివొ యీమడి; దానఁ గవిత్వభంగమా ౧౩౪

ఉ॥ "శౌర్యము లేనివాఁడుగద శంకరుఁ" డంచొక బొంకు బొంకితే
యార్యులు నిశ్వసింత్రు "నిటలాక్షుఁడు శూరుఁడు గాఁ,. డటన్న నీ
ధైర్యమదేమొ? దేవగురుతత్త్వముపట్టునఁ గూడ బొంకులన్
గార్యమకార్యమున్ మఱచి క్రక్కెదవెక్కడిపాప మక్కటా. ౧౩౫

(నిం దిరుపతివేంకటేశుఁ డనఁ దీరదు తిర్పతివేంకటేశ్వరా)

చ॥ "తిరుపతివేంకటేశుఁ డనఁ దీర" దటంచొకవాక్కు డొక్కి పైఁ
"దిరుపతివేంకటేశ" యని దీర్ఘము నేమని తీసితోయి? యే
మఱితొ? విడంబమో? యది ప్రమాదమొ? హాస్యమొ? తప్పు నాసికో
నటిముటిఁ బాచితమ్ముగఁ బదాహ్వయముల్ స్మరియించుటో సుతా. ౧౨౬

(దాసరుల్ తిరిపము నెత్తువేళ నినుఁ దెల్పఁగ)

చ॥ తిరిపము నెత్తువార లొకతిర్పతివేంకటదేవు మాత్రమే
స్మరణ మొనర్ప రొక్కొక రుమారమణుల్ మఱి రాముఁ గృష్ణు సం
స్మరణ మొనర్తు రేటికివి సాఁగనికల్పన లింతమాత్రనే
వరదుఁడు వేంకటేశ్వరుఁడు వైభవశూన్యుఁ డెటుల్ కుమారకా. ౧౨౭

ఎంచి కనంగ లేదుకదె? యొన్నఁడు నర్భకి? *నాగయప్పరా
వంచును "స్వామిసన్నిధి" యటంచును "బైలె" యటంచుఁ దంబురాఁ
గొం చరుదెంచుభిక్షుకులఁ, గొండొకఁ డేసి స్మరింపరేమి? య
య్యంచితువాసి గాసిలుట కొనుకొని మానము లిట్టిగానముల్. ౧౨౮

## హిందూస్థానీ కీర్తన.

*అప్పారావు, దునియామే, నై రాజా, అప్పారావుస్వామిసన్నిధి బైలె, అప్పారావు వైకుంఠమే నై రాజా. అప్పారావు కాశీమేయినుకె టిరే ' పల్లి॥ ఖానే లడ్డూ దియా, పీనే తంబల్ దియా, ఆత్నే లకిడీ దియా, సోనే కంబల్ దియా, దునియామే నై రాజా, అప్పారావు ॥౧॥ పీనేలోకు రాజా, హుక్కా దియా రాజా, గుడ్గుడ్ దియా రాజా, చిల్మ దియా రాజా, గంజాయి దియా రాజా, చిప్టా దియా రాజా, దునియామే నై రాజా, అప్పారావు ॥౨॥ బైఠ్నే చెత్తర్ దియా, సోనే తప్పత్ర్ దియా, యేలూర్నే, యేక్ బడా సత్తర్ దియా, దునియామే నై రాజా, అప్పారావు ॥౩॥ దూప్మే ఛత్రీదియా, పాఁవు జూతీ దియా, సిర్కైటోపీ దియా, ఛడ్నే ఘోడీ దియా, దునియామే నై రాజా, అప్పారావు ॥౪॥ రోటీ ఖానేలోకు, రోటీ దియా రాజా, ఘూం, తీనేలోకు, ఘూం, ద్దియా రాజా, దునియామే నై రాజా ॥౫॥ బామన్ లో

కుర్ రాజా, ఏకేత్సత్తర్ దియా, అల్లీ దియా, రాజా, బైగన్ దియా రాజా, డాల్, దియా రాజా, ఖై, దియా రాజా, ఘీ, దియా రాజా, నష్టక్ దియా రాజా, దునియా మే నై రాజా, అప్పారావు ॥౬॥ కాశీరోట్టు దియా, జగన్నాథ్ రోట్టు దియా, మదరాస్ రోట్టుదియా, ప్రయాగ్రోట్టు దియా, గయారోట్టు దియా, దునియామే నైరాజా, అప్పారావు స్వామిసన్నిధి బైఠే'' ॥౭॥ ......ఆఆఆ

(షరా:— ఈమహాపురుషుని పుణ్యకార్యములనిదేరీతిని బైరాగులుగూడ గానము చేయుచుందురు. ఇయ్యనఘుఁడు సాక్షాద్భగవద్భక్తుఁడై జనులపాలిటికి భగవంతుఁడేయై యుక్తాయుక్తవిచక్షణత నెఱిఁగిన దాతయై నెగడెనఁటి? ఈతనియుక్త దాతృత్వమునుగూర్చి యొకమహాకావ్యము వ్రాసినఁగాని యింతతోఁదేలునదికాదు, భస్మాహుతిప్రాయముగ సొమ్ము వమ్మొనరించు నేఁటి దాతల కనేకులకీయనఘుని చరిత్రము నీతిగఱపఁగలదని యెంచి కొలఁదిదినములలో నీధర్మాప్పరాయలపుణ్యచరిత్రమును వ్రాయనెంచి యిప్పటికి గ్రంథవిస్తరభీతిచే నింతతో విరమించుచున్నారము.)

ఉ॥ ఎవ్వని పేరు చెప్పికొన నించుక మృష్టియుఁగూడఁ బుట్ట దా
గవ్వ నెవండు పాడుఁ ద్రిజగమ్ములు మోసినవానిఁ దక్క నీ
నవ్వున కర్థమేమి? యలనారయభూరమణుం డలంతియే?
యెవ్వరు నీకుఁ జెప్పఁగల రేనిను బ్రేలెదు తోఁచినట్లుగన్. ౧౩౭

చ॥ అతని చరిత్రమున్ వినిన నాన్నృపుఁబాడిన నానదాన్యదా
తృతకు నమస్కరించినఁ దదీయయశమ్ము పఠించు భిక్షుక ప్ర
తతిపదస్ఫురద్రజము ఫాలమునన్ ధరియించినన్ భవ
త్కృతము కృతఘ్నతాభర మొగిన్ శమియించు నటుల్ పొనర్పనా. ౧౩౮

(తిరుపతి పీఠి వేఙ్కొకప్రదేశముఁ జేరతివేని నీ, పరపతి యెంత యున్నదిఁయొ పైఁబఱుఁ దిగ్పతి వేంకటేశ్వరా)

చ॥ తిరుపతి వీఠి వేఙ్కొకప్రదేశముఁ జేరిన వేంకటేశుఁ డే
పరపతి నుండెనో యెఱుఁగువాంఛ జనించిన దేమి? చూడుమా

*కురుపతిపర్వత మ్మరిగి కొండొకయచ్చటనున్న వేంకటే
శ్వరు; మది సందియం బుడుగు సంశయముండుట నష్టి పుత్రకా, ౧౪౦

(ఆంధ్రీకృత శ్రీనివాసవిలాసము ౧, ఆ, నుండి,)

* క॥(3) కురుమతియనఁ గుర్మతియనఁ, గురుమూర్తియనంగ మఱియుఁ గుర్మా యనన్, గురుపతియనఁగాఁ బరఁగెను, ధరణీధరరాజమొకఁడు ధరణిన్ వఱలున్, ౩౮"...శా॥ "దూరస్థమ్ముగు శేషభూధరమునందు న్నేవసింప న్ననున్, జేరసె లేక మదియుభక్తతతి గాసిన్ జెందు,, నంచున్ గృపా, పారావారుఁడు వేంకటేశ్వరుఁడు దాఁబద్మాలయంగూడ పెంపారన్ గుర్మతిధారుణిధరము నధ్యష్ఠించి మించెన్ వెసన్" ౪౧" (౪, ఆ, మునుండ) సీ॥ పదునాల్గులోకముల్ బహునిష్ఠచే నహర్దివ మొనర్చిన భాగధేయమనఁగ, ముముక్షుపుణ్యాటలుగట్టి మొక్కుగా రలరోగతతులు మాన్పు మహౌషధంబనంగఁ, గురుమతక్షోణిధ్రగుహాలోనఁ బుట్టిన లలితమహేంద్రనీలంబనంగ, ముక్కరానన్వయమందుఁ బుట్టుభూపాలకులార్జించుకొన్న పుణ్యంబనంగఁ తే॥ గీ॥ కాయకమ్ముల కెనయు నాకారగరిమ, గలిగిదయచిమ్మురూపము గలిగి చెలఁగు, విశ్వభరుటవ్యమంగళవిగ్రహంబు, గాంచవచ్చుఁ గన్నులకటపుదీఱ" ౭౫" సీ॥ ఘుయమూర్తశైలకందరవిహారమొనర్చు ఫణిశైలనాథ తుభ్యం నమోఽస్తు, కుర్మతిక్షోణిభృద్గుహాలోన వసియించు హస్తిశైలేశ తుభ్యం నమోఽస్తు, కుయమతక్ష్మాభృద్దరములుంచుచున్న నీలాచలాధీశ తుభ్యం నమోఽస్తు, కురుపతక్ష్మాధ్రకందరనున్న శ్రీరంగపట్టణాధీశ తుభ్యం నమోఽస్తు' తే॥ గీ॥ భవ్యకరుణాసముద్ర తుభ్యం నమోఽస్తు, పద్మభవముఖ్యవినుత తుభ్యం నమోఽస్తు, పరమపురుషపరమేశ తుభ్యం నమోఽస్తు, భద్రకరిరాజవరద తుభ్యం నమోఽస్తు,, (విస్తరమందే చూడఁదగు)

చ॥ కురుపతిపర్వతంబు గనుఁగొం టెటులందువొ యాత్మకూర్పభున
బరిచితుఁ జేసికొమ్మతనిపట్టణసీమకు నుత్తరమ్మునన్
బరఁగెడు నా గిరీంద్ర, మట భాసిలు వేంకటనేత, వాని న
న్నరపతి యింటివేలుపుగ నమ్మి భజించు ననేకభంగులన్. ౧౪౧

శా॥ దేవబ్రాహ్మణభక్తిశూన్యమతిపృథ్వీనాథుఁ డెంతేని న
ద్భాగ్యుం డాగమదేవదేశికులనిందన్ జేయునవ్వారిఁ గ
న్గొ వాంఛింపఁ డెఱుంగఁ జెప్పితిని నీకున్; వైష్ణవగ్రామణీ
సేవాతత్పరుఁ డానృపాలుఁ గన జేజేఁ జూచినట్లుండెడిన్. ౧౪౨

మ॥ సిరిఁ జెన్నారు మొగమ్మునన్ దిరుమణిన్ శ్రీచూర్ణముం బూని శ్రీ
హరినామమ్ము జపించి సాపశి యథార్థాలంకృతుల్ దాల్చి భా
స్వరవిద్వత్కవిగాయకుల్ గొలువ నాస్థానమ్మునన్ బొల్చున
న్నరనాథున్ గనుఁగొన్న దేవగురునిందాపాపముల్ రూపఱున్. ౧౪౩

ఉ॥ చేయఁడు పాత్రదానములు చేయఁడు నర్థానమస్కృతుల్ మఱిం
జేయఁడు వైదికార్చనలు చేయఁడు విద్వదుదారసత్కృతుల్
శ్రీయు యశంబు దాతృతయుఁ జేవయుఁ బొల్చెడివాఁడు సత్కవి
ధ్యేయుఁ డతండు పండితవిధేయుఁ డహేయుఁ డెఱుంగఁ జెప్పితిన్. ౧౪౪

ఉ॥ ఏగతి వేని నీదుమత మెట్టిదొ కన్గొని నీకుఁ గల్గని
ద్యాగరిమమ్ము తేల్చి యుచితం బగుసత్కృతిఁ జేసి మీఁద న
య్యాగమవేద్యుఁ డున్నగిరి కంపు సహాయుల నిచ్చి యూరకే
వాఁగుటె కాని నీ వెటకు వారక పోవఁగ లే వెఱుంగుదున్. ౧౪౫

మ॥ అసహాయమ్ముగఁ బోకు మేగునెడ నయ్యద్రీంద్రముం దెందు *వ్యా
ఘ్రసమాజమ్ములు "గాండ్రుగాండ్రు" మనుచుం గర్జిల్లు నందెందు బ్ర
హ్మసమాజంబులు నేసమాజములు నేమం బీయ వీదోసముల్
పసి గట్టంగల వామెకంబు లచటన్ భద్రంబు సూ పుత్రకా. ౧౪౬

* వ్యాఘ్రసమజ ఇతితుయుక్తం, తథాఽపీదం కేవలస్వార్థమాత్రతత్పరత
యాన ప్రవర్తత ఇతి కృత్వాసమాజ ఇత్యేవ ప్రయుక్తమితితురహస్యస్

ఉ॥ భక్తు లనేకు లయ్యెడకు వచ్చుచుఁబోవుచు నుండ్రు వారిపై
రక్తిగ నుండు నంట? యవి, బ్రహ్మసమాజము భక్తదూరమౌ
రిక్తమతమ్ము గానఁ జెలరేఁగఁగ వచ్చునటంచు నెంచి సు
వ్యక్తముఁ జేసితిన్ దగినయట్లుటకుం జని చూడు మెంకనన్ ౧౪౭

క॥ కురుమతి యని కుర్కృతి యని, కురుమూర్తియనాఁగ మతియుఁ గుర్వూర్తియనన్
బరఁగెడిగిరి యది యచటం, గురుమూర్తియె నీకుఁ దోఁచు గురువిభవముతో

చ॥ "తిరుపతి, వేంకటేశ్వరుని తేజమునన్ యశ మందె,, నంచు ము
న్నుటిముటి వ్రాసి తిప్ప డిటు లందుకు భిన్నము గాఁగ వ్రాసి తే
మటితివాని బుద్ధి కీడ్వడెనని "మాదిగమంచపుఁ" గుక్రియోని యెదోని
యెఱుఁగఁగ రాదు సంకరము లీవు లిఖించుచుగుల్ కుమారకా ౧౪౯

చ॥ తిరుపతివేంకటేశ్వరులతీ రది యర్భకని చంద్రచంద్రికా
స్ఫురణము భాస్వదాతపవిభూతి జ్వలజ్జ్వలన ప్రభాధురం
ధరమును గా నెఱుంగుదురు తజ్ఞులు మోఱకులోని యెటేసియుం
దిరిగెడి వారినాలుకలు తెద్లును గావుసుమి కుమారకా. ౧౫౦

ఉ॥ అంబ నెఱుంగుదేని మహిషునాగడ మాఁగినతల్లి యాపెసిం
గంబు నెఱుంగుదేని దితిజగర్వము ఖర్వ మొనర్చి పేర్చె నా
యంబయు సింగముల్ విడిగ నాకృతులన్ ధృతి మాలి యున్నని యీ
వెంబడగొట్టుపోఁడుముల వేడబము లిఖియింతు వేటికో. ౧౫౧

(కాసుల పూరుషోత్తముఁడు ... శ్రీకకుళాంధ్రదేవుపైఁ జేసినయట్లు
మేమును రచించితి మీరాసితికార్థము)

ఉ॥ కాసుల పూరుషోత్తముఁడు గట్టిన పద్దెము లెల్ల * భక్తి కా
వాసము లీవుగట్టినవి బ్రహ్మసమాజసమాశ్రయత్వపు
దోసము వెళ్లఁ గ్రక్కుటను దూఁడగపుం జెముగంప లద్దిరా
కాసులత్రోవ కాసులకు కాసుల కూరక దేవుఁ డిట్టిదే. ౧౫౨

(కాసుల పూరుషోత్తముని శతకమునుండి.)

* సీ॥ అన్నటలేవనికదానియటచేతఁ జఱచెగ్ర్ధతసభాస్తంభంబుదాన వేంద్రుఁ। డచ
టలేవనికదానియస్త్రరాజంబేసె గురుసులుంపుత్తరోదరమునందు। న
చటలేవనికదానియతికోపినని చెఁ బాండవులునన్నవనికిఁ గౌరవకులేంద్రుఁ
డచటలేవనికదానియాత్మయసభను ద్రౌపదివల్వలూడ్చ నగ్ధ్వజుండు।
గీ॥ లేకయచ్చోటులనుగల్గలేదెయుండు। కేవు కేవలమిచ్చోటఁ గల్గుటను దె
చిత్రచిత్రప్రభావ దాక్షిణ్యభావ। హతనిమతజీవ శ్రీకాకుళాంధ్రదేవ॥
సీ॥ భక్తిచేసినశిలాప్రతిమమాత్రమె కాని హరియిఁదుఁ గలుగునాని యు

నెడువారు। స్వామి యొందుండిన సత్యంబు చూపకయుండు నేని? యనిప
లుక్రుచుండువారు। బుద్ధావతారంబుఁ బూనినాఁడఖిలంబు గనికన
నట్టుండున నెడివారు। దేవతామహిమంబు దెలియునేని? యేమేమిన
డువనున్నదో? యనినుడువునారు। తే.గీ॥ నీకునిత్యోపచారముల్ లేక
యున్న। లోకులిట్లాకొంద్రు పరాకిదేమి" చిత్ర॥ సీ॥ ధర నూటయె
నిమిదితిరుపతులందు శ్రీకాకుళంబరయఁ బ్రఖ్యాతమేని, ఆంధ్రనాయ
కుఁడ పంచఖిలదేశంబుల నిను గీర్తించుటే నిజమయ్యెని। వైఖానసో
క్తికి వంచసరాకుండ నెఱుకు చూపిన మాటనిక్కమేని। వైకుంఠుఁడ
వు స్వయంవ్యక్తిగా నర్చావతార మొందితివండ్రు తథ్యమేని! తే॥గీ॥
నిరతపూజోత్సవములు నిర్విఘ్నములుగఁ, జేసికొనకున్న నీకుఁ బ్రి
స్థితగలదె॥ చిత్ర॥ సీ॥ ఆలువిర్వురు హాకురాలు భూదేవియై యఖిలభార
కుఁడను నాఖ్యదెచ్చె, నిష్టసంపన్నురాలిందిరభార్యయై కామితార్థ
దుఁడన్న ఘనతదెచ్చె। కమలగర్భుఁడు సృష్టికర్తసూనుఁడై బహు
కుటుంబకుఁడన్న బిరుదిదెచ్చె, కలుష విధ్వంసి యాగంగకుమారియై
పతితపావనుఁడన్న ప్రతిభదెచ్చె గీ॥ నం బిడ్డలుఁ దెచ్చు ప్రఖ్యా
తిగాని। మొదలనుండియు నీవు దామోదరుండవె,, చిత్ర॥ సీ॥ నిర్వ్య
స్త్రపుత్రుఁ దెవ్వీకకు రాని యశాశ్వతపువనుల్ సేయు సంతతము జగతి।
వేఱొకమగ్గుకు గాఁగుఁ డందనిమా సాలతల స్త్రీపురుషులలం తెనెట్టు
నీతలోఁ దగి లోకమాత పత్నీపక్ష దృష్టిఁ జంచలవృత్తిఁదిరుగుచుందు, నీ
వనస్యకృతాదిబిడ మాయావిధానములఁ జేయు దెవ్వరిఁదొలఁగనీక। గీ॥
నొకరికం తెగుకాది కులాంకమీను। ఇంతవఱకున దెలిసెనేయిం
టివరుస॥ చిత్ర॥ సీ॥ సకలనుష్కృ నీవనై నొకక్షేత్రమునకు నిచ్చఁబ
రుండునాఁ డెంతగలవో। తనబిడ్డఁడని యశోద నేల సొత్తులనిదు
కనుద్దాదునాఁ డెంతగలవో। తమకులమాగత్తి దక్కఁ జూకొనఁగని
న్నెన్నుక పెంచునాఁ డెంతగలవో। భయము లేని మొఱుఁగక బ్రాహ్మణు ప
గకనై గంతులువైచునాఁ డెంతగలవో। గీ॥ పసుపు గలవాఁడ వేమి?
ప్రాఁబుఁలుకులంగఁ। దేవవరిముకుక్కూరు లెంతగలవో లేవో॥ చిత్ర॥
సీ॥ పక్షంబుగలదండు పాండుపుత్రులయందుఁ జండుపుల్ పడినట్టి పాటులె

మి। పూర్వజన్మమునందుఁ బూజించెగజమంద్రుఁ గజరాజు పొందిన గాని
యేమి। యలకుచేలునకు బాల్యస్నేహితుఁడవఁద్రు నెఱిఁగుచేలుఁడు బ
డ్డ నెవ్వయేమి। ప్రహ్లాదుఁ డాజన్మభక్తియుక్తుండంద్రు ప్రహ్లాదుఁ డొందిన
బాధలేమి, గీ॥ యెంతయాలస్యమున వారి నేలినాఁడ। విట్టిదే నీదయారసం
బెంచిచూడ॥ చిత్ర॥ సీ॥ నీ బొడ్డుతమ్మిలోనికిఁ జొచ్చి చూచిన నలువకు నీలోఁ
తు దెలియకున్నె। బహుసహస్రాంగనాగృహములనినుఁగన్న మునిరాజునీ
మాయగనకయున్నె। నీవిశ్వరూపమెన్నికచేసిపాడఁగన్న నరుఁడు నీ
యుర్వదా నెఱుఁగకున్నె। తన మనఃపీఠినిన్ను నిశమారాధించు హరుఁ
డుభవత్తత్వమరయకున్నె। గరువమేటికినీమర్మమెఱుఁగరనుచుఁ। దెలిపి
న మహాత్ములకునైనఁ దెలియకున్నె॥ చిత్ర॥ సీ॥ ఎక్కడనీకన్న దిక్కు
లేనట్లనిన్నర్చింతురబ్జగర్భాదిసురలు। మదియందుఁ గతిలేని మాడిక్కు
మహిమును లీన్యయందె లక్ష్యముల్నిలిపికొంద్రు । ఇలఁదరణోపాయ
మొందులేనట్లుగా సజ్జను లీకథల్ చదువుకొంద్రు । పగతురమొయ్యెడ
బ్రతికెదమన్నట్లు దనిసిరినీచేతదనుజులెల్లఁ। గీ॥ తత్త్వమరసిన శుద్ధబుద్ధ
స్వరూప। మింతయధికారమెన్నఁటి దేమిచెపుమ॥ చిత్ర॥ ...”

ఉ॥ కాసుల పూరుషోత్తముఁడు గట్టినపద్దెములందు (1) రామునిన్
రోసెను (2) కృష్ణురోసె మఱి (3) రోయఁడ తిర్పతివేంకటేశు; నీ
యీసునకున్ సహాయుఁ డతఁ డెట్లగు? వారల కీవభేదమున్
జేసెదొ? నీదురుక్తు లవి నీదుశిరస్థలి నెక్కి ద్రొక్కెడిన్. ౧౫౩

(1) సీ॥ కులగురుద్వేషి సుజ్జలుగ వెన్కని కాచి నిష్ఠురమంత్రము లోర్చినావు।
పూర్వదేవతలు కాఁపురమున్న పురియందు వంచించి యగ్గిఁ బెట్టించినా
వు। తాతలతరమునఁ ద్రవ్వించిన పయోధి పేరుగాఁ గొంత పూడ్పించినావు
మోసమాటెఱుఁగక మోహించి వచ్చిన యెలనాగముక్కు గోయించినా
వు। తే॥ గీ॥ బళిర? నీవంటిధార్మికుఁ బ్రస్తుతింప। గొదవలింకేమి కైవ
ల్య మొదుట వచ్చు. చిత్రి॥

(2) సీ॥ కడుదొంగతనమునఁ గన్నతల్లి నయింత నీకని బిడ్డవిగఁ బెంచెనినుయశోద
జననిగర్భముదించుకొనిన వేఱొకతల్లికడుపుఁ జేసి కొనంగఁగలిగెన
న్న। తండ్రి వివాహయత్నము సేయ నొల్లక తగులుకవచ్చెనీధ

గృపత్ని । యన్న రారాజౌకీసున్ననీ సోదరియింటికి జోగిరానంటుకొని
యె । తే॥ గీ॥ నిట్టినీసాంప్రదాయంబుగుట్టు బెట్టు, రట్టు సేయుదుఁగను
మునాబట్టుతనము. చిత్ర॥

(3)సీ॥ అప్పనంబులు గొను నఖిలదిజ్మండలేశ్వరులచే వేంకటాచలని
వాసుఁ । డరుదుగా నటువదాటవసరంబుల మహాభోగంబు గొను
సీలభూధ్రవరుఁడు । పానకంబాలుసాబాలు భక్తులకిచ్చి యెసఁగును
మంగళాద్రీశ్వరుండు। పుట్లకొలంది హైపూఁత గాఁగొనుమంచిగందంబుసిం
హానగప్రభుండు । తే॥ గీ॥ సాటిసాములరీతిని చోటనీవు । మూర్తి
మత్త్వంబుఁ జూపక కీర్తి గలదె. చిత్రి॥)

ఉ॥ "దేవునిఁ దిట్ట రా" దనియె తెల్పుదునోరి "గురుఁ దిట్ట రా" దటం
చే వినిపింతునోరి వృథయె యీయుపదేశములెల్ల నెంతదు
ర్భావుఁడు గూడ "నీవను లపాత్రము" లంచు నెఱుంగు నట్టిచో
నే వచియింప నేలరి ఫల మయ్యది కోరి యిటుల్ వానర్చెదో. ౧౫౪

ఉ॥ "నెట్టికి నేదిరో ఫలము చేకుఱఁ బోలు" నటన్న సామెతం
బట్టితినారి యధః పతన భాగ్యము తప్పద పట్టుకుంటినారి
తిట్టెద వింతకన్న నిను దేవుఁడె యిందుకుఁ బుట్టఁ జేసె నే
నెట్టులు బాగుసేయఁ గలరి నేమయినన్ వచియించుచుండెదన్. ౧౫౫

(వివరించెద మింతకుమించి నీయపఖ్యాతినిదక్కు సామి శతకంబున.)

ఉ॥ ఇంతకు మించి తిట్టఁగలవేమిరి యదెట్టిదొ యింక నొక్క మా
ర్గాం తది విప్పుమారి భవదకుంఠితనీచతరప్రసంగవా
గ్వంతురతా ప్రభగ్నతర కాంతహృదంతర సౌమనస్యవ
త్స్వంతతులే భవద్ధృదయసాకరిసాకిరులై చెలంగుతన్. ౧౫౬

ఉ॥ ఈవటకే "యపాత్రు" లని యెల్లరు *మీనడి యెత్తికొంచు ని
ష్ఠీవనముల్ పొనగ్చగతి చేకుటె నొఁగదరియింతకన్న దు
ర్భావపు గూఁతలన్ వదరి ప్రామిఁకొనందగుభాగ్య మేమొ పు
త్రారి వెఱపేలరి పండితసదస్సున కించుక వచ్చి తెల్పుమా.

*విజయపురి 1-9-13

(1) "ఈమధ్యను జూన్, జూలై, కవిత, సంచికలో మరల తిరుపతి వేంకటేశ్వర నిందలు గన్పట్టినవని వ్రాయుటకు దురపిల్లుచున్నవాఁడను ఏతద్గ్రంథకర్తలకు మఱి యెన్నఁటికిని బుద్ధిరా నేరదని నాయభిప్రాయము..."

K. S. Raghuramaswamy

గుంటూరు 2-8-14

(2) చెట్టెక్కిన వారింతతో శాంతిఁ బొందిన సరసముగానుండును, ఇప్పటికే యపశస్సులెస్సగా వ్యాపించినది. చేయుపనియెంత మేలు చేయుచున్నదో గమనించుకొను ప్రతిభకూడ సామాన్యము కాదుగదా?'

శ॥ హ॥

వీరి దేమఱియొకటి

(3) "నేను స్వగ్రామము ప్రక్కకు వెళ్లినప్పుడు వీరి యర్థశత కాది ప్రశంసను జెప్పఁగా రూగ్యులెల్లరిది యేమియన్యాయము-... చదువుకొంటిమని తమంతటఁ దామే యొప్పికొనియు నన్యాపదేశముగనో మఱియెట్లో యింకను దిట్టితిక్కనుబడుచు దర్బారక్రపులు దైవవంచితులగుచున్నారేయనియే వగవసాగిరి వారికి మనవిగఁ గొందఱుఁ వ్రాసికొందుమనియుం జెప్పిరి మొత్తమున వీరిప్రసక్తికి సంతసించువారు లేరు, కాపథమునకె వరభిముఖులగుదురు?"

(4) శిష్యులు గురునిందాపరులైరని, తాము మందలించుచుండఁగా వారు "అదేమి చూచెద విదిచూడు" మన్నట్లు కవితలో వేంకటేశ్వరునిఁ దిట్టిదిసంతులు గొట్టసాగిరి. దేవా! పురాకృతపుణ్యవశమున నిట్టిశిష్యులులభించినందులకు ననుకొనవలెనుగాని వేఱేముండును. కానిందు సాధారణముగా ధర్మచ్యుతికల్గెడియీయుగంబున మీగీరతధర్మసంహిత తత్త్ద్దోషనివారకంబై మహాశయహర్షదాయకంబై వెలుంగుఁగాక.

బృందావనము నరసింహాచార్యులు

పొన్నూరుపోష్టు, గఁకిపాడు. బాపట్లతాలూకా.

(1913 సం॥ సెప్టెంబరు 30 తేది మంగళవారముశశిలేఖనుండి.)

శ్రీరామకృష్ణకవులు, విగ్రహారాధన నిరసనము.

అను పేర నేఁబదిపద్యములరచించి తమ కవితారత్నమునఁ బ్రకటించియున్న సంగతి పాఠకులంద ఱెఱింగినదె. వానింజదివిన వివేకులకుశ్రీరామకృష్ణకవులు సర్వలోకగురు తిరుపతి వేంకటేశ్వర పూజానిరసనరూపమునఁ దమ గూఢశత్రువుల నెవ్వరినో దూషించుచున్నట్లు బోధపడకపోదు. అయినను వారుంచిన నామమునుబట్టియు వ్రాసినటిప్పణమునుబట్టియు జనసామాన్యమునకువిగ్రహారాధన నిరసనమనియే తోఁచుటనిశ్చయము. కానఁబామరజనాళిబాగును గోరియు "స్వర్థయావర్ధతేవిద్యా" అను నార్యోక్తిని దలంచిపండితులును గవిసత్తములునునగుశ్రీరామకృష్ణకవులతోడి ధర్మవివాదమువలన నాకు విద్యాభివృద్ధియగుననియు నమ్మి వారు రచించిన విగ్రహారాధననిరసనము మాత్రమే యించుక నిరసింప మొదలిడుచున్నవాఁడను గాన సహృదయులగు చదువరు లిందలియుచితానుచితముల నారయుదురుగాత.

సీ॥ విగ్రహంబులఁ బూజించి వేదవిదులు, మునులు పొందరె జగతినిమునుపుముక్తి
వారిదారిని జనియెడి వారికిపుడు, ముక్తి రాదని నుడువుట యుక్తమగునె?

ప్రశ్న॥ దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యం, అనిశిక్షావల్లి, దేవపితృకార్యములవలన ప్రమాదము చెందకుము. అనియర్థము, దేవకార్యమన దేవతాపూజయని మనము తలంచవలయును (పరాశరమాధవీయము 41వ పుటయందు) సంధ్యాస్నానం జపోహోమో దేవతానాంచ పూజనం అని పరాశరుఁడు చెప్పియున్నవాఁడు; ఇందువలన దేవకార్యమన దేవతాపూజయని స్పష్టపడినది దేవతలనేకులుకలరు మనమేదేవుని బూజింపవలెను దేనియందుఁబూజింపవలెను? ఇదివఱకెవరు పూజించిరి? అనిప్రశ్నలు కలుగకపోవు వీనికన్నిటికిఁ బ్రత్యుత్తరములుగలవు వినుఁడుసర్వజ్ఞస్సహిమాధవః అనివ్రాసికొనియున్న బ్ర॥ మాధవాచార్యుల వారు తమపరాశరమాధవీయమున 68వపుటను అగ్నేయేపి,, శ్లో॥ అర్చ
నం సంప్రవక్ష్యామివిష్ణోరమితతేజసః, యత్కృత్వామునయస్సర్వేపరం

నిర్వాణ మాప్నుయుః,, ఇందుఁజేయవలసిన పూజ విష్ణుపూజ యనియు విష్ణునారాధించి మునులుముక్తిని బొందిరనియుఁ దెలియవచ్చిన దికదా? ఇఁక నీపూజ నెందుఁగావింపవలెననువిషయముం గూర్చి ముచ్చటించుకొందము పైశ్లోకము వెంటనే “అప్స్వగ్నౌ హృదయే సూర్యేస్థండిలే ప్రతిమాసుచ, షట్స్వేతేషుహరే స్సమ్యగర్చనం మునిభిస్స్మృతం,,......
ప్రత్యహంస్నాత్వాదేవర్షి పితృభ్య ఉదకదానంప్రతిమాదిషు హరిహరాదిదేవ పూజనం, ఇట్లుశ్రుతులు స్మృతులు పురాణములు విగ్రహారాధన గావింపుఁడనఁగా మునులట్లుచేసిముక్తిఁ బొందఁగానది తెలిసి యాచరించిన కుల్లూకభట్టమాధవవిద్యారణ్యాది వ్యాఖ్యాతృ శిరోమణులు బోధించి యుండఁగాఁ బాతాళలోకము(అమెరికా)వఱకు వేళ్లు దిగిదిగంత వ్యాప్తినందియున్న యీవిగ్రహారాధన సాలవృక్షము శ్రీరామకృష్ణకవుల వంటివారు చేయునల్పవిమర్శన చుక్రోడములయూఁపులకుఁ గదలునా? కదలదు, ఇంతియేకాదు వీరిబోధలచే రాజులవలనను బండిత పామరులవలనను నిరంతరము పూజలు గైకొనుచున్న శ్రీతిరుపతి వేంకటేశ్వరుల పూజలకు లోటు వాటిల్లునా? వాటిల్లదు, “సత్యమేవ జయతి నానృతం.’ (ఇందువిస్తరభీతిచేఁ జాలవదలితిమి)తి॥ వెం.।

ఇట్లువిన్నవించువాఁడు మహబూబుకాలేజిసహాయాం
ధ్రోపాధ్యాయపద విభ్రాజి, శివానుగ్రహవిరాజి
శివపురపు వీరభద్రపాకయాజి.
సనాతనధర్మబోధినీ సామాజికుఁడు, శికింద్రాబాదు.

ఉ॥ కీర్తి వసంతసేన, యది కేవలమున్ గుణరక్త దానికై
యార్తి శకారుఁ డూని యది యాత్మ వరించిన చారుదత్తునిన్
ధూర్తుఁడు తిట్టితిట్టి యలతోఁ జ్యులిఁ జంపఁగడంగి యయ్యన
ద్వర్తనుఁ డేమి దా మిడికెఁ? దద్గతి నీ కుచితంబె పుత్రకా. ౧౪౭

(ప్రజల్ పరమేశ్వరుఁ గొల్వనేర్చి యీ వెంగలిరాతబొమ్మలను వేఁడరు)

చ॥ “పరుఁ డొకఁ డున్నవాఁ” డనిన భాగ్యము లేదుసుమీ? కుమార, య
ప్పరువికృతుల్ గురుండు మఱిపార్థివుఁడున్ జనకుండు నిందు నె

క్రూరు దిగఁ ద్రావినన్ బరునిఁ గా దని యంటయె వేదశాస్త్రముల్
మొఱలిడు నిట్లు దాని సుకమోటను గా దనినంత నే మగున్. ౧౪౮

(1)బ్రహ్మముఁగొల్వ దైవవిశ్వాసములేదువీరికని...దూఱెదవేమి)

చ॥ వరుఁ డన నెవ్వఁడో తెలియు భాగ్యము లేకయె పోవుఁగాక త
త్పరుఁ డయి పెద్దలం గొలుచుభవ్యుఁడు భవ్యము లందఁ గల్గ న
న్నరునకు విగ్రహమ్ము నెడ నాయన పట్టున నమ్రచోట భూ
వరుకడ నెజ్జచాయఁ గనుపట్టుఁ బరాత్పరుఁ డేకరూపియై. ౧౪౯

(జీసనుక్రీస్తునుం బ్రతిమ సేవను రోసెను.)

మ॥ వరుఁ డెవ్వారికి లేఁడు? బౌద్ధులకు, నవ్వారేనియున్ దేశికా
దరమున్ వీడగ క్రైస్తవాదులకు నిత్యధ్యేయుఁడే యొజ్జ; యె
వ్వరికిన్ దూరమె నీమతం బెచట సంపాదించి తో తండ్రి? నా
తరమే నిన్నుఁ మరల్ప వర్ధిలుము శీతజ్యోతిచందమ్మునన్. ౧౫౦

(పేర్పడువనవర్తియు న్నిను సభాజనపాత్రముసేయఁడు.)

క॥ ఏవనవర్తియు ఘనభువ, నావనవర్తి యగు వేంకటాచలపతిపై
నీవలెఁ గావల మూనఁడ, సేవించియె తీరు సేవ చేకూఱినచోన్. ౧౫౧

తే॥ గీ॥ లుబ్ధకుఁడు వనవర్తియాలుబ్ధకు లెటు, గొల్తురో యట్లకొలిచెడిఁ గొసరికొసరి
ఇంతయెందుకు? చెంచురాజెవ్వఁడతఁడు, గాఁడె వనవర్తికూఁతు నేకాన్ననుసఁగె

గీ॥ వానియేర్పాటు చొప్పన వాఁడు గొలిచె, నదియు సామికిఁ దగుఁగాక యట్లు కాక
పోవుఁగాక, యవ్వానికి సేవకుండు, గాఁడనెడిదోసమును గట్టఁబోఁడు సుకృతి.

---

(1) ఈగుఱుతుగల వాక్యము, వేంకటేశ్వరస్వామివారికి సమన్వయింపదు, స్వామివారు బ్రహ్మముఁగొల్చువారల నెవ్వరిని దూఱిరి, ప్రమాణమేమి, ఇట్టివెన్నో కలవు. మఱియొకటిమాత్రము చూపుచున్నారము, "చ" వరులను బూని తిట్టెదవు బ్రహ్మసమాజను జిహ్మవృత్తివై" వేంకటేశ్వరస్వామివారు బ్రహ్మసమాజము నెవ్వరి నావేశించితిట్టినారో? ఆయీచోట్లుపనివడినచో దేవయ్యలకుఁ జిక్కు తెచ్చెడివి యని యెఱుఁగుదురుగాక.

క॥ "పేర్వడువనవర్తి" యటం, చేర్పాటొనరించితొకొ? యిటు లగు నేనిన్
దిర్పతివెంకనకున్ వాఁ, డర్పింపఁడు నుతులు నిక్కమాడితివృత్తా. ౧౬౪

(బహుమార్గవేదులం జేయులుగాఁ దలంపకుము.)

ఆ॥ వె॥ ఏకమార్గవేదియే వేది బహుమార్గ, వేది యేటివేది వేఁదు అతఁడు
ఏకమార్గ మన్న నే మనుకొంటివో? సత్యమార్గ మది ప్రశస్తితెరువు. ౧౬౫

ఉ॥ కారొకొ? రక్కసుల్ కడు నకార్యరతుల్ "బహుమార్గవేదు" ల
వ్వారలమార్గముల్ తుదకుఁ బాడఱి యోడరె? జయ్యు లైనవా
రేరును బెక్కుత్రోవలనె యేగుచునుందు రజయ్యు లొక్కటే
దారిని బోదు రయ్యది సదా జయ మిచ్చు యశం బొసంగుచున్. ౧౬౬

చ॥ అరయఁగ నేర్తు వీవు చతురంగ మొకించుక గుర్తులేదె? యే
లురిపురి నిక్కతాన నిను నొక్కట శిక్షితుఁ జేసినాఁడ నీ
చరిత మటుండె నియ్యెడ నజయ్యులయె త్రొకతీరె యెప్డు త
త్తఱపడి సారె నోటువడుతజ్ఞుల దాఁటు లనేకమార్గముల్. ౧౬౭

చ॥ ఒకయెడ మూలయె త్రొకట నొండొకయె త్రొకమాఱు ఱేనిబం
ట్లు కదలునెత్తు మంత్రికదలున్ మఱియొక్కెడ ఱేఁడె దాఁటు వే
ఱొకయెడ నన్నిటం దుదకు నోడుదు రీ "బహుమార్గవేదు" లే
రికి జయ మబ్బు వార లొకగీతినె యెత్తుదు రెత్తు లర్భకా. ౧౬౮

(నీసంగతియెల్లవారికి నసహ్యమె యయ్యెను.)

ఉ॥ ముంగల సద్గతుల్ వొలయుపుణ్యుల కెల్లను వేంకటేశున
త్సంగతి సహ్య మంతులకె నల్పుచునుందురు సర్వదా; వృథా
భంగుర మైనకుక్షి కయి పావకృతుల్ రచియించువారి కా
సంగతి యెట్లు లబ్బెడిని నసహ్య మలభ్యము కొంతమందికిన్. ౧౬౯

క॥ కటికివిదగ్ధదరిద్రుఁడు, ఘటియింప దటం చెఱింగి కావ్యార్థముపై
నటియించు ననాదృతి వేం, కటపతిసంగతియు నట్లకటని నీకయ్యెన్. ౧౭౦

(విశ్వములోన నెల్లరు వివేకులు వేడుకతోఁ బఠింపఁగా)

ఉ॥ "హైదరుబాదు" వీధి నొకయజ్ఞుఁడు హేలకు నొక్కదేహిఁ జా
మోఁది చదరంగ వేఱొకఁడు పోవుచు నొండెముఁ జూచి "కత్తి బా

గాఁ దెగ 'సా' ఫిటుల్ వలయుఁగాని యని మెచ్చె నఁటట్టులే సుమీ
నీదుకవిత్వపుంగరిమ నీతివిహీనమతుల్ పఠించుటల్. ౧౭౧

(పొంగుచు నుంటిరేనిఁ జనులు పూజలొనర్తు"రటంచు)

చ॥ పతులకు నోఁచుకోనియెలప్రాయపుటంగన లూరకే హిమ
ద్యుతిమలయానిలాదులను దూఱుదు, రాదర ముప్పతిల్ల సం
గతపతులైన కాంతలు నికామమహోత్సవముల్ పొనర్చి స
త్కృతులుగఁ జేతు రిందుఁ గలదేవరహస్యము నీ వెఱుంగవే. ౧౭౨

మ॥ ఉపయోగింపవు దేశికాఖ్య మొదటన్ "నోదాహరే దస్య నా
మపరోక్షు" మ్మనుశాసనమ్ముకతనన్ మనాజ్ఞమై నట్టిత
ప్పవలాపింపఁగ వచ్చు నక్కటకటా! యాపై వృథాదూషక
త్వపదం బెక్కతి వేస్మృతిన్ జదివి తేధన్యుండు శాసించెనో. ౧౭౩

శా॥ అల్పంబే యగుఁగాక నాగరిమ నే నల్పుండనే యౌదుఁగా
కల్పత్వమ్మది తిట్టునీకు నొకసాహాయ్యమ్ము గావింప దే
కల్పమ్మందును నీ వొనర్చుపని యేకష్టుండు గావింపఁ డీ
శిల్పం బేగురునొద్దనేర్చి తరరే! శిష్యా! స్వయంవ్యక్తమో. ౧౭౪

ఉ॥ "వేదులవాఁడు నామఱఁది వేఁదఱువ్రాఁతలు వ్రాసినాఁడు వాఁ
డీదురితమ్మునన్ జెడెడి నే నఘ మొంద" నటంచు నెంచె దే
మో! దురితంబు వాని దనఁ బోదుల నీకయి వాఁడు వ్రేలుటన్
నీదియె పాతకంబు మహనీయుల వేత్తల నడ్గి చూడుమా. ౧౭౫

ఉ॥ గొల్లది చల్లలోఁ గలుపుఁ గొఁపకుఁ గొంపకుఁగూడ నీళ్లు, లే
పల్లవపాణి యేనియు "నెబా! నిది యేమె యపాత్రురాల! యీ
చల్లకుఁ దెల్పు చచ్చె" ననఁ జౌన వృథా జల మిచ్చినట్టియా
తల్లులఁ దిట్టు "నేచెనఁటి తా నిట నీరిడె"నం చెఱుంగు దే. ౧౭౬

క॥ గురు నేల తిట్టితన మా, గురువే యిటు చెప్పెనఁచు గొణుఁగకుమా! యీ
దురితమ్మెల్లను మెల్లను, పరి నాశర మెక్కు మిగుల బరు విధి తనయా.

(తత్ప్రతిమారాధనము నిరసించినచోఁ బ్రధాననిబర్హణన్యా
యమునఁ దక్కినవిగ్రహముల పూజయు నిరస్తము)

ఉ॥ తిట్టఁగ లేదు నీవు మముఁ దిర్పతివేంకటనాథునే చెడం
దిట్టితి విగ్రహార్చనవిధిన్నిరసించుట, కైనఁ గాశికా
పట్టణనేత దిట్టుటకుఁ బాల్పడవే మతఁ డగ్రగణ్యుఁ డా
దట్టునిఁ దిట్టినప్పుడ "ప్రధాననిబర్హణ" నీతి సార్థమా. ౧౭౮

క॥ "కాశ్యత" ఇతి వివరణమునఁ, గాశ్యపి చనఁగాక శూలకలితం బగుచున్
దృశ్య మగుఁ గాశి యది "య, ద్దృశ్యం తన్నశ్య" మనునిధికి లోఁగదుసూ.

(కలౌ వేంకటనాయక, అనువచనము.)

క॥ కానఁ "గలౌ వేంకట" యను, మాన మ్ముండినను గాశి మహిమ మధికమె
న్నేనియు రెట్లట్లగుటఁ "బ్ర, ధాననిబర్హణత" కదియ తగుఁ జుమి పుత్రా.

క॥ క్షేత్రములలోనఁ గాశీ, క్షేత్ర మ్ముత్తమము దానిఁ జెఱిచిన పై నే
క్షేత్రమ్ము నేనిఁ జెఱుచుట, పాత్ర మ్మద్దాని విడువఁ బాడియె కుఱ్ఱా. ౧౮౧

ఉ॥ ఎందఱు కాశి కేగుదురొ యెందఱు తిర్పతిఁ జూడఁ బోదురో?
విందుమకాదె? సర్వపృథివీస్థలి క్షేత్రములెల్లఁ గాశితో
డం దులఁ దూఁగ వయ్యది చెడన్ జెడు సర్వము, దానసున్నరా
తిం దెగఁ దిట్టి విగ్రహవిధి న్నిరసింతువుగాక యీపయిన్. ౧౮౨

(దిక్కఱి కొండయెక్కితివి దేవుఁడ? తిర్పతి వేంకటేశ్వరా)

ఉ॥ మ్రొక్కులు ముడ్పులుం గలుగుమున్గులు మాత్రమె వేంకటేశుకొం
డెక్కుదు రల్లకాశి కెవరేనియుఁ బోయెద రల్లుకాన న
మ్మిక్కిలికంటి లింగమును మీఱుము దూఱులు పోవు నంతఁ దా
దిక్కఱి దాన విగ్రహవిధి న్నిరసించుట సర్వసిద్ధమా. ౧౮౩

క॥ కావునఁ గాశీక్షేత్రము, ఖావలయున్ ముందు దానిపోకతోనై వా
చావిభవము వెలయింపు వృ, థా వో దది చెడియె తీరుఁ దగుకవివేనిన్.

సీ॥ అట్లొనర్చితివేసియది గంగఁ బడు మీఁద రామేశ్వరము సముద్రమున మున్గ,
నాపైఁ బ్రయాగయు నటుపై గయాత్రయం బడుగంటుఁ దత్తదర్వాస్థలముల,
నల్లంత రంగేశునవతార మదియుఁ గావేరిలో మున్గ దేవేరితోడఁ,
బిదపఁ గాంచ్యాదులపే ర్వోవు నంతతో దక్షిణదేశయాత్ర లవి సురుఁగు
తే॥గీ॥ పైని "మకాశ్ర మదీ" నాదిపరమముక్తి, దాయక క్షేత్రములు మనుధర్మశాస్త్రి
దూష్యపరదేశయాత్రలు శిష్యి మనకు, పాస్యతాభాజనములుగావలయు నెకొశ్ర.

(మే। మీావిధిసర్వమంగళము నెప్పుడుఁ బాడుదుమయ్యా నీకు-)

తే॥గీ॥ "పాముతోఁ జెలగాటముల్", పనికి రావు, శేషశైలేశుపై నేల రోష మన్న,
విందువా? విన "వీశ్వరవేర" వైతి, వినవని యెఱింగియును జెప్పెదను గుమారి?

మ॥ గురువిద్వేష మొకండుచాలదె? వృథా కూర్చుండి యీ వేంకటే
శ్వరవిద్వేషముగూడ నేమిఁటికి? దేవద్వేషమున్ దేశికో
త్తరవిద్వేషము రెండునుం గలియుచందం బెట్టిదో నీకు నే
నెఱిఁగింపన్ వలెనే కుమారి! సుఖివై యీతోవ రాఁబోకుమీ. ౧౮౭

మ॥ గురునిందాదురితంబు చాలక వృథా గొండాట లీవేంకటే
శ్వరనిందాదురితంబు లేటికి; బళా! సంస్కర్తృతల్ చాలు దే
వరహాస్యమ్ములఁ జోలిఁ బోకు మవి సంబాళింప శక్యమ్ము గా
వరయం బోకుము భక్తి లేనియెడ నీ వద్దేవుపాదాబ్జముల్. ౧౮౮

చ॥ నరుఁ డురవైనచో నిడుతృణమ్మగు మేరువు, మంగళంబు లీ
వఱిమఱి నెన్ని పాడితివా యన్నియు నన్నియకోటులై నినున్
దిరిగి వరించు నట్టు లలతిర్పతివేంకటనేత చేయుఁ ద
చ్చరణములెట్లు పట్టిన నొసంగు ఫలమ్ములదేవుఁ డర్భకా ౧౮౯

ఉ॥ మంగళమున్ బఠించు టది మంచిదియే గురుమూర్తి గూర్చి య
మ్మంగళమూర్తి నీమన సుమర్మ మెఱింగి యతోధికమ్మగా
మంగళముల్ ఘటించుతఁ బ్రమాదములన్ క్షమియించి దాసచే
తం గరుణాళుఁడన్ బిరుదు దైవతమూర్తికె చెల్లుఁగావుతన్. ౧౯౦ .

ఉ॥ ఆర్పను దీర్పనుఁ దగని యజ్ఞులయందున డాఁగి సారెమం
దిర్పతి వేంకటేశ్వరుని దిట్టెదు నోరికొలఁది, నిట్టిని

దర్పము ధైర్యమున్* గవినదస్సులెటో సకలమ్ముతింగి యె
ట్లొర్పులు పుచ్చుచున్నయవిమోగికను లించుక విప్పవర్ళకా. ౧౯౧

*భవత్ప్రణీతగీరతామ్నాయ. శ్రుత్వా సంతోషవశా దేవం లిఖామి॥ కృ
ష్ణాంతు కరుణాసిధయః॥

శ్లో॥ లోకేఽస్మిన్ కలినామకాంధతమసవ్యాప్తే తమోదూషితై । ర్దుర్వాదిత్యతి
నిందకైశ్చ బహుభి'ర్దూరీకృతే సజ్జనే, కృత్వా గీరతభారతం బహుసువర్ణానంద
సంధాయకం,విద్వద్భ్య దదతుః ప్రబంధ మతులం యాతౌ కవీంద్రౌ స్తుమః॥శ్లో॥స
న్మార్గగౌ శ్రీపతివేంకటేశౌ। కళాసమగ్రావివపుష్పవంతౌ। సుజ్ఞానదా వజ్ఞజన
స్య సమ్య క్కవీశ్వరౌ జయతాం రసజ్ఞౌ॥ శ్లో॥ గురుభూసురదైవదూషకాః,
స్వకృతైనోఽంధదృశో విమృష్టతత్త్వాః । కలిసంకలితాత్మకాః ప్రబు
ద్ధాః। పరభూభృత్కటకాంచితా స్స్వరంతు । శ్లో॥ ఏతాదృగ్గ్రంథనిర్మాణే
లోకజ్ఞానాదికారణే। భవంతావేవ దక్షౌ ద్వౌ కింకవీంద్రౌ ఘటాహరీ॥

పంచాగ్ని, మార్కండేయశాస్త్రి. కనిగిరి తాలూకా
పోలవరగ్రామవాసీ. పరిష్కృతే పాతగుంటూరుపురవాసీ.

శ్రీరామకృష్ణకవులు గురునిందాపరులగుచే నస్మత్సైవను శిష్టస్మృతి తు
ల్యమగు నిట్టిగీరతామ్నాయమును దమచేఁ జెప్పించుటచే నెంతయుఁ బ్రశంసనీ
యులే. వారుచెట్టెక్కి కోకిలమ్మలైరి. తమ నదుపదేశములను వినరు సరికదా?
ఏవిధో సాహసప్రయుక్త శతకాదులనుగూడ రచింప సాగిరి. ఏదియో తీగఁ ద్రొ
క్కినవారు దారితప్పినట్లు వీరిప్పటికిని ద్రోవకురారు. కానిందు వారికై యమర్చి
న గ్రంథము 'వారికొక్కరికిఁ గాకున్నను లోకమున కంతటికి నుపకారకము
గాక తప్పదు,....,

శిష్టా వెంకట సుబ్బశాస్త్రి. స్కూలుమాష్టరు.
బాపట్లపోష్టు, అప్పాపురం

శ్లో॥స్వచ్ఛందపరిసరత్సుధారసఝరీ మాధుర్యసారస్ఫుర।ద్ధీరోదార శతావ
ధాన కవితాసింహాసనాధ్యాసినా।ఈషన్మాత్రనిబద్ధసర్వసుకవిప్రాగల్భ్య గర్వగ్ర
హా। శ్రీమత్తిర్పతివేంకటేశ్వరకవీంద్రౌ శిష్యకల్పద్రుమా॥ శ్లో॥ అంగీకురుతం

కృపయా, చంపకమాలాం మదర్పితామేతాం, ఇత్యభివాద పురస్సర మభ్యర్థనమాతనోమి యువాం॥

చంపకమాలిక,

కలికలుషోన్మదైకమదఖండన చండసరస్వతీసము, జ్జ్వలనయదానశౌండమపవారిత వైరివృథావితండమై, వెలసెడుగీరతాగమము వీనుల విందుగ నిందు నెల్లవా,రలము వరించినారము పరావరమూర్తులరైన మీకు శి,ష్యులుకలిపూరుషుల్ గురుయశోఽసహానమ్మునఁ దమ్ము మిమ్ముసుం,దుల నిడికోఁదలంచి సరితూఁగ భ్రమించియు మీయశంబు దొం,గిలువనిఁ బూనదానిఁ దమగీరత మెల్లెడ వెల్లడించె మే,కులుబిగియించి లాగితిరి కోయని కూయఁగ సర్వముండన,మ్ముల జరిపించి మించితిరి. మూలముడుంగఁగఁ జేసి మేల్మసుం,గులఁ దవిలింపనెంచితిరి. కోయిల లార్చునెయట్టిధాటి కా,జిలిబిలిమాటలున్నగవునేఁతలునుం దగవంచు మీవివ,ష్టులకు జగమ్మెతాఁ దెలుపఁ జూచ్చె. పికోద్ధతిచచ్చె మిమ్మొభూ,వలయము మెచ్చె మీయశమభంగురమైకదుహెచ్చె శుషర్డు, షర్లిమలదిగ్ధ కాకవివికారములెల్ల ననంతచిద్ఘనా,నలకలితప్రిపూతకవనాంచిత ? తిర్పతివేంకటేశ? తి,ర్మలగురుముద్రితంబులుగఁ గ్రాలుచుఁ గాలుచు శుద్ధినొందెనో,లలిత చరిత్రులార! సకలమ్ము నెఱింగిన పెద్దలార! నేఁ,బలుపురమెప్పఁ గొన్నకవివర్యుఁడగాను సమగ్రవైదుషీ, బలుఁడనుఁగాను మీయశముపల్మఱు విన్నముదంబుపేర్మి మీ,పలికినపల్కులే మరలఁ బల్కితిఁ గొన్నిటిఁ దప్పసైఁపుఁడం,జలులు ఘటింతుఁ గైకొనిపరిన్నతనన్నొక చిన్నశిష్యుఁగాఁ, దలఁపుడు శైవశేషుఁడ నదంభవినిశ్చలభక్తి మీపద,మ్ముల మదినిల్పువాఁడబుధముఖ్యవిధేయుఁడఁ గృత్తివాసుని లీ,లలకుఁ దొలంగువాఁడఁ గమలాపురినుండుదుఁ గడ్పమండలిన్ ॥

శైవశేషశాస్త్రి. కమలాపురం, కడపజిల్లా॥

* తే॥ గీ॥ అమ్మపుట్టిల్లు నీకింజరమ్ము దాని "లంజలకుఁ బంజరంబనెడుం జెనంటి
నీవు ననుఁగాని యెవ్వరినేనిగాని, యెట్టితిట్లు తిట్టిన గణియింపవలెనె. ౧౯౨

(*రామకృష్ణ మహాభారతము, వింజరపర్వమునుండి.)
క॥ వింజరము... వేశ్యా (లంజల) పంజరను..."

సీ॥ అలయయ్య నెఱుఁగుదే యతఁడు *పాచకమాళి తాత నీకగుఁజుమ్మి తల్లివంక
అలశాస్త్రి నెఱుఁగుదువతఁడు వంటలవాఁడె యతఁడు బావకుజ్ఞాతియగును కాఁడొ
‡'మేల్మి' మీయాతఁడే మిక్కుటంపున్ ధూమపాయి జూదరి గ్రామపాచకుండు
ఇంక నొండొక $పందుఁ డెల్లభూములనమ్మి యేమి చేసెనొ నీకు నెఱుకపడదె
తే॥ గీ॥ ఇట్టియాత్మసంబంధులకెల్లఁ దవుల, పింజరమ్మును దిట్టితి వింజరమున
కిక్ప్రథకు నేమి సంబంధ¶మిల్లునాకు, నచటనుండిన యంత నేమయ్యెఁ బుత్ర.

(* సీ॥...ణీ॥... పాచకులు యాచకులు నీళ్లు మోచువారు, గలరు, కొంటలు
వింజరగ్రామమందు") (రా, కృ, భా, విం, ప, చూ.)

(‡ ఉ॥...వింజరమందు మేల్మిబంగారము వంటి న్యాయపథగాములు..." సీ...
అహిఫేనధూమదండాదుల సేవించి యపగతభాగ్యులైనట్టి వారు..."
జూదంబాడి యప్పులపాలైన యట్టివారు,) (రా, కృ, భా, విం, ప, చూ.)

($వెలయాండ్ర ననురక్తిగలయాండ్రుగా నమ్మి యర్థము గోల్పోయినట్టివారు")

(¶ తే॥ అట్టివింజరమునఁ జెర్వుగట్టుదరిని, బెంకుటిలు గట్టికొని యుండె
వేంకటేశుఁడు") (రా, కృ, భా, విం, ప, చూ.)

గీ॥ పాచకత యాచకత నీళ్లు మోచుపనియుఁ, గృతము మఱచి యవాచ్యముల్ గిలుకువాని
పనికిఁ దుల్యమ్ములనుకోకు పడరువారు, నరకమునఁ వారి నేటికి నన్వెదీర్ప.

ఉ॥ ఇంజరమేమి చేసె మతిహీను నినుఁగని ప్రీతికల్మి *"నీ
కుం జనదిట్టి దుర్ణయము కూళవు కాకుము వేఁకటేశు ప
త్ప్రంజరజంబవీ విపుడు కాఱులు ప్రేలినలాభమేమి,, నా
"లంజలపంజరం" బయి యలందురు నేని "కవికుంజరం,, బరేని. ౧౯౪

(* క॥... కొందఱు విద్వ, ద్గణమునధిక్షేపింపన్ గణుఁగుదురు")

"వరా" ఈపద్యము సందేమి, దీనికిఁ బూర్వమునను న్న, 104, 105, సంఖ్యలుగల గీతములందేమి, వెం॥ రా॥ లెవరినిమనమం దుంచుకొని, శుంఠలు, గుణహీనులు, సంకరులు, లోనగునీచ పదములతోఁ దిట్టమొదలిడిరో వారలెల్లఁ దగుమాత్రము సా

హిత్య సాహిత్యములుగల్గి కవితచెప్పఁ గలవారలనియు, సంప
న్నగృహస్థులనియు, వీండ్రకృతఘ్నతకు రోయుటచే సకలము
నెఱిఁగినవారి నెదుట నేమియు ననఁజాలక యిట్లు తిట్టఁబూనిరని
యు, నెఱుఁగఁదగు, మఱి వారినేకాక గ్రామము నెల్లఁ దిట్టదొ
రఁకొనుటచే నాగ్రామమందలివారలెల్ల వీరికృతఘ్నత కేవ
గించుకొనువారేయని విస్పష్టముకానవ్యాఖ్యానమనపేక్ష్యము,)

సీ॥ కాళికాఘట్టానఁగలవిజ్ఞుఁ డొకఁడుండు నిన్నుబ్రహ్మర్షిముఖునిం బొనర్చె
నైజాము రాజ్యమ్మునఁ గలవారెందఱో నీపేరు వినుటకే రోఁత వునిరి
కడపకర్నూల్ప్రకరఁగల ప్రాజ్ఞులెల్ల నీ కలిపురుషుని గాఁగఁ దలఁచుచుండి
రల్లనెల్లూరి వైపంతకుము నెవ్వ నీ బతితునిగా వ్రాసి పంపఁదొడఁగి

గీ॥ రెఱిఁగె విజయనగరమ నీహేయదశను. దెలిసికొనియె గుంటూరు నీచులుకఁదనము
ఇంజరంబును గూసిన యెడ్డెకూఁత, లెన్ని గ్రామమ్ములను గూసె దెఱుఁగఁజెపుమ.

శా॥ ఏయూరిన్ దెగఁదిట్టనేమి యగు నీవెవ్వారలన్ గొట్ట నే
మా యాథార్థ్యము డాఁగదింజగము మాటట్లుంచు నీదబ్బఱల్
నీయాత్మన్ గనుపట్టవే, అది నిను "నీ చుండ వీ" వంచుఁ దా
రోయన్ మానెనె? దానిఁ దిట్టికొను సూరున్ రారు నీ జోలికిన్. ౧౯౬

గీ॥ రమణ శ్రీలక్ష్మినరసాపురమున మొన్న, రావు శ్రీ చెల్లయాంబను రాణయెసఁగ
జరిగినది షష్టిపూర్తియచటికి నీవు, రావు బావయు రాఁడు మీచేవ దెలిసె, ౧౯౭

చ॥ "అనద" లటంచు మిమ్మెఱుఁగు నంతకుమున్నె జగంబు, చెల్లమా
జననికి షష్టిపూర్తి, మనశాస్త్రికిఁ దిర్పతి కిష్టిపూర్తి, భూ
జనులకుఁ దుష్టిపూర్తి, ధృతిచాలని బావకు నష్టిపూర్తి, యున్
దనరుకతాన సర్వవిదితంబది యయ్యె నిఁకేమి వ్రాసెదో. ౧౯౮

చ॥ పిలువఁగలేదొ? మిమ్ములను బిల్చిన 'వత్తు', మనంగలేదొ? పైఁ
దలఁ కుదయింప లేదొ? కలతత్త్వము లోకమెఱుంగ లేదొ? య
న్యుల నటులుంచు శ్రీకరుఁడు యోగ్యుఁడు సూర్యవిభుండు రాజబం
ధులును నిజం బెఱింగిరయి తోఁపదొ? నీమది కేలియగ్ర్భకా. ౧౯౯

సీ॥ సక[illegible]నీ సాకు విభుని మోము చూచిని నేఁ మియు మొగము నెదుట
నాడ[illegible]డిరి గాక నీ సునృతములకుఁ, బార మున్నదె? నీగుట్టు బయలు గాదె.

ఉ॥ ఈ వొనరించు దోసము లనేకము; లందును నింజరంపు భూ
దేవుల జోలి కేగుటది తీఱని దోసము, వారి పాదముల్
కేవలభక్తిఁ బ్రొక్కు — మవలీగింపకు "మా చెడు కూఁత లెల్ల నా
బావ సహించినాఁ," డనుచు వారికిఁ దెల్పుము శాంతి కల్గెడిన్. ౨౦౧

ఉ॥ చూడఁడు గాక చూచు నెడ సూర్య నృపాలుఁడు గూడ వేంకటా
ద్రీడవమాన మొప్పినను దీనికి నొప్పికొనండు గ్రామముం
దేఁడో యొకండు నిను నరియే యగుఁ గాకది కారణమ్ముగా
గాడఁగఁ దిట్టిపోసెదవె గ్రామము నెల్ల, వివేకి సైచునే. ౨౦౨

ఉ॥ ఎప్పుడు గాని సూర్య నృపుఁ డీవును బావయు వా,యి తప్పుమం
జెప్పల మూరి పిప్పినుడి చెయ్యులు తాఁ దిలకించి యుండఁడె
ట్లొప్పెడిఁ జూచె నేఁ; యతఁ డొప్పిన నప్పత మేము మాత్రమా
యొప్పల తప్ప యొప్పినటు లుల్లమునం దలపోయ మర్భకా. ౨౦౩

ఉ॥ ఆయన దర్శనమ్మునకు నందని వారము మేము "కాకతా
ళీయము గాఁగ నా నృపని లింపుఁడు మా సభ కేగుదెంచు చో
ప్పాయిలె మయ్యెఁ గాని యది యంతటి భాగ్యము లేనిదయ్యె లే
దా? యతఁ డిందు క్షేమనును యానుడు లిందు లిఖింపకుందుమే. ౨౦౪

చ॥ ధనమిడి పత్రిక న్నిలిపి "తజ్ఞుల మెప్పను గొం"డటంచు న
య్యనఘుఁడు సెప్పఁగాని "కనినంతన కేల నుపానహమ్ముగా
కొని మరియాద సేయఁదగు కొంటెనుడుల్ లిఖియించి పాప భా
జనమగుఁ," డంచు నా నృపతి చంద్రుఁడు చెప్ప ననంగఁ జెల్లునే. ౨౦౫

ఉ॥ తిరుపతి వేంకటేశ్వరుని దేవుని దిట్టెడి నీకు బ్రాఁతెరి యిం
జరము; భవద్విధంపు మనుజన్ములు లేరని జన్ము లుందురు నీ
దరితపు ఘోరణిన్ గడకుఁ ద్రోచుచుఁ దిర్వవేంకటేశుఁ డిం
జరపుర వాసులున్ సుఖ మొసంగి క్షమింతురు గాక వీఁకమై. ౨౦౬

గద్య.

ఇది శ్రీ... తిరుపతి వేంకటేశ్వర విరచితంబగు విగ్రహారాధనము.